


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162


**భోగాపురంలో రేపు ఎయిర్ పోర్ట్ ప్రారంభించనున్న మోదీ... ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్**




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 206 | శనివారం 01- 08 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028





- భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం
- భోగాపురంలో సెమీకండక్టర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన
- కర్నూలు పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుకు శ్రీకారం
- కీలక జాతీయ రహదారి ప్రాజెక్టులు జాతికి అంకితం
- సోషల్ మీడియా వేదికగా వెల్లడించిన ప్రధాని నరేంద్ర మోదీ

ఆంధ్రప్రదేశ్‌లో పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. రాష్ట్ర అభివృద్ధిని కొత్త పుంతలు తొక్కించే ఈ ప్రాజెక్టుల వివరాలను ఆయన సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. వీటిలో ప్రధాన ఆకర్షణగా విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నిలుస్తోంది. ఈ విమానాశ్రయానికి సంబంధించిన ఆకర్షణీయమైన ఫొటోలను కూడా ప్రధాని పంచుకున్నారు. భోగాపురం విమానాశ్రయం ఒక ఆధునిక, భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా నిర్మించిన ప్రాజెక్టు అని ప్రధాని అభివర్ణించారు. కనెక్టివిటీ, వాణిజ్యం, పర్యాటకాన్ని ఇది గణనీయంగా పెంచుతుందని తెలిపారు. సుస్థిరత, ఇంధన సామర్థ్య సూత్రాలను పాటిస్తూ ఈ విమానాశ్రయాన్ని నిర్మించారని పేర్కొన్నారు.వీటితో పాటు మరిన్ని కొత్త ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టనున్నట్లు మోదీ వెల్లడించారు. భోగాపురంలో ఏఎస్ఐపి సెమీకండక్టర్ ప్రాజెక్టుకు, అలాగే కర్నూలు-×ఐ పునరుత్పాదక ఇంధన జోన్ (ఆర్ఈజెడ్) మొదటి దశ అనుసంధానానికి సంబంధించిన ట్రాన్స్‌మిషన్ వ్యవస్థకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఇదే క్రమంలో, రాష్ట్రంలో పూర్తయిన కొన్ని కీలకమైన రహదారి ప్రాజెక్టులను జాతికి అంకితం చేయనున్నట్లు ప్రధాని తన పోస్టులో వివరించారు.



## విద్యార్థుల ముసుగులో అసాంఘీకశక్తుల దాడి

**మీ నిరసనలు సరే..మా సంగతేంటి?**

**దాడిలో గాయపడ్డ పోలీస్ కుటుంబాల ఆందోళన**

**తమకు న్యాయం చేయాలని పలువురు డిమాండ్**

జంతర్‌మంతర్ వద్ద ఇటీవల జరిగిన నిరసనల సందర్భంగా గాయపడిన ఢిల్లీ పోలీసు సిబ్బంది కుటుంబాలు న్యాయం కోసం డిమాండ్ చేశాయి. విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై ఆందోళనకారులు.. రాళ్లురువ్వడం సహా చెప్పులతో దాడి చేశారని ఆరోపిస్తూ శుక్రవారం మీడియా ఎదుట బాధిత కుటుంబ సభ్యులు వాపోయారు. దేశ రాజధాని దిల్లీలో జరిగిన విద్యార్థుల ఆందోళనల సమయంలో ఎంతో మంది పోలీసులు గాయపడినా.. వారి గురించి ప్రజలకు పట్టట్లేదని ఆయా కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశాయి. ఈ నిరసనల్లో గాయపడిన కొంతమంది పోలీసుల కుటుంబసభ్యులు శుక్రవారం మీడియా ముందుకొచ్చారు. నాటి సంఘటనలను గుర్తుచేసుకుంటూ




## ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు..

**మన భవిష్యత్తుకు చుక్కాని భోగాపురం ఎయిర్‌పోర్ట్**

**ఋషికొండ బ్లూ ఫ్లాగ్ బీచ్‌లో ఘనంగా భోగాపురం ఎయిర్‌పోర్ట్**

**ముఖ్య అతిథిగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్**

:భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ ముందస్తు వేడుకల్లో భాగంగా రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని ఋషికొండ బ్లూ ఫ్లాగ్ బీచ్‌లో "కర్టెన్ రైజర్" కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్



## పాకిస్థాన్‌లో ఘోర విషాదం..

### బొగ్గు గని పేలుడులో 15 మంది మృతి

- పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో పేలిన బొగ్గు గని
- ప్రమాదంలో 15 మంది కార్మికులు మృతి, 24 మందికి పైగా గల్లంతు
- మీథేన్ గ్యాస్ పేరుకుపోవడమే ప్రమాదానికి కారణమని అనుమానం
- సహాయక చర్యలు కొనసాగింపు.. గల్లంతైన వారి కోసం గాలింపు
- పాక్ గనుల్లో భద్రతా వైఫల్యాలపై పెరుగుతున్న ఆందోళనలు

పాకిస్థాన్‌లో ఘోర ప్రమాదం జరిగింది. బలూచిస్థాన్ ప్రావిన్స్‌లోని సోరేంజ్ బొగ్గు



## ఏయూ మాజీ వీసీ ప్రసాదరెడ్డి సస్పెన్షన్.. పదవీ విరమణ రోజే వేటు

- పదవీ విరమణ రోజే సస్పెన్షన్‌కు గురైన ఏయూ మాజీ వీసీ ప్రసాదరెడ్డి
- నిధుల దుర్వినియోగం, అధికార దుర్వినియోగంపై విజిలెన్స్ నివేదిక ఆధారంగా చర్యలు



## ఉగ్రరూపం దాల్చిన గోదావరి..

- ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో గోదావరి ఉగ్రరూపం
- భద్రాచలం వద్ద 44 అడుగులకు చేరుకున్న నీటిమట్టం
- లంక గ్రామాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు



## పెద్ది అంతిమాయాత్రకు భారీగా జనం రాక



**అంతిమయాత్రలో కన్నీరు పెట్టుకున్న హరీష్ సత్యవతి రాథోడ్ తదితరుల రాక**

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అంతిమయాత్రలో మాజీ మంత్రి హరీశ్ రావు కన్నీళ్లు పెట్టుకున్నారు. బీఆర్ఎస్ నాయకులతో కలిసి అంతిమయాత్రలో పాల్గొన్న ఆయన ఆప్త మిత్రుడితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని భావోద్వేగానికి లోనై కన్నీటి పర్యంతమయ్యారు. కాగా, సుదర్శన్ రెడ్డికి తుది వీడ్కోలు పలికేందుకు వేలాదిగా ప్రజలు నర్సంపేటకు తరలివచ్చారు. అభిమాన నాయకుడిని చివరిసారిగా చూసేందుకు జనం పోటెత్తడంతో పట్టణమంతా జనసంద్రంగా మారింది.

## ఆస్ట్రేలియా మంత్రికి స్వాగతం పలికిన నారా లోకేశ్...

**రేపు కీలక ఒప్పందాలు**



- ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా సహాయ మంత్రి జూలియన్ హిల్
- గన్నవరం ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం పలికిన మంత్రులు లోకేశ్, టీజీ భరత్
- అంతర్జాతీయ విద్య, పెట్టుబడులే ప్రధాన అజెండాగా చర్చలు
- భాగస్వామ్యం బలోపేతంపై ఆశాభావం వ్యక్తం చేసిన మంత్రి లోకేశ్

ఆంధ్రప్రదేశ్, ఆస్ట్రేలియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసే దిశగా కీలక అడుగు పడింది. ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్య, పౌరసత్వ వ్యవహారాల సహాయ మంత్రి జూలియన్ హిల్ శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటనకు విచ్చేశారు. గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ కలిసి జూలియన్ హిల్‌కు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ పర్యటన వివరాలను మంత్రి లోకేశ్ తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు. ఆస్ట్రేలియా మంత్రితో జరగనున్న చర్చలు ఫలవంతం అవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం

## ప్రపంచ స్థాయి పెట్టుబడి కేంద్రంగా హైదరాబాద్



- దేశ జీడీపీలో తెలంగాణ వాటాను పదిశాతం పెంచడమే లక్ష్యం
- పెట్టుబడులకు తెలంగాణ అనుకూలమైన ప్రదేశం
- సిఐఐ ప్రతినిధుల భేటీలో సిఎం రేవంత్ రెడ్డి

# పాకిస్థాన్‌లో ఘోర విషాదం..

క్షేత్రంలో ఉన్న ఒక ప్రైవేట్ బొగ్గు గనిలో మీథేన్ గ్యాస్ పేలడంతో కనీసం 15 మంది కార్మికులు మరణించారు. మరో 24 మందికి పైగా కార్మికులు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఈ దుర్ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. గల్లంతైన వారి కోసం సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రమాదం జరిగిన సమయంలో భూమికి దాదాపు 4,000 అడుగుల లోతున 24 మంది కార్మికులు పనిచేస్తున్నారు. గనిలో మీథేన్ గ్యాస్ పేరుకుపోయి ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. దీంతో గనిలో మంటలు చెలరేగి పైకప్పు కూలిపోయింది. ఈ ప్రమాద ప్రభావం సమీపంలోని మరో గనిపై కూడా పడింది. ఫలితంగా అక్కడ పనిచేస్తున్న మరో 12 మంది కార్మికులు కూడా చిక్కుకుపోయారు. ప్రమాద సమయంలో రెండు గనుల్లో కలిపి మొత్తం 36 మంది కార్మికులు ఉన్నారని చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ మైన్స్ మహ్మద్ ఆతిఫ్ తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే మైన్స్ అండ్ మినరల్స్ డిపార్ట్‌మెంట్, ప్రావిన్షియల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (పీడీఎంఏ) బృందాలు సహాయక చర్యలు ప్రారంభించాయి. గని లోపల ప్రమాదకర వాయువులు పేరుకుపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని, గల్లంతైన వారి కోసం గాలింపు కొనసాగుతోందని ఆయన వివరించారు. పాకిస్థాన్ బొగ్గు గనుల్లో భద్రతా లోపాల కారణంగా ప్రమాదాలు జరగడం సాధారణమైపోయింది. గత మే నెలలో ఖైబర్ పఖ్తున్‌ఖ్వా ప్రావిన్స్‌లో జరిగిన రెండు వేర్వేరు గని ప్రమాదాల్లో ఇద్దరు కార్మికులు మరణించారు. గనుల్లో కార్మికులకు కనీస భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని, ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మికుల ప్రాణాలను కాపాడాలని స్థానికులు, కార్మిక సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# ఏయూ మాజీ వీసీ ప్రసాదరెడ్డి సస్పెన్షన్..

ఆంధ్ర విశ్వవిద్యాలయం (ఏయూ) మాజీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పీవీజీడీ ప్రసాదరెడ్డి సస్పెన్షన్‌కు గురయ్యారు. ఆయన ఇవాళే (జులై 31) పదవీ విరమణ చేయాల్సి ఉండగా ఈ అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఆయనపై వచ్చిన తీవ్రమైన అవినీతి, అధికార దుర్వినియోగ ఆరోపణలపై విజిలెన్స్, విచారణ కమిటీలు సమర్పించిన నివేదికల ఆధారంగా ఏయూ పాలకమండలి సమావేశంలో ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏయూ వీసీగా నియమితులైన ప్రసాదరెడ్డిపై మొదటి నుంచి అనేక ఆరోపణలు వెల్లువెత్తాయి. నిధుల దుర్వినియోగం, అధికార దుర్వినియోగం, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం వంటి పలు అంశాలపై ఫిర్యాదులు అందాయి. దీనిపై విచారణ జరిపిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం, ఆయన అక్రమాలకు పాల్పడినట్లు తేల్చింది. నిధుల దుర్వినియోగం, అక్రమాస్తుల ఆరోపణలపై ఏసీబీతో విచారణ జరిపించాలని, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని తన నివేదికలో ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. వీసీగా తన పదవీకాలంలో ప్రసాదరెడ్డి ఒక విద్యావేత్తగా కాకుండా వైసీపీ కార్యకర్తలా వ్యవహరించారని తీవ్ర విమర్శలు ఉన్నాయి. విశ్వవిద్యాలయాన్ని పూర్తిగా రాజకీయ కార్యకలాపాలకు కేంద్రంగా మార్చారని, వీసీ కార్యాలయాన్ని పార్టీ ఆఫీసుగా నడిపారని ఆరోపణలు వచ్చాయి. ముఖ్యంగా, జీవీఎంసీ ఎన్నికల సమయంలో వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాల రూపకల్పన వంటివి వీసీ ఛాంబర్ నుంచే జరిగాయని పలువురు ఆరోపించారు. విద్యార్థులతో రాజకీయ సర్వేలు చేయించారని కూడా విమర్శలు ఎదుర్కొన్నారు. ఈ ఆరోపణలు, విజిలెన్స్ నివేదికలను క్షుణ్ణంగా పరిశీలించిన ఏయూ పాలకమండలి, ప్రసాదరెడ్డిని సస్పెండ్ చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. పదవీ విరమణ చేసే రోజునే సస్పెన్షన్ వేటు పడటం ఏయూ చరిత్రలో చర్చనీయాంశంగా మారింది.

# ఉగ్రరూపం దాల్చిన గోదావరి..

ఎగువ ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. భారీగా వచ్చి చేరుతున్న వరద నీటితో ఈ ఉదయానికి భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 44 అడుగులకు చేరింది. ప్రస్తుతం 9,74,666 క్యూసెక్కుల మేర ప్రవాహం కొనసాగుతుండటంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు.వరద ఉద్ధృతికి కల్యాణకట్ట, స్నాన ఘట్టాలు పూర్తిగా నీట మునిగాయి. సాయంత్రానికి నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో లంక గ్రామాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలను జిల్లా యంత్రాంగం అప్రమత్తం చేసింది. అవసరమైతే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు రెవెన్యూ, విపత్తు నిర్వహణ బృందాలు సిద్ధంగా ఉన్నాయి. ప్రజలెవరూ గోదావరి వైపు వెళ్లకూడదని అధికారులు హెచ్చరించారు. మరోవైపు తెలంగాణవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు శ్రీరాంసాగర్, మిడ్‌మానేరు, సింగూరు, ఎల్లంపల్లి, జూరాల వంటి ప్రధాన ప్రాజెక్టులన్నీ నిండుకుండలా మారాయి. కాళేశ్వరం వద్ద కూడా గోదావరి నీటిమట్టం 11.29 మీటర్లకు చేరి ప్రమాద స్థాయికి దగ్గరగా ప్రవహిస్తోంది. రాష్ట్రంలో మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

## పెద్ది అంతిమయాత్రకు భారీగా జనం రాక

పెద్ది అంతిమయాత్ర సందర్భంగా ప్రధాన రహదారులపై సుమారు రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించగా, ఎటు చూసినా పెద్ది అభిమానులే కనిపించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి పార్థివదేహం వరంగల్ జిల్లాలోని నర్సంపేటకు చేరుకున్నప్పటి నుంచి పట్టణంలోని వీధులు జనంతో కిక్కిరిసిపోయాయి. చిన్నా, పెద్దా తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు తమ అభిమాన నాయకుడికి చివరి వీడ్కోలు పలికేందుకు బారులు తీరారు. అభిమానుల రద్దీతో నర్సంపేట ప్రధాన రహదారులపై సుమారు రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది. వాహనాలు నెమ్మదిగా కదలడంతో పోలీసులు ప్రత్యేక ట్రాఫిక్ ఏర్పాట్లు చేశారు. ఇకపోతే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేవరకు చెప్పులు వేసుకోనని దీక్ష పట్టిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్న మీద నిలబడింది. తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అంతిమ యాత్రలో సత్యవతి రాథోడ్ పాల్గొని కిలోమీటర్ల దూరం చెప్పులు లేకుండానే నడిచింది. కేసీఆర్ మరోసారి సీఎం అయ్యేంత వరకు చెప్పులు వేసుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది. మరో వైపు అంత్యక్రియల్లో పాల్గొనడానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి వరంగల్ జిల్లాలోని నల్లబెల్లికి చేరుకున్నారు.

# ప్రపంచ స్థాయి పెట్టుబడి కేంద్రంగా హైదరాబాద్

హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి పెట్టుబడి కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. టోక్యో, న్యూయార్క్‌తో పోటీ పడే తెలంగాణ తమ లక్ష్యమని పేర్కొన్నారు. శుక్రవారం మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సీఐఐ నార్తర్న్ రీజినల్ కౌన్సిల్ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు రామకృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. పెట్టుబడులకు అత్యంత సురక్షిత రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. రండి... తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి అని పిలుపునిచ్చారు. 2047 నాటికి తెలంగాణ రైజింగ్ చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమని వ్యాఖ్యానించారు.

దేశ జీడీపీలో తెలంగాణ వాటాను పదిశాతానికి పెంచడమే తమ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. 2037 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మారుస్తామని చెప్పుకొచ్చారు. పాలసీ పెరాలసిస్ తెలంగాణలో లేదని అభిప్రాయపడ్డారు. మంచి విధానాలు ఏ పార్టీవైనా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. క్యూర్,ప్యూర్, రేర్ మోడల్‌తో తెలంగాణను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. 360 కిలోమీటర్ల రీజినల్ రింగ్ రోడ్డును పారిశ్రామికంగా విస్తరణ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. భారత్ ఫ్యూచర్ సిటీ మచిలీపట్నం 12 లేన్ల రహదారిగా విస్తరిస్తున్నట్లు వివరించారు. తయారీ, సేవలు, వ్యవసాయ రంగాల్లో భారీ పెట్టుబడులకు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పేర్కొన్నారు. తెలంగాణకు మూడు బు÷-లలెట్ రైళ్లు రానున్నాయని సీఎం వివరించారు. ఏఐ సునామీకి తగ్గట్లుగా స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టిసారించినట్లు తెలిపారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో ఉద్యోగ నైపుణ్యాలను పెంచుతున్నామని చెప్పుకొచ్చారు. ఏటీసీల్లో చదివిన వారికి వందశాతం ఉద్యోగాలు కల్పించడమే తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. తెలంగాణలో అమెజాన్, అదానీ సంస్థలు భారీ పెట్టుబడులు పెడుతున్నాయని వెల్లడించారు. 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నట్లు వివరించారు. ప్రపంచ టాప్-500 కంపెనీలను తెలంగాణకు తీసుకురావడమే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. 'థింక్ గ్లోబల్ ..ఇన్వెస్ట్ లోకల్ అంటూ పెట్టుబడిదారులకు సీఎం పిలుపునిచ్చారు. తెలంగాణ అంటే వ్యాపారమని... ఇప్పుడు రైజింగ్ తెలంగాణ అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# భోగాపురంలో రేపు ఎయిర్ పోర్ట్ ప్రారంభించనున్న మోదీ... ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

**భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సమీక్ష**

**తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశం**

**థింసా నృత్యంతో ప్రపంచ రికార్డు సృష్టించాలని సూచన**

**ప్రధాని మోడీకి ఘన స్వాగతం పలకాలని దిశానిర్దేశం**

విజయనగరం జిల్లా భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రేపు (ఆగస్టు 1) ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభం కానున్న ఈ విమానాశ్రయ పనుల పురోగతిపై ఆయన అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు.విమానాశ్రయ ప్రాంగణాన్ని తెలుగు సంస్కృతి, వారసత్వ వైభవాన్ని ప్రతిబింబించేలా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా, గిరిజన సంప్రదాయ నృత్యమైన 'థింసా'ను కళ్లుచెదిరే స్థాయిలో నిర్వహించాలని సూచించారు. ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న ప్రధానికి అత్యంత ఘనంగా స్వాగతం పలకాలని కూడా ఆయన స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు, ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, సంబంధిత జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

# 'సర్'లో సర్వమూ నిరంకుశత్వమే

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రతో పాటు తెలంగాణలో మొదలైన 'సర్' (ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ) కార్యక్రమం ప్రజల్లో తీవ్ర గందరగోళాన్ని సృష్టిస్తోంది. ఓటర్ కార్డు ఉంది కాబట్టి మా ఓటుకు ఏ ఢోకా లేదని చదువుకున్న మధ్యతరగతి వాళ్ళు, ప్రతిసారీ జరిగినట్లే ఇప్పుడు కూడా ఓటర్ నమోదు జరిగిపోతుందని శ్రామికవర్గ ప్రజలు, అసలిందంతా ముస్లిం ఓటర్లను తీసెయ్యటానికి కాబట్టి మనకేం కాదని ముస్లిమేతరులు భావిస్తున్నారు. ఇప్పటికే బిహార్, బెంగాల్‌లో జరుగుతున్న పరిణామాలను గమనించిన ప్రజలు, ముఖ్యంగా ముస్లిం మైనారిటీలు భయాందోళనలో ఉన్నారు. గత సంవత్సరం ఎన్నికల సంఘం దేశం మొత్తం మీద ఈ ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ చేపడతామని, 2002లో ఇటువంటి ప్రత్యేక సవరణ జాబితా విడుదల చేశామనీ, దాని తర్వాత ఇప్పుడు చేస్తున్నామనీ ప్రకటించింది. వెనక్కి తొంగి చూస్తే, అప్పటి జాబితా తయారీకి ప్రచార ప్రయత్నం 1999లో ప్రారంభమైందని, 2003లో జాబితాను ప్రచురించారని తెలుస్తుంది. దీనివల్ల ఓటర్లు ఇబ్బందులు పడిన సమాచారం కానీ, అంతకు ముందు ఓటర్ల జాబితాతో లింకు చేసుకోవాలని, లేక తమ తల్లిదండ్రుల పేర్లతో లింకు చేసుకోవాలని, లేని వాళ్ళు సాక్ష్యాధారాలు ఇవ్వాలనే షరతులు కూడా మనకు అప్పటి వార్తల్లో కనిపించవు. జరుగుతున్న ప్రత్యేక 'సమగ్ర' ఓటర్ల జాబితాలోని షరతులు, రెండు దశాబ్దాల ముందటి జాబితాతో తప్పనిసరిగా లింకు చేసుకోవాలనే నియమం, ఓటర్ల గుర్తింపు పత్రాల సమర్పణ మొదలైనవి మనకి 'ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950'లో కానీ, 'ఓటర్ల నమోదు నియమాలు 1960'లో గానీ దొరకవు. ఇవన్నీ 'అవస రానికి తగ్గట్లు ప్రమాణాలని పెట్టొచ్చు' అని చట్టంలో ఉన్న నియమాన్ని ఎన్నికల సంఘం విస్తృతంగా, నిరంకుశంగా విస్తరించి తయారుచేసిన ఫలితం. విదేశీ చొరబాటుదారులు ఓటర్ గుర్తింపు కార్డులు తెచ్చుకుని తమ ఓట్ల ద్వారా రాజకీయాలని శాసిస్తున్నారనే ప్రచారోద్యమం భారతీయ జనతా పార్టీ విపరీతంగా చేస్తూ వస్తోంది. 2018లో అస్సాంకున్న సంక్లిష్ట వలసల చరిత్ర నేపథ్యంలో, ఎప్పటి నుంచో ఒప్పుకున్న డిమాండ్‌ని అనుసరించి రాష్ట్ర పౌరుల జాబితా తయారు చేస్తే, ముస్లింల కన్నా హిందువులు ఎక్కువగా తొలగింపబడ్డారు. దాంతో అసలు ఇక్కడ కాదు, దేశమంతా చొరబడ్డారు అంటూ జాతీయ పౌరుల జాబితా తయారు చేస్తామని 2019లో ప్రకటించారు. పౌరసత్వ చట్టాల్లో మతపరమైన ప్రమాణాలని ప్రవేశపెడితే అంతర్జాతీయ నిరసనతో పాటు దేశవ్యాప్త ప్రతిఘటన రావటంతో కొంత కాలం వెనక్కి తగ్గారు. కానీ, ఈవీఎంలతో పాటు, ఓటర్ల జాబితాను ఎంత తారుమారు చేసినా 2024 ఎన్నికల్లో ఎదురుదెబ్బ తినటంతో, 2025లో ఈ ఆయుధాన్ని కొత్త రూపంలో ప్రచారంలోకి తెచ్చారు. ఓటర్ల జాబితా నుంచి విదేశీ ఓటర్లని ఏరివేస్తామంటూ పౌరసత్వంతో దీన్ని జత చేశారు. ఒకప్పుడు అస్సాంకి మాత్రమే పరిమితమైన ఈ పౌరసత్వ పరీక్షని ఇప్పుడు అందరికీ వర్తింపజేస్తున్నారు. భారత పౌరసత్వ చట్టం బ్రిటిష్ ఇండియా విభజన నేపథ్యంలో ఏర్పడటంతో మొదటి నుంచీ కొన్ని షరతులు ఉంటూ వచ్చాయి. అస్సాం ఒప్పందం తర్వాత, 1986లో తెచ్చిన పౌరసత్వ చట్ట సవరణలో... భారత పౌరులు కావాలంటే పుట్టుకతో పాటు, కనీసం తల్లి గానీ, తండ్రి గానీ పౌరులు అయ్యుండాలనే నిబంధన, ఆ తర్వాత 2003లో తల్లిదండ్రులు ఇద్దరూ కూడా పౌరులు అవటమే గాక, అక్రమ వలసదారులు అయ్యుండకూడదని, అటువంటి వారిని 'విదేశీయులుగా' పరిగణించి 'నిర్బంధ శిబిరాలకు' తరలించాలనే నిబంధన తెచ్చారు. ఈ సవరణలని కాంగ్రెస్‌తో సహా అన్ని పార్టీల వాళ్ళు సమర్థించారు. పౌరులు కాని వాళ్ళు ఓటర్ల జాబితాలో ఉండకూడదు అనే నియమం తప్ప, ఈ పౌరసత్వ చట్టాలకు, పౌరసత్వ నిర్ధారణ ప్రక్రియకు, ఓటర్ల జాబితాతో, దాని సవరణతో ఏ చట్టపరమైన సంబంధం లేదు. అయితే, ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణలో ఈ 'వంశ పారంపర్యత' నిరూపణకు కేంద్ర స్థానం ఇచ్చారు. ప్రతి ఓటర్‌ని, 2002 జాబితాతో ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ తమ సంబంధాన్ని నిరూపించుకోవాల్సిందిగా కొత్త నియమం తెచ్చారు. అంటే, తాము గానీ, తమ తల్లిదండ్రులు, అమ్మమ్మ, తాతలు 2002 ఓటర్ల జాబితాలో ఉన్నారని చూపెట్టాలి. దీన్నే మాపింగ్ అంటారు. మనం, మన చుట్టాలు 2002 జాబితాలో లేకపోతే మనకి ఎన్నికల సంఘం నుంచి ముసాయిదా జాబితా తయారీ తర్వాత నోటీసు వస్తుంది. అప్పుడు మన స్థానిక ఎన్నికల ఆఫీసర్ దగ్గరికెళ్లి మనం ఇక్కడే పుట్టామనీ, చదివామనీ, లేదా ప్రభుత్వం మనని గుర్తించిందని సరిపడే సాక్ష్యాలని ఎన్నికల సంఘం చెప్పిన 11 పత్రాలు, ఇతర సాక్ష్యాల ద్వారా చూపెట్టి మన అర్హతని నిరూపించుకోవాలి. అలా చెయ్యలేకపోతే, మనం పూర్తి 'అనుమానా స్పదులు'గా మారతాం. అందరికీ ఉండే రేషన్ కార్డు, వివిధ రకాల సంక్షేమ కార్డులని, ఎవరైనా డబ్బులిచ్చి సంపాదిస్తారన్న నెపం మీద ఈ 11 పత్రాలలో వాటిని చేర్చలేదు. ఈ పత్రాల్లో అస్సాం పౌరసత్వ జాబితా, ఫారెస్టు రైట్స్ పత్రం, 10వ క్లాస్ సర్టిఫికెట్ అతి తక్కువమందికి ఉంటే.. పర్మినెంట్ రెసిడెంట్ సర్టిఫికెట్, ఫ్యామిలీ రిజిస్టర్ ఎవరికీ ఉండవు. అసలు ఈ ఫ్యామిలీ రిజిస్టర్ ఏమిటో ఇప్పటికీ చాలామంది అధికారులకే తెలియదు. రాజస్థాన్‌లో ఉన్నాయని వినికిడి. స్కూలు డ్రాప్‌ఔట్స్‌కి మిగిలిన ఆరింటిలో కుల ధ్రువీకరణ పత్రం కూడా ఉండదు. వీటన్నింటితో పాటు బెంగాల్ ఎన్నికల తర్వాత లాజికల్ డిస్క్రిపెన్సి పేరుతో కొత్త 'తొలగింపు ప్రమాణాలు' తెచ్చారు. మన పేరు, వివరాలు, ఓటర్ జాబితాలోనూ, అధికారిక పత్రాల్లోనూ ఏ తప్పులు లేకుండా సరిగ్గా సరిపోవాలి. తల్లులకు, పిల్లలకు మధ్య వయసులో తేడా 15ఏళ్ల కంటే తక్కువ ఉండకూడదు. అన్ని కార్డులు, జాబితాల్లో తండ్రి పేరు సరిగ్గా ఒకలాగే ఉండాలి. ఇవి కాకుండా ఎన్నికల ముందు కూడా కొత్తవి తేవచ్చు. అతి తక్కువ సమయంలో, శిక్షణ లేని వ్యక్తుల ద్వారా, తీవ్ర ఒత్తిడి కింద పని చేయించటంతో ఈ ప్రక్రియ అన్ని స్థాయిల్లో అనేక తప్పుల తడకలతో నడుస్తోందని సాక్ష్యాధారాలతో సహా ఉన్నత న్యాయస్థానికి వెళ్లగా... పర్లేదు, తప్పులు దిద్దుకుంటారులే అంటూ, సర్దుకుపొమ్మని చెప్పింది. ఈ గతాన్ని తవ్వి తీసే నియమాలన్నీ ఓటు హక్కుని ఉల్లంఘించే విధంగా ఉన్నాయని అభ్యర్థిస్తే.. అర్హులు కాని వాళ్ళని తొలగించటానికి ఈ మాత్రం చెయ్యాలన్నది. లాజికల్ డిస్క్రిపెన్సి చాలా అన్యాయమని అంటే, నెమ్మదిగా ట్రిబ్యునల్స్ సమస్యలని పరిష్కరిస్తాయి, అప్పటి వరకూ మీరు ఓట్లు వెయ్యకండి, తర్వాత వేసుకోండి అని కోర్టు చెప్పింది. తానే పదేళ్లు సాగదీసి అందరినీ తీసుకునేలా చేసిన ఆధార్ కార్డుని షరతులతో 12వ గుర్తింపుపరంగా చేర్చటానికి ఆమోదించింది. రూపంలోనే ఇంత సంకుచితంగా, నిరంకుశంగా ఉన్న ఈ సవరణ అమలులో ఎట్లా జరిగిందో చూద్దాం. ఈ ప్రక్రియలో అణగారిన, వలస వచ్చిన, సంచార జాతుల ప్రజలు, అన్ని వర్గాల అణగారిన ప్రజల్లో ముఖ్యంగా స్త్రీలు అందరూ కలిపి దాదాపు ఆరు కోట్ల పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగించారు. బెంగాల్‌లో కొన్ని జిల్లాల ఓటర్ల తొలగింపులో 65శాతానికి పైగా ముస్లిం స్త్రీలు ఉన్నారు. గత రెండు ఎన్నికల నుంచి ఉత్సాహంతో ఓటు వేస్తున్న స్త్రీల శాతం ఈ 'సర్'లో పడిపోయింది. దానికి కారణం పెళ్లి తర్వాత అత్తగారింటికి వలసలు, ఇంట్లోంచి గెంటివేయటం, ఇతర వలసలు, కుటుంబ హింస, చదువు లేకపోవటం వంటి కారణాలతో ధ్రువీకరణ పత్రాలు సరైన సమయంలో ఇవ్వలేకపోవటం. బిహార్‌లో ప్రయోగాత్మకంగా 2025 జూన్‌లో మొదలైనప్పుడు ఏవయితే సమస్యలని అనేకమంది క్రింది స్థాయి కార్యకర్తలు ఎత్తి చూపించారో, వాటిని సరిదిద్దుకోవటం బదులు, బెంగాల్‌కి వచ్చేసరికి కొత్త ప్రమాణాలని రంగంలోకి తీసుకొచ్చి .

# ఆధునిక ఎయిర్ పోర్టుకు ప్రతిరూపం

వీటిలో ఎన్ హెచ్-365బీజీ పరిధిలోని రేచెర్ల - గురువాయిగూడెం మధ్య నాలుగువరుసల రహదారి, గురువాయిగూడెం - దేవరపల్లి సెక్షన్, ఎన్ హెచ్-67పై నిర్మించిన తాడిపత్రి బైపాస్ ఉన్నాయని పేర్కొన్నారు. విమానయానం, సాంకేతికత, పునరుత్పాదక ఇంధనం, రహదారి రవాణా వంటి కీలక రంగాల్లో చేపడుతున్న ఈ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేసి, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తాయని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విద్యార్థుల ముసుగులో అసాంఘికశక్తుల దాడి

తమకు కూడా న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గాయపడిన ఓ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్(ఏసీపీ) కుమారుడు మాట్లాడుతూ తన తండ్రి ఎదుర్కొన్న పరిస్థితిని వివరిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. 'మా నాన్న యూనిఫాం రక్తంతో తడిసిపోయింది' అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆందోళనల సమయంలో ఆయన తలకు తీవ్ర గాయమైందని, నాలుగు కుట్లు కూడా పడినట్టు చెప్పుకొచ్చారు. తన తండ్రిని ఆ పరిస్థితుల్లో చూసి తీవ్ర భయాందోళనకు గురయ్యానని వాపోయారు. నిరసనల సమయంలో గుంపులో కొందరు అసాంఘిక శక్తులు కలిసిపోయి మూకుమ్మడిగా రాళ్ల దాడికి దిగారని తన తండ్రి చెప్పినట్లు కుమారుడు వివరించారు. పోలీసులు స్పందించే అవకాశం లేకుండా వరుస దాడులు జరిగాయని కుటుంబ సభ్యులు ఆరోపించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది.. నిరసనకారుల దాడులకు గురయ్యారని, గాయపడిన వారికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ప్రజల రక్షణ కోసం పనిచేసే పోలీసులపై దాడులను సహించరాదని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. నేను దిల్లీ యూనివర్సిటీలో చదువుతున్నా. మా నాన్న 15 ఏళ్ల పాటు నేవీలో మెరైన్ కమాండోగా సేవలందించారు. ఇప్పుడు దిల్లీ పోలీసు విభాగంలో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. విద్యార్థుల ఆందోళనల సమయంలో నాన్న ప్రధాన వేదిక అయిన జంతర్ మంతర్ వద్ద విధులు నిర్వహించారు. ప్రతి రాత్రి ఇంటికి వచ్చిన తర్వాత.. నిరసనల గురించి మాకు చెప్పేవారు. విద్యార్థుల ముసుగులో కొంతమంది సంఘ విద్రోహ శక్తులు ఆందోళనల్లో చేరారని అన్నారు. ఆందోళనల సమయంలో మా నాన్నను కొంతమంది లాగి.. మూక దాడికి యత్నించారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆయనను ఆసుపత్రికి తరలించారు. దాదాపు నాలుగు గంటల పాటు నాన్న స్పృహలో లేరు. ఇంటికి తీసుకొచ్చేటప్పుడు ఆయన యూనిఫామ్ అంతా రక్తంతో తడిసిపోయింది. అలాంటి రోజు మా జీవితంలో ఎన్నడూ చూడలేదు. ఈ ఘటన తర్వాత నేను సోషల్ మీడియా తెరవగా.. మా నాన్ననే నేరస్థుడిగా నిందిస్తున్నారు. ఆయనపై దాడి చేసిన వారే.. న్యాయం కావాలంటూ సుప్రీంకోర్టు ను ఆశ్రయించారు. అప్పుడే నిర్ణయించుకున్నా.. మాకూ న్యాయం జరగాల్సిందే. అందుకే గాయపడిన పోలీసుల కుటుంబాలతో కలిసి సుప్రీంలో పిటిషన్ వేశాం అని ఓ ఎస్సై కుమార్తె మీడియా ముందు తన ఆవేదనను పంచుకున్నారు. నా భర్త దిల్లీ పోలీసు విభాగంలో అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్. 33 ఏళ్లుగా పోలీసు శాఖలో ఉన్నారు. ఆందోళనల సమయంలో ఆయనపై కొంతమంది దాడికి పాల్పడ్డారు. రాళ్లు, చెప్పులు.. ఏది దొరికితే దాంతో కొట్టారని ఆయన చెప్పారు. రాళ్ల దాడికి ఆయన పెట్టుకున్న హెల్మెట్ విరిగిపోయింది. ఈ నిరసనల తర్వాత ఎక్కడ చూసినా.. ఆందోళనకారులను పోలీసులు కొట్టారనే వార్తలే కన్పిస్తున్నాయి. కానీ, నాణెనికి మరోవైపు కూడా ఉంది. దాన్ని ఎవరూ పట్టించుకోవట్లేదు. ప్రజల కోసం సేవలందిస్తున్న వారి ఆవేదనను దేశమంతా వినాలని ఓ అసిస్టెంట్ ఎస్సై భార్య సీమా భావోద్వేగానికి గురయ్యారు. మా తాత బీఎస్ఎఫ్‌లో పని చేశారు. 1971 యుద్ధంలో పాల్గొన్నారు. ఆయన స్ఫూర్తితోనే నాన్న పోలీసు శాఖలో చేరి అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఆందోళనల సమయంలో బారికేడ్ల వద్ద విధులు నిర్వహిం చారు. ఉన్నట్టుండి తమపై ఆందోళనకారులు రాళ్లు విసిరారని నాన్న చెప్పారు. సీనియర్ అధికారులను రక్షించే క్రమంలో ఆయన తలకు తీవ్ర గాయమైంది. నాలుగు కుట్లు పడ్డాయ్. నేనూ విద్యార్థినే. విద్యార్థుల పట్ల నాన్న ఎప్పుడూ దురుసుగా ప్రవర్తించరు. ఈ నిరసనల్లో రౌడీలు, సంఘ విద్రోహ శక్తులు ఉన్నారని మరో పోలీసు కుమారుడు మీడియాకు తెలిపారు.

# ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు..

ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆగస్టు 1న భారత ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చేతుల మీదుగా భోగాపురం అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవం జరగనున్న నేపథ్యంలో.. పర్యాటక శాఖ చేపట్టిన ఈ కర్టెన్ రైజర్ కార్యక్రమం ఆహుతులను, పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. "ఉత్తరాంధ్ర ప్రాంతంలో పర్యాటక రంగం అభివృద్ధితో పాటు యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించాలంటే అభివృద్ధి, రవాణా అనుసంధానత (కనెక్టివిటీ) ఎంతో అవసరం. రైలు, రోడ్డు, ఆకాశ, జల మార్గాల ద్వారా సమర్థవంతమైన కనెక్టివిటీ ఏర్పడితే పరిశ్రమలు వస్తాయి, పర్యాటకరంగం విస్తరిస్తుంది, తద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగ కల్పన జరుగుతుంది. ఈ ప్రాంతానికి అంతర్జాతీయ విమానాశ్రయం రావడం ఎంతో ఆనందదాయకం. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టుకు "ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు" అని నామకరణం చేశారని గుర్తుచేస్తూ, ప్రజా కలలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని" మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. విమానాశ్రయ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతన్నలకు కృతజ్ఞతలు తెలుపుతూ సైకత శిల్పంలో "థాంక్స్ ఫార్మర్స్" అని సముచితంగా పొందుపరచడం అభినందనీయం అని మంత్రి దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నమూనాను సైకత శిల్పంగా మలచడం అద్భుతంగా ఉందని కొనియాడారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పచ్చదనం, పరిశుభ్రత, పర్యాటకుల భద్రతకు పెద్దపీట వేస్తూ ఋషికొండ బీచ్ 'బ్లూ ఫ్లాగ్' గుర్తింపు పొందడం గర్వకారణం అని పేర్కొన్నారు. బీచ్‌ను నిరంతరం శుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ్య కార్మికుల శ్రమ వల్లే ఈ గుర్తింపు కొనసాగుతోందని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పర్యాటకులు ఎవరూ ప్లాస్టిక్ వ్యర్థాలను బీచ్‌లో పడేసి దీని ఔన్నత్యాన్ని దెబ్బతీయవద్దని, ప్లాస్టిక్ వల్ల గుర్తింపు కోల్పోతే రాష్ట్రానికే అప్రతిష్ట వస్తుందని హితవు పలికారు. ఋషికొండ బీచ్ వద్ద చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారుల ప్రయోజనాలు కాపాడే పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని మంత్రి దుర్గేష్ భరోసా ఇచ్చారు.అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు - సెల్ఫీ పాయింట్లు:దాదాపు 500 మంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ట్రస్ట్ తరఫున చిన్నారులు చేసిన అద్భుతమైన నృత్య కార్యక్రమాలను, గిరిజన నృత్య కళారూపాలను మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. సాంప్రదాయ కోలాటంతో తనకు స్వాగతం పలికిన మహిళామణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం "ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు.. మన ఎయిర్‌పోర్ట్ మన భవిష్యత్" పేరుతో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద, సైకత శిల్పాల వద్ద మంత్రి కందుల దుర్గేష్ ఉత్సాహంగా ఫోటోలు దిగారు. అక్కడ ఏర్పాటు చేసిన సిగ్నేచర్ వాల్‌పై తన సంతకాన్ని తెలుగులో చేశారు.అంతర్జాతీయ పర్యాటకుల రాకను పెంచేందుకు, భోగాపురం ఎయిర్‌పోర్ట్‌తో స్థానిక పర్యాటక రంగానికి ఉన్న అనుసంధానాన్ని వివరిస్తూ పర్యాటక శాఖ రూపొందించిన కార్యక్రమాలు, ఏపీ పర్యాటక విశేషాల ప్రదర్శనలు పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ విజయవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించిన ఉత్తరాంధ్ర టూరిజం శాఖాధికారులను మంత్రి దుర్గేష్ అభినందించారు.ఈ వేడుకలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ నాగలక్ష్మి, టూరిజం అండ్ ట్రావెల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ విజయ మోహన్, హోటల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పవన్ కార్తీక్, డివిఎం జగదీష్, జనసేన పార్టీ నాయకులు సందీప్, శ్రీనివాస్ మరియు ఇతర పర్యాటక శాఖ అధికారులు, స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున పర్యాటకులు పాల్గొన్నారు.

## ఆస్ట్రేలియా మంత్రికి స్వాగతం పలికిన నారా లోకేశ్...

చేశారు. అంతర్జాతీయ విద్య, నైపుణ్యాలు, ఆవిష్కరణలు, పెట్టుబడుల వంటి కీలక రంగాల్లో ఇరుపక్షాల మధ్య భాగస్వామ్యాన్ని మరింత పటిష్ఠం చేసుకోవడంపై ఈ పర్యటనలో ప్రధానంగా దృష్టి సారించనున్నట్లు లోకేశ్ తెలిపారు. ఈ పర్యటన ద్వారా ఏపీ, ఆస్ట్రేలియా మధ్య సహకారం కొత్త పుంతలు తొక్కుతుందని అధికారులు భావిస్తున్నారు.



# తాగునీటి సరఫరా మెరుగుకు సాయశక్తుల కృషి

### తాగునీటి సరఫరా సిబ్బందికి డ్రెస్ కోడ్

### నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగర ప్రజలకు తాగునీటి సరఫరాను మెరుగుపరిచేందుకు నగరపాలక యంత్రాంగం సాయశక్తులా కృషి చేస్తోందని కమిషనర్ చల్లా ఓబులేసు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన నిర్మల్ నగర్, గురురాఘవేంద్ర నగర్, ఉమామహేశ్వర్ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో తాగునీటి సరఫరా పరిస్థితులను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరాలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధ్వానంగా ఉన్న రహదారుల స్థానంలో డబ్ల్యూబీఎం రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించి, మెరుగైన పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. పాత కల్లూరు వద్ద వక్కెర వాగు వంతెన వద్ద పరిసరాల ప్రజలకు చెత్తాచెదారం పడకుండా చూసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో తాగునీటి సరఫరాలో ఎక్కడా అంతరాయం లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. నీటి సరఫరాకు సంబంధించి ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. తాగునీటి అవసరాలు, డిమాండ్‌కు అనుగుణంగా సరఫరాను పర్యవేక్షిస్తూ, సమస్యలు తలెత్తే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తాగునీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న సిబ్బందిని ప్రజలు గుర్తుపట్టేలా ప్రత్యేకంగా డ్రస్‌కోడ్ అమలు చేయాలని, సిబ్బంది విధుల్లో ఉన్నప్పుడు నిర్ణయించిన యూనిఫామ్‌లోనే విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు సేవలందించే సిబ్బంది క్రమశిక్షణ, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. రోడ్లపై చెత్తాచెదారం పేరుకుపోకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రజలకు అసౌకర్యం కలిగించే సమస్యలను గుర్తించి సత్వరమే పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, డిఈఈలు క్రిష్ణలత, నరేష్, ఏఈలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, షేక్షవలి, ఖాసిం వలి, సానిటరీ ఇంస్పెక్టర్‌లు కుర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వై.యస్. జగన్, వై.యస్. అవినాష్ పెద్దనాన్న.. వై.యస్. ఆనంద రెడ్డికి రెడ్యం సోదరుల సంతాపం.

### వై.యస్ కుటుంబ సభ్యులను పరామర్శించిన రెడ్యం.



**ఖాజీపేట నంది పత్రిక ప్రతినిధి జూలై 31** వైయస్సార్ సిపి చీఫ్, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పెద్దనాన్న వైయస్ ఆనంద రెడ్డి(87) అనారోగ్యంతో గురువారం మరణించారు. వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, వైయస్సార్ సిపి నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డిలు శుక్రవారం మధ్యాహ్నం పులివెందులలోని వారి స్వగృహంలో వైఎస్ ఆనందరెడ్డి మృతదేహంపై పూలమాలవేసి, ప్రగాడ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తపరిచారు. వై.యస్ కుటుంబ సభ్యులు వై.యస్ జగన్ ఆయన సతీమణి శ్రీమతి వై.యస్ భారతమ్మ, వై.యస్ అవినాష్ రెడ్డి, వై.యస్ మనోహర్ రెడ్డి, వై.యస్ ప్రతాప్ రెడ్డిలను రెడ్యం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. వై.యస్ ఆనంద రెడ్డి కుటుంబానికి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ధైర్యాన్ని, మనోనిబ్బరాన్ని ఇవ్వాలని ప్రార్థించినట్లు రెడ్యం తెలిపారు.

## భువనేశ్వరి వ్యాఖ్యల్లో నిజం లేదు: లక్ష్మీపార్వతి

ముఖ్యమంత్రి చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరికి వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి సవాల్ విసిరారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తనను అవమానించారంటూ భువనేశ్వరి చేసిన వ్యాఖ్యలు నిజమైతే, అందుకు సంబంధించిన ఆధారాలను బయటపెట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ఇటీవల కుప్పం పర్యటనలో భువనేశ్వరి చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని, కేవలం రాజకీయ సానుభూతి పొందేందుకే అలా మాట్లాడుతున్నారని లక్ష్మీపార్వతి కొట్టిపారేశారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉందని, అసెంబ్లీ రికార్డులు మొత్తం వారి చేతిలోనే ఉన్నాయని గుర్తుచేశారు. భువనేశ్వరి ఆరోపణలు నిజమే అయితే, ప్రభుత్వం వెంటనే ఆ రికార్డులను బహిర్గతం చేయాలే తప్ప, ఇలా సానుభూతి రాజకీయాలు చేయడం సరికాదని హితవు పలికారు. టీడీపీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు చట్టబద్ధమైన రెండవ భార్యగా ఉన్న తనను ఐటీడీపీ సోషల్ మీడియాలో అసభ్యకరమైన ట్రోలింగ్, మార్ఫింగ్ చిత్రాలతో వేధించినప్పుడు భువనేశ్వరి ఎందుకు మౌనంగా ఉన్నారని లక్ష్మీపార్వతి ప్రశ్నించారు.

# రెండేళ్ల పాలన విజయాలను ఇంటింటికీ తీసుకెళ్లిన టీడీపీ..

### పోరుమామిళ్లలో విస్తృత ప్రచార కార్యక్రమం



**పోరుమామిళ్ల, జులై 31: (నంది పత్రిక)**తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సవివరంగా వివరించే లక్ష్యంతో కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని రంగసముద్రం పంచాయతీ గిరి నగర్ 78వ బూత్ పరిధిలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బండి ఓబులేసు నాయకత్వం వహించారు. గిరి నగర్ ప్రాంతంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే ప్రజల సమస్యలను తెలుసుకొని, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బండి ఓబులేసు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేశ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని, ప్రజల మద్దతు రోజురోజుకు మరింత పెరుగుతోందని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మహేష్, అజయ్, పండు, పెద్దింటి నాగరాజు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శీతల గంగమ్మ జాతరలో టిడిపి జోనల్ కోఆర్డినేటర్ రెడ్డప్ప శ్రీనివాస్ రెడ్డి...



**నందిని ప్రతినిధి, జూలై 31, వైయస్సార్ కడప జిల్లా.** సిట్ అవుట్ మండలం మాధవరం వన్ పరిధిలోని పార్వతీపురం గ్రామపవలసిన శ్రీ శీతల గంగమ్మ అమ్మవారి 23వ జాతర మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. వేలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించగా ఆలయ పరిసరాలు భక్తజన సంతోషంతో కళకళలాడాయి. ఈ సందర్భంగా మాధవరం వన్ ఎ స్ కే ఆర్ నగర్ లోని శ్రీ పద్మావతి భవనారాయణ చేనేత సొసైటీ సంఘ చైర్మన్ జింక శ్రీనివాసులు ఆహ్వానం మేరకు టిడిపి జోనల్ కోఆర్డినేటర్ రెడ్డప్ప శ్రీనివాసరెడ్డి జాతర మహోత్సవానికి హాజరయ్యారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పూర్ణకుంభ స్వాగతం తో స్వాగతం పలికారు. అంత అనంతరం శ్రీ శీతల గంగమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొబ్బరికాయలు కొట్టి పూలమాలను సమర్పించి ప్రత్యేక అర్చనలు చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని, రైతులకు సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు శ్రీనివాసరెడ్డి తెలిపారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు విస్తృత ఏర్పాటు చేశారు. త్రాగునీరు అన్న ప్రసాదం వైద్య సేవలు పారిశుధ్య నిర్వహణతో పాటు భద్రత ఏర్పాట్లను పటిష్టం చేశారు. ఈ మహోత్సవములు పరిసర గ్రామాలనుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలి,,






### ఏపీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్,,,,

**ఎమ్మిగనూరు నంది పత్రిక జులై 31** జర్నలిస్టుల భద్రత, సంక్షేమం కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. జర్నలిస్టుల డిమాండ్స్ డే సందర్భంగా శుక్రవారం ఎమ్మిగనూరు తహశీల్దార్ కార్యాలయంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు తహశీల్దార్ కార్యాలయం లో అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీడబాల్యూ జే ఎఫ్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గిబ్సన్, తాలూకా అధ్యక్షులు ఎస్ కే షబ్బీర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి, దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా ప్రత్యేక రక్షణ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. అలాగే అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటు ఏసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, వృద్ధాప్య జర్నలిస్టులకు పెన్షన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులపై ఎక్కడైనా దాడులు జరిగిన వెంటనే స్పందించేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మార్చి నెలలో జరిగిన ఏపీడబ్ల్యూజేఎఫ్ మహాసభలో ప్రభుత్వం, సమాచార శాఖ మంత్రి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న అన్ని డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ గౌరవ అధ్యక్షులు,గిబ్సన్,దేవేంద్ర మూర్తి,తాలూకాఅధ్యక్షులు ఎస్ కే.షబ్బీర్ ఉపాఅధ్యక్షులు ఎరుకల వెంకటేష్,సెక్రటరీ నాగరాజునాయుడు శంకర్,ఖలీల్,రాజు విజయ, సోహెల్,సునీల్, రహీమాన్,మోష,సురేంద్ర లక్ష్మన్న,తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఎస్సై సయ్యద్ సాదిక్ రహిమాన్ ను సన్మానించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** సుధీర్ఘకాలం పోలీసు శాఖలో పని చేసి పోలీసు అధికారులు పదవి వీరమణ పొందడంఅభినందనీయమని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. కర్నూలు మూడవ పట్టణ పీఎస్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై సయ్యద్ సాదిక్ రహిమాన్ శుక్రవారం పదవి వీరమణ పొందారు. ఈ సంధర్బంగా జిల్లా పోలీసు కార్యాలయంలో సయ్యద్ సాదిక్ రహిమాన్ ను శాలువ, పూలమాలతో జిల్లా ఎస్పీ సత్కరించి, జ్ఞాపికను అందజేశారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూకుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీ ని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, స్పెషల్ బ్రాంచ్ సిఐ మధుసూదన్ రావు, ఆర్ ఐ నారాయణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, పదవీ విరమణ పొందిన ఎస్సై సయ్యద్ సాదిక్ రహిమాన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పోరుమామిళ్ల ఎస్ఎఫ్ఐ నూతన మండల కమిటీ ఎన్నిక.




**పోరుమామిళ్ల, జూలై 31 (నంది పత్రిక)** వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జరిగిన సమావేశంలో పోరుమామిళ్ల మండల ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ నీ ఎన్నుకోవడం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి అన్నారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ** ఆంధ్ర రాష్ట్రం లోని విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలని ఎస్ఎఫ్ఐ నూతన మండల కమిటీ ఎన్నుకోవడం జరిగిందని వారు అన్నారు. రాష్ట్రంలో ఉన్న రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, జీవో నెంబర్ 77 ను రద్దు చేసి ప్రైవేట్ ఏయిడెడ్ విద్యాసంస్థల పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ కల్పించే విధంగా జీవోను రద్దు చేయాలి విద్యార్థులకు ఉన్నత విద్యను అవకాశాలు పెంచాలని. అదేవిధంగా డిగ్రీ హానర్స్ విధానాన్ని రద్దు చేయాలి విద్యార్థులకు కోర్స్ ఎంపిక చేసే హక్కులను కాలరాస్తుందని పరీక్షా విధానం అంతా గందరగోళం ఏర్పడుతుందని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్న సంక్షేమ హాస్టళ్లు రోజురోజుకు దిగజారుతుంది. సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చదువు పేరుతో ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యా సంస్థలు అడ్డగోళంగా వేల,లక్షల రూపాయలు దోచుకుంటున్నాయని వారన్నారు. కొన్ని సంక్షేమ వసతి గృహాలు సొంత భవనాలు ఉన్న కనీస మౌలిక సదుపాయాలు లేవన్నారు. చాలావరకు అద్దె భవనాల్లో హాస్టల్లో ఉంటున్నారని వారికి ఎలాంటి ప్రభుత్వం మోసం చేస్తుందని వారన్నారు. ఈ విధంగా ఉంటే విద్యార్థులు విద్యకు దూరమవుతారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలని చెప్పి వారు అన్నారు. అదేవిధంగా పోరుమామిళ్ల మండలంలోని విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం పోరాటాన్ని సిద్ధం అవ్వాలని వారన్నారు. అనంతరం పోరుమామిళ్ల మండల నూతన ఎస్ఎఫ్ఐ అధ్యక్ష,కార్యదర్శులుగా ప్రేమ్ కుమార్ , వెంకట రమణ, మండల ఉపాధ్యక్షులుగా స్వాతి, రామయ్య, శిరీష, రాజు, హుస్సేన్.సహాయ కార్యదర్శులుగా విజయలక్ష్మి, సాయిరాం, ఈ రామయ్య శ్రీమన్నారాయణ, శివ. మండల కమిటీ సభ్యులుగా నందకిషోర్, మని దీప్తి, శ్రీకాంత్,అజయ్,రత్నం,సిద్దేశ్వరయ్య,డి అరుణ, వర్షిత, సిరి మొత్తం 21 మంది సభ్యులతో నూతన మండల కమిటీ ఎన్నుకోవడం జరిగిందని. వారన్నారు ఈ విధంగా ప్రేమ్ కుమార్ , వెంకటరమణ మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి నూతన మండల అధ్యక్ష,కార్యదర్శులుగా ఎన్నుకున్నందుకు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

## కడప మార్కెట్ యార్డెన్ అభివృద్ధి చేయాలి..

**నంది ప్రతినిధి, జులై 31, వైయస్సార్ కడప జిల్లా.** కడప మార్కెట్ సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వ విప్, కడప శాసనసభ్యురాలు మాధవి మరియు టిడిపి జోనల్ కో-ఆర్డినేటర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ ఎదురవుతున్న పలు సమస్యలతో పాటు, పారిశుద్ధ్యం మెరుగుపరచడం మరియు మార్కెట్ యార్డ్ నిర్మాణ అంశాలపై ప్రధానంగా చర్చించారు. రైతులకు వ్యాపారలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యాధులు సౌకర్యాలను మరింత పెంచాలని, పారిశుద్ధ్య లోపాలు లేకుండా నిరంత పర్యవేక్షించాలని అధికారులు మరియు కమిటీకి మాధవి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉస్మాన్ వైస్ చైర్మన్ పాలంపల్లి సుబ్బారెడ్డి, కమిటీ సభ్యులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు




## పేద విద్యార్థులకు సేవ చేయడమే నా లక్ష్యం

### డాక్టర్ మాచాని సోమనాథ్

**ఎమ్మిగనూరు నంది పత్రిక జులై 31** మాచాని సోమప్ప మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు, రాష్ట్ర టీడీపీ దీజ సెల్ ప్రధాన కార్యదర్శి మాచాని సోమనాథ్ స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని మాచాని సోమప్ప మెమోరియల్ హాలు యందు ప్రతి సంవత్సరం మాదిరే ఈ సంవత్సరం కూడా పద్మ మాచాని సోమప్ప మెమోరియల్ ట్రస్ట్ తరపున ట్రస్ట్ సభ్యులతో కలిసి ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి హాజరైనారు. ఈ కార్యక్రమానికి ముందుగా పద్మశ్రీ మాచాని సోమప్ప మరియు శే మాచాని రామన్న చిత్రపటాలకు నివాళు లర్పించి ఈ సందర్భంగా మాచాని సోమనాథ్ మాట్లాడుతూ విద్యార్థుల విజయమే సమాజ అభివృద్ధికి పునాది అని, పేద విద్యార్థుల కళ్లలో ఉన్న కలలు కొన్నిసార్లు పరిస్థితుల భారంతో మసకబారిపోతాయిడఅలాంటి కలలకు వెలుగునిచ్చే ప్రయత్నమే పద్మశ్రీ మాచాని సోమప్ప మెమోరియల్ ట్రస్ట్ తరపునప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు అందిస్తూ, వారి భవిష్యత్తుకు ఒక కొత్త ఆశ, ఒక కొత్త దారిని చూపించడానికి ప్రయత్నం చేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, పద్మశ్రీ మాచాని సోమప్ప మెమోరియల్ ట్రస్ట్ తరపున సుమారు 2000 మంది ఎమ్మిగనూరు పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు సుమారు 30 లక్షల రూపాయల విలువగల పాఠ్యపుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతున్నదని ఆయన పేర్కొన్నారు. విద్యే విజయానికి మార్గం అనే నమ్మకంతో, నిరుపేద విద్యార్థులకు అండగా నిలుస్తూ వారి విద్యాభివృద్ధికి తోడ్పడటం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని ఆయన పేర్కొన్నారు. ఈ చిన్న సహాయం, వారి జీవితంలో పెద్ద మార్పుకు ఆరంభం కావాలని కోరుకుంట విద్యార్థుల విజయమే మన సమాజానికి నిజమైన గర్వకారణం. ఈ సేవా కార్యక్రమం ద్వారా అనేక మంది విద్యార్థులు ప్రోత్సాహం పొందుతూ, తమ లక్ష్యాలను చేరుకునే దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాము అని మాచాని సోమనాథ్ పేర్కొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో , ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి





**ఎమ్మిగనూరు నంది పత్రిక జులై 31** ఒక్క నెల ఒక నియోజకవర్గం నాలుగు పర్యటనలు- కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు నియోజకవర్గం తొలి పర్యటన సందర్భంగా గోనెగండ్ల మండల కేంద్రంలోని బాషా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రా+వా) కార్యక్రమంలో కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి , జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఐ.ఏ.ఎస్. తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

### 18 ఏళ్ల భూ సమస్యకు పరిష్కారం.
### రైతుకు ఆన్‌లైన్ అడంగల్ అందజేత

బైలుప్పల గ్రామం, సర్వే నంబర్ 403లోని 2.70 ఎకరాల వారసత్వ భూమి గత 18 సంవత్సరాలుగా పొరపాటున ఇనాం భూమిగా నమోదై ఉండటంతో జాంబయ్య ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై స్పందించి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, రెవెన్యూ అధికారులు రికార్డులను సరిచేసి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా రైతు జాంబయ్యకు ఆన్‌లైన్ అడంగల్ అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాసరి జాంబయ్య మాట్లాడుతూ 18 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న తన భూ సమస్యను పరిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్ కి, ఎమ్మెల్యే కి, జాయింట్ కలెక్టర్, రెవెన్యూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి భూమి సంబంధిత సమస్యలు, రెవెన్యూ అంశాలు, తాగునీటి సౌకర్యం, రహదారులు, విద్యుత్, పెన్షన్లు, సంక్షేమ పథకాలు, గృహాలు, వ్యవసాయం మరియు ఇతర శాఖలకు సంబంధించిన వినతులను స్వీకరించారు. ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారులకు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, అక్కడికక్కడే పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన పాలన అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా మరియు మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# నంద్యాల రైల్వే స్టేషన్లో పలు విభాగాలను తనిఖీ

**-జనరల్ మేనేజర్ సందీప్ మాత్య**



**నంద్యాల ప్రతినిధి. జూలై 31 . (నంది పత్రిక ):** రాష్ట్ర విభజన ఒప్పందాల ప్రకారం జూన్ 1వ తేదీ నుండి దక్షిణ మధ్య రైల్వే రెండు భాగాలుగా విడిపోయి తూర్పు కోస్తా రైల్వే అవతరించిన విషయం విదితమే. ఈ తూర్పు కోస్తా రైల్వే జోన్ కు మొట్టమొదటి జనరల్ మేనేజర్ సందీప్ మాతృ విశాఖపట్నం నుంచి నంద్యాల వరకు ప్రయాణించి నంద్యాల నుంచి గుంటూరు వరకు అమృత్ భారత్ పథకంలో భాగంగా రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా నంద్యాల రైల్వే స్టేషన్లో పలు విభాగాలను తనిఖీ చేశారు. రన్నింగ్ రూము, క్రూ లాబీ, స్టేషన్ మాస్టర్ కార్యాలయం మరియు వివిధ అభివృద్ధి పనులను సమీక్షించారు. అమృత్ భారత్ పథకంలో భాగంగా గతి శక్తి సంస్థ నిర్వహిస్తున్న వివిధ అభివృద్ధి పనులను సమీక్షించి సంతృప్తి వ్యక్తం చేసి సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సందీప్ మాధవ్ తో పాటు ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్ బి.ఎస్.కె. రాజ్‌కుమార్, ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ వినీత్ కుమార్, ప్రిన్సిపల్ చీఫ్ సిగ్నల్ మరియు టెలికాం ఇంజనీర్, గుంటూరు డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీమతి సుధేష్ణ సేన్, కె. శ్రీనివాస్, రవితేజ, డా. చి. ప్రదీప్ కుమార్, జి. రత్నాకర్, స్టేషన్ మేనేజర్ చంద్ర శేఖర్, చీఫ్ లోకో ఇన్స్పెక్టర్లు సుధాకర్ రావు, రామన్న, కొండబాబు, లక్ష్మణ రావు, క్రూ కంట్రోలర్ రవి ప్రకాష్, ఇతర రైల్వే అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.



# భోగాపురానికి ఎర్ర బస్ కూడా రాదని హేళన చేసిన జగస్ ఇప్పుడేమంటారు..

## కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు



**కర్నూల్ సిటీ నందిపత్రిక** వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019లో ప్రతిపక్షంలో ఉన్న సమయంలో భోగాపురం ఎయిర్పోర్ట్ గురించి అవహేళనగా మాట్లాడి భోగాపురానికి కనీసం ఎర్ర బస్సు కూడా రాదని విమర్శలు గుప్పించారు శనివారం దేశ ప్రధాని నరేంద్ర మోడి భోగాపురం విమానాశ్రయానికి ప్రారంభోత్సవం చేయనున్నారని ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ఏమని మాట్లాడతారు ప్రజలకు వివరించాలని కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు జగన్ నుసూటిగా ప్రశ్నించారు. శుక్రవారం వారు తన కార్యాలయం నుంచి పత్రికల వారితో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా భోగాపురం విమానాశ్రయం ప్రారంబోత్సవం ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చిందని ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు అధికారాన్ని చేపట్టిన తర్వాత కూటమి భాగస్వామ్యంలో ఉన్న కారణంగా ప్రధానమంత్రి మోడీ సహకారంతోనే ఈ విమానాశ్రయము అనుకున్న సమయాన్ని కంటే ముందుగానే పూర్తి కావడం జరిగిందని దీనికి కారణం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతో చొరవతో కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి కావడానికి ప్రత్యేక శ్రద్ధ చూథారని అలాగే కేంద్రమంత్రి కె రామ్మోహన్ నాయుడు కూడా ఇందులో భాగస్వాములుగా ఉంటూ శనివారం భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభించేందుకు సిద్ధం కావడం జరిగిందని తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పదం వైపు తీసుకొని వెళుతున్నారని ఇందులో భాగంగా విమానాశ్రయాన్ని పూర్తి చేయడంలో వారి ముందు చూపు సొరవే కారణమని వివరించారు ఆర్థికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పదం వైపు నడిపిస్తూ అనుక్షణం ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని వారి శ్రమను గుర్తించిన రాష్ట్ర ప్రజలు కూడా చంద్రబాబు నాయుడు వెన్నంటి ఉంటూ వారికి ఎంతో బలాన్ని అందిస్తున్నారని ఇది జీర్ణించుకోలేని వైయస్ జగన్మోహన్ రెడ్డి భోగాపురం ఎయిర్పోర్ట్ గురించి మొదట విమర్శలు చేసి నేడు అంతా తన హయాంలోనే జరిగిందంటూ తప్పుడు మాటలు మాట్లాడుతున్నాడని ఇది వారికి కొత్తమీ కాదని

ఈ విధంగా ప్రజలను మోసపూరిత మాటలతో మభ్య పెట్టేందుకు ప్రయత్నించినందుకే గత 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమికి 164 ఇచ్చి జగన్ 11 స్థానాలు ఇచ్చారని ఇంకా వారే బుద్ధి మారలేదని జగన్ ఇలాగే పిచ్చిపిచ్చిగా మాట్లాడుతూ ఉంటే రాబోయే 2029 ఎన్నికల్లో వారు పులివెందులలో కూడా గెలవలేరని చాలెంజ్ చేస్తున్నాను ఇప్పటికైనా జగన్మోహ న్ రెడ్డి చౌకబారు మాటలు మాట్లాడ వద్దని ఇతవు కోరుతున్నాను.

# అనంత లక్ష్మీ కి ఘన సన్మానం



**నంద్యాల ప్రతినిధి. జూలై 31 . (నంది పత్రిక ):** నంద్యాల మోడల్ ప్రైమరీ స్కూల్ రాయమాల్పురం పాఠశాలలో పనిచేస్తూ గురువారం పదవీ విరమణ చేస్తున్న అనంత లక్ష్మీ రిటైర్ అవుతున్న సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా మండల అధ్యక్షుడు శెట్టి ప్రభాకర్ పూల శ్రీను హాజరయ్యారు హెచ్‌ఎమ్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సన్మాన గ్రహీత అనంత లక్ష్మీ విద్యార్థులనుదేశించి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలని ఉపాధ్యాయులు చెప్పినట్లుగా వినాలని మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఓబయ్య, సుజాత, సత్యవతమ్మ మరియు క్లస్టర్ ఉపాధ్యాయులు సుధాకర్, రమణ యాదవ్, మాధవి, వెంకటేశ్వర్లు విద్యార్థులు & పేరెంట్స్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణే లక్ష్యం.






**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్**

**డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి.**

**పెండింగ్ కేసుల దర్యాప్తులను వేగవంతం చేయాలి.**

**మహిళల భద్రతే లక్ష్యం మహిళల పై జరిగే నేరాలపై తక్షణమే స్పందించాలి...**

**చర్యలు తీసుకోవాలి.**

**పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం.**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లాలో నేర నియంత్రణే లక్ష్యంగా పోలీసులు సమర్థవంతంగా పనిచేయాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌ల వారీగా చీటింగ్ కేసులు, వైట్ కాలర్ నేరాల జాబితాను సిద్ధం చేసి వాటి దర్యాప్తు పురోగతిని నిరంతరం సమీక్షించాలన్నారు. సీఐలు, ఎస్సైలు పెండింగ్ కేసులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. మిస్సింగ్ కేసులు, ప్రాపర్టీ నేరాల దర్యాప్తును పకడ్బందీగా చేపట్టాలన్నారు. కార్డన్ సెర్చ్ లు, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ ల పై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు, లైటింగ్, బ్యారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు "స్టాప్‌ఫేస్ వాష్ అండ్ గో" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. సైబర్ నేరాల కేసుల విషయంలో 1930కు వచ్చిన ఫిర్యాదులు, ఆన్‌లైన్ ఫిర్యాదులు, బ్యాంకుల్లో ఫ్రీజ్ చేసిన నగదు అంశాలను పర్యవేక్షించి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మ్యూల్ అకౌంట్లు, ఓటీపీ ఫ్రాడ్స్, డిజిటల్ నేరాలకు సంబంధించిన కేసులపై తక్షణ చర్యలు తీసుకుని అవసరమైన చోట ఎఫ్ ఐ ఆర్ లు నమోదు చేయాలన్నారు. బ్యాంకుల్లో రూ.50 వేలకుపైగా ఫ్రీజ్ చేసిన నగదు ఉన్న ఫిర్యాదులపై తప్పనిసరిగా ఎఫ్ ఐ ఆర్ లు నమోదు చేసి, బ్యాంకులతో సమన్వయం చేసి బాధితులకు నగదు తిరిగి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సిసియస్ పోలీసులు బృందాలు గా ఏర్పడి ప్రాపర్టీ నేరాలను చేధించాలన్నారు. మహిళలపై నేరాలు జరిగిన వెంటనే స్పందించి కేసులు నమోదు చేయడంతో పాటు నిందితులను త్వరితగతిన అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డీఎస్పీ లు వెంకట్రామయ్య, రాఘవేంద్ర, దుర్గప్రసాద్, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# భగవన్నాం మానవుడిని పవిత్రుడిని చేస్తుంది

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి. తి. దే.**



**కౌతాళం. జూలై 31 . (నంది పత్రిక ):** భగవన్నామం మానవుడిని పవిత్రం చేసే దివ్య సాధనమని, భగవంతుని నామాన్ని భక్తి, విశ్వాసాలతో జపించినప్పుడు మనస్సు ప్రశాంతతో పాటు హృదయం నిర్మలమవుతుందని, తద్వారా చెడు ఆలోచనలు క్రమంగా తొలగిపోయి, దైవీ గుణాలను పెంపొందించి, సత్యం, ధర్మం, దయ, ప్రేమ వంటి సద్గుణాలను వికసింపజేస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారత్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కౌతాలంలో వెలసిన శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు అక్షయ స్వామి సశాస్త్రీయంగా భక్తులందరితో పూజలు నిర్వహింపచేశారు. మూడురోజులపాటు స్థానిక భజన మండలిచే భజనలు, స్వాత్మానందస్వామి ప్రవచనాలు భక్తులను అలరింపచేశాయి. తి. తి. దే. పూర్వ దాససాహిత్యప్రాజెక్టు డైరెక్టు అప్పణ్ణాచారి భక్తులకు సందేశమిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ హనుమంతరావు, జి. సోమశేఖర రెడ్డి, జి. శేషారెడ్డి, బి. గురు రాఘవేంద్ర రెడ్డి, జి. జనార్ధన రెడ్డి, హనుమంతప్ప, అయ్యప్ప, ఒడ్డె రాముడు, టి. లింగారెడ్డి, ఓంకారరెడ్డి, నర్సిరెడ్డి, జి. శ్రీనివాసులు రెడ్డి, జి. ఉసేని, చాకలి తిరుమల, చాకలి ఉసేని, జి. రాఘవ రెడ్డితోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## వందేమాతరం తప్పనిసరి చేయడం మతస్వేచ్ఛపై దాడి: ముస్లిం లా బోర్డు

'వందేమాతరం' గీతాన్ని అగౌరవపరిస్తే శిక్షార్హమైన నేరంగా పరిగణించే సవరణ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందడంపై ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు (ఏఐఎంపీఎల్‌బీ) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ చర్య పౌరుల మత స్వేచ్ఛను హరించడమేనని, దేశ రాజ్యాంగ, లౌకిక, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొంది.

కేవలం ఏదో ఒక నినాదం లేదా గీతం ఆలపించడం ద్వారానే దేశభక్తిని అంచనా వేయలేమని బోర్డు శుక్రవారం స్పష్టం చేసింది. చట్టం ద్వారా ఒక నిర్దిష్ట మతపరమైన భావజాలాన్ని పౌరులందరిపై రుద్దడం రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధమని వాదించింది.

# "హై కోర్టు బెంచ్ కర్నూలు లో ఏర్పాటు కు బీజేపీ మద్దతు ఇస్తుందా..?"




**"రాయలసీమ డిక్లరేషన్‌పై బీజేపీ వైఖరి ఏమిటి..? ప్రజలకు సమాధానం చెప్పాలి."**

**"టీజీ వెంకటేష్ , బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి రాయలసీమ డిక్లరేషన్ పైన మీ వైఖరి ఏంటి..?"**

**రాయలసీమ అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలి: కాంగ్రెస్ డిమాండ్**

**రాయలసీమకు కృష్ణా నికర జలాలపై అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టే దమ్ము ఉందా..?**

**"ప్రసంగాలు కాదు... పనులు చేయండి రాయలసీమకు బీజేపీ ఇచ్చిన హామీలపై శ్వేతపత్రం విడుదల చేయాలి"**

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** రాయలసీమ అభివృద్ధి పేరుతో పదే పదే సభలు, సదస్సులు, ప్రకటనలు చేస్తూ కాలం గడపడం తప్ప, ప్రజలకు ఉపయోగపడే ఒక్క హామీని కూడా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అమలు చేయలేదని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ విమర్శించారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాయలసీమకు ప్రత్యేకంగా ప్రకటించిన "రాయలసీమ డిక్లరేషన్" పట్ల బీజేపీ ఇప్పటికీ కట్టుబడి ఉందా లేదా అనే విషయాన్ని స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. టీజీ వెంకటేష్ , బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి లాంటి సీనియర్ నాయకులు రాయలసీమ డిక్లరేషన్ పైన మీ వైఖరి ఏంటి అని, రాయలసీమ కు, కర్నూలు కు ఇంత నష్టం జరుగుతూ ఉంటే ఎందుకు మౌనంగా ఉన్నారు అని ప్రశ్నించారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ, రాయలసీమ డిక్లరేషన్ ఏమైందని ప్రశ్నించారు. హైకోర్టు బెంచ్ కాదు, పూర్తి స్థాయి హైకోర్టు కర్నూలులోనే ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలకు చెప్పాలని కోరారు. కర్నూలులో సెమీకండక్టర్ ప్రాజెక్టు పేరుతో ప్రచారం చేస్తున్న మంత్రి, ప్రభుత్వం, ఆ ప్రాజెక్టుకు సంబంధించిన కాలపట్టిక, పెట్టుబడులు, నిర్మాణ ప్రారంభ తేదీ, ఉద్యోగాల వివరాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టుపై చూపుతున్న శ్రద్ధలో కొంతైనా రాయలసీమ ప్రాజెక్టులపై చూపాలని, గుండ్రేవుల, వేదావతి, హంద్రీ-నీవా, గాలేరు-నగరి వంటి కీలక ప్రాజెక్టులు ఎందుకు నిర్లక్ష్యానికి గురవుతున్నాయో సమాధానం చెప్పాలని అన్నారు. రాయలసీమలో ఇప్పటికే ఉన్న ఖనిజ సంపదను ఆధారంగా చేసుకొని పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా, కొత్తగా ఖనిజాల కోసం అన్వేషణ పేరుతో ప్రజలను మభ్యపెట్టడం ఎందుకని ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధ సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు క్రమంగా కర్నూలు, రాయలసీమ నుంచి విజయవాడకు తరలిపోతున్నాయని, ఇది ప్రాంతీయ అసమానతలను మరింత పెంచుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రులు కడప వంటి ప్రాంతాల్లో చేసే ప్రకటనలు, ప్రసంగాల్లో ఇచ్చే హామీల అమలుపై ప్రభుత్వం అధికారిక నివేదిక విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కృష్ణా నది నుంచి రాయలసీమకు "నికర జలాలు" హామీ ఇస్తూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానం ప్రవేశ పెట్టే దమ్ము ఉందా అంత నిబద్ధత ఉందా అని ప్రశ్నించారు. కృష్ణ బోర్డు కర్నూలు లో ఎప్పుడూ ఏర్పాటు చేస్తారు. నిజంగా రాయలసీమపై ప్రేమ ఉంటే మాటల్లో కాదు, చట్టపరమైన హామీ ఇవ్వాలని కోరారు. రాయలసీమకు వస్తున్నాయని చెబుతున్న పరిశ్రమలపై కేవలం ప్రకటనలు కాకుండా, ఎన్ని పరిశ్రమలు వచ్చాయి, ఎక్కడ స్థాపించబడ్డాయి, ఎంత పెట్టుబడి వచ్చింది, ఎన్ని ఉద్యోగాలు కల్పించాయి అనే అంశాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కర్నూలు సమీపంలోని గోందిపర్ల నుండి కర్నూలు కాజ్‌వే వంతెన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. సౌర విద్యుత్ ప్రాజెక్టుల పేరుతో రాయలసీమలో వేల ఎకరాల భూములను రైతుల నుంచి తక్కువ ధరలకు సేకరించి, పరిశ్రమలను మాత్రం కోస్తా ప్రాంతాలకు తరలించడం అన్యాయమని విమర్శించారు. "సొమ్ము ఒకరిది సోకు మరొకరిది" అన్నట్లుగా రాయలసీమను కేవలం భూముల సరఫరా కేంద్రంగా మార్చే విధానాన్ని కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. రాయలసీమ అభివృద్ధి పేరుతో ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించి సింపోజియంలు, సెమినార్లు నిర్వహించడం ప్రజల కంటితుడుపు చర్యలేనని, డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ప్రసంగాలు కాకుండా ఫలితాలు చూపించాలని అన్నారు.

చివరిగా, రాయలసీమ డిక్లరేషన్‌లోని ప్రతి హామీ అమలుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు సమగ్ర నివేదిక ఇవ్వాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు .అనంతరం కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ మాట్లాడుతూ కర్నూలు నగరంలోని సుమారు 6 లక్షల మంది హిందూ బంధువులు దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన అల్లంపూర్ జోగులాంబ అమ్మవారి ఆలయానికి వెళ్లాలంటే ప్రస్తుతం చాలా దూరం ప్రయాణించాల్సి వస్తోందనీ గొందిపర్ల బ్రిడ్జి నిర్మిస్తే కేవలం 10 నిమిషాల్లోనే అల్లంపూర్ చేరుకోవచ్చు. ఈ బ్రిడ్జి నిర్మాణం వల్ల గొందిపర్లతో పాటు 15 గ్రామాల ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. కర్నూలుకు విద్య, ఉద్యోగం, వైద్యం, వ్యాపారం వంటి అవసరాల కోసం వచ్చే వేలాది మంది ప్రజల ప్రయాణం సులభతరం అవుతుంది. ఇది కేవలం ఒక బ్రిడ్జి కాదు...

కర్నూలు అభివృద్ధికి, ప్రజల జీవనోపాధికి, భవిష్యత్తుకు వారధి. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గొందిపర్ల బ్రిడ్జి నిర్మాణాన్ని ప్రారంభించాలని ప్రజల తరఫున విజ్ఞప్తి చేస్తున్నానని అనంతరత్నం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఎన్ని బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, డిసిసి ప్రధాన కార్యదర్శి ఈ లాజరస్, ఐఎన్టియుసి సిటీ అధ్యక్షులు ఆర్ ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు ఆర్ విజయభాస్కర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## రెండేళ్ల పాలన విజయాలను ఇంటింటికీ తీసుకెళ్లిన టీడీపీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు శకుంతలమ్మ



**సిరివెళ్ల: (నంది పత్రిక)** తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సవివరంగా వివరించే లక్ష్యంతో నంద్యాల జిల్లా సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో 71వ బూత్ పరిధిలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు రాలు శకుంతలమ్మ నాయకత్వం వహించారు. కోటపాడు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, తల్లికి వందనం, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే ప్రజల సమస్యలను తెలుసుకొని, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా నీటి సంఘం వైస్ చైర్మన్ చింతకుంట్ల బూసి రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేశ్, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని, ప్రజల మద్దతు రోజురోజుకు మరింత పెరుగుతోందని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో వెంకటరమణ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## దళిత ఉద్యమ శిఖరం, యువ కెరటం,వైసిపి ఎస్సీ ఎస్టీ సెల్ మండల ప్రెసిడెంట్ గా లక్కాకుల చంద్ర.



**శిరివెళ్ల:-(నంది పత్రిక)** ఎంతో మంది శ్రమ జీవులకు ఉపాధి చూపిస్తూ ఆత్మ గౌరవ నినాదాల కంఠంగా నిలుస్తూ, అక్షరం ద్వార సమాజాన్ని మార్చాలి అనే అంబేద్కర్ గారి సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లిన ప్రముఖ అంబేద్కర్ వాది శిరివెళ్ల మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ లక్కాకుల చంద్ర గారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ సెల్ విభాగపు మండల ప్రెసిడెంట్ గా బాధ్యతలు అందుకున్నందుకు ఆయనకు సర్వత్ర శుభాభినందనలు వెల్లువెత్తుతున్నాయి,ఉద్యమాల దళిత బిడ్డ బుద్ధుడు, అశోకుడు, పూలే, అంబేద్కర్ మార్గంలో ప్రయాణిస్తున్న సమతా మార్గదర్శి, లక్కాకుల చంద్రకు పార్టీలో సముచిత స్థానం కల్పించడం హర్షించదగ్గ విషయమని ఆయన అభిమానులు తెలియజేశారు.ఎస్సీ ఎస్టీ ల సామాజిక చైతన్యం సగర్వంగా ప్రకటించిన యువ నాయకుడు పీడితులకు పోరాటాల బాట రుచి చూపినవాడు లక్కాకుల చంద్ర కు మండల స్థాయి ఎస్సీ ఎస్టీ సెల్ విభాగపు ప్రెసిడెంట్ పదవి లభించడం పట్ల ఆనగారిన వర్గాల్లో ఆనందోత్సవాలు వెల్లువెత్తుతున్నాయి. ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి గారి ఆదేశాల మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనకు ఎస్సీ ఎస్టీ సెల్ మండల ప్రెసిడెంట్ గా పదవి బాధ్యతలు అప్పగించడం పట్ల ఆయన గంగులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## వైసీపీ మండల పంచాయితీ రాజ్ ప్రెసిడెంట్ గా మేరువ చిన్న నరసింహారెడ్డి.



**శిరివెళ్ల :-(నంది పత్రిక) :-** సిరివెళ్ల మండల పరిధిలోని కామినేని పల్లె గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మేరువ చిన్న నరసింహ రెడ్డి శిరివెళ్ల మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతి రాజ్ ప్రెసిడెంట్ గా పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. అబివృద్ధి సమమే ధ్యేయంగా కృషి చేస్తూ జగనన్న ఆశయ సాధనకై మాజీ శాసనసభ్యులు గంగుల బ్రీజేంద్రరెడ్డి గారి సారధ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషిని గంగుల గుర్తించి వైసిపి మండల పంచాయితి రాజ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు అప్పగించినట్లు చిన్న నరసింహారెడ్డి తెలిపారు. కామినేని పల్లె గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించడమే కాకుండా పరిసరాల పరిశుభ్రతకు పెద్దపీట వేస్తూ ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతున్న మాజీ సర్పంచ్ మెరువ చిన్న నరసింహారెడ్డి గారు మండల పంచాయతీరాజ్ వింగ్ ప్రెసిడెంట్ గా పార్టీ అధిష్టానం బాధ్యతలు అప్పగించడం పట్ల పలువురు ప్రముఖులు వైసీపీ నాయకులు కార్యకర్తలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# కచ్చితమైన కొలతలతో ఆస్తుల వివరాల క్రోడీకరణ

**కర్నూలులో ప్రారంభమైన అర్బన్ రీసర్వే**

**48 చదరపు కిలోమీటర్ల పరిధిలో రీసర్వే**

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**




**కర్నూల్ సిటీ నందిపత్రిక** కర్నూలు నగర, పట్టణ ప్రాంతాల్లోని స్థలాలు, ఆస్తులకు కచ్చితమైన రికార్డులు రూపొందించి, వాటిని ఎప్పటికప్పుడు నవీకరించడం ద్వారా ఆస్తుల వివాదాలకు పరిష్కారం చూపే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం నక్షా (నేషనల్ జియో-స్పేషియల్ నాలెడ్జ్ బేస్డ్ సర్వే ఇన్ హ్యాబిటేషన్స్ ఇన్ అర్బన్ ఏరియాస్) కార్యక్రమాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తోందని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. శుక్రవారం స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సంస్థ సమావేశ భవనంలో అడ్మిన్, ప్లానింగ్, వీఆర్వో కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నక్షా పైలట్ ప్రాజెక్టులో భాగంగా దేశవ్యాప్తంగా 152 పట్టణ స్థానిక సంస్థలను ఎంపిక చేయగా, ఆంధ్రప్రదేశ్‌లో 10 పట్టణాలుఎంపికయ్యాయని తెలిపారు. అందులో కర్నూలు నగరపాలక సంస్థకు అవకాశం లభించడం హర్షించదగ్గ విషయమన్నారు. కేంద్ర ప్రభుత్వం, కర్నూలు నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అధునాతన పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానంతో అర్బన్ రీసర్వేకు శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. కర్నూలు నగరపాలక సంస్థ పరిధి 114 చదరపు కిలోమీటర్లు ఉండగా, పైలట్ ప్రాజెక్టులో భాగంగా తొలి విడతలో 48 చదరపు కిలోమీటర్ల పరిధిలో సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 10వ తేదీలోపు ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను మ్యాపింగ్ చేసి డిజిటలైజ్ చేయనున్నట్లు పేర్కొన్నారు. సర్వే పూర్తయిన అనంతరం ఆస్తుల వివరాలను డిజిటల్ రూపంలో భద్రపరచి, అర్బన్ ప్రాపర్టీ డిజిటల్ కార్డుతో కూడిన ఆస్తి ధ్రువీకరణ పత్రాన్ని యజమానులకు అందజేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. దీనివల్ల ఆస్తుల యాజమాన్యానికి సంబంధించిన వివాదాలు, దీర్ఘకాలంగా కొనసాగుతున్న చట్టపరమైన కేసుల పరిష్కారానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. రహదారులు, మురుగు కాలువలు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి, వివిధ ప్రాజెక్టుల అమలులో ఎదురయ్యే అడ్డంకులను అధిగమించేందుకు ఈ సర్వే దోహదపడుతుందని పేర్కొన్నారు. ఆస్తులు, భూ రికార్డులను పారదర్శకంగా డిజిటలైజ్ చేసి అందుబాటులో ఉంచడంతో పాటు, నగరపాలక సంస్థ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఆస్తులను గుర్తించేందుకు నక్షా సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించే సమయంలో ప్రజలు తమ వద్ద ఉన్న ఆస్తులకు సంబంధించిన పత్రాలు, కచ్చితమైన వివరాలను సిబ్బందికి అందించి సహకరించాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఏసీపీ నాగరాజు, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే పి.నాగభూషణం, కర్నూలు అర్బన్ సర్వేయర్ ఎం.జయరాముడు తదితరులు పాల్గొన్నారు.

## జులై 31వ తేదీన కడప కలెక్టరేట్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా కార్యదర్శి బి లక్ష్మీదేవి పిలుపు....

**నందిని ప్రతినిధి, జూలై 31, కడప జిల్లా.** అంగన్వాడి సమస్యలు పరిష్కారం చేయాలని జూలై 31వ తేదీన యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి లక్ష్మీదేవి కోశాధికారి ఎంపి అంజనాదేవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరముల ఆరు నెలలు అయినది కానీ అంగన్వాడి జీతాలు పెంచలేదని అన్నారు. అంగన్వాడీలకు జీతాలు పెంచాలని నవచేతన యాప్ రద్దు చేయాలని, మెనీ వర్కర్స్ అందర్నీ మెయిన్ వర్కర్స్ గా మార్చాలని, అర్హులైన హెల్పర్స్ ను ప్రమోషన్ ఇవ్వాలని అన్నారు. జీతాలు పెంచం అని అడుగుతూ ఉంటే యాప్లు పెంచి పని భారం పెంచుతున్నారని, చాలీచాలని జీతాలతో అంగన్వాడీలు ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. ధరలు ఏమో విపరీతంగా పెరిగాయని, మెనూ ఛార్జీలు పెంచారు, సెంటర్కు అద్వాన్సు వర్కర్స్ ఇవ్వాలి..... కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేసినారు. కె కేంద్రం 2014 సంవత్సరం నుండి వేతనాలు పెంచలేదు. మహిళా సంక్షేమం కోసం పనిచేస్తున్నామని గొప్పలు చెప్పడం తప్ప సమస్యలు పరిష్కారం చేయడం లేదు అని అన్నారు సమస్యలు పరిష్కారం కోసం జులై 31వ తేదీన కడప కలెక్టరేట్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాలో అంగన్వాడీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# సీనియర్ జర్నలిస్ట్ ప్రసాద్ రెడ్డి ఆకస్మిక మృతి బాధాకరం

**యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్ఊ ఘన నివాళులు**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** సీనియర్ జర్నలిస్ట్ ప్రసాద్ రెడ్డి ఆకస్మిక మృతి బాధాకరం అని యునైటెడ్ జర్నలి స్ట్ ఫోరం (యుజెఎఫ్ఊ వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గిలిగిత్త విజయ్ కుమార్, యు. రాజశేఖర్, వ్యవస్థాపక కమిటీ సభ్యులు వి.విజ య్ కుమార్, వై వి రెడ్డి, పరమేష్, జిల్లా నాయకులు వారణాసి ప్రసాద్ లు ఆవేదన చెందారు. ఈ మేరకు శుక్రవారం అశోక్ నగర్ లోని సీనియ ర్ జర్నలిస్ట్ ప్రసాద్ రెడ్డి స్వగృహం నందు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూ లమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రసాద్ రెడ్డి మరణం జర్నలిస్ట్ సమాజానికి తీరని లోటు అని అన్నారు. జర్నలిస్ట్ ల సమస్యల పట్ల తనదైన శైలిలో స్పందించడం, తగు సూచనలు చేస్తూ పరిష్కారానికి కృషి చేసేవారని ప్రసాద్ రెడ్డి మృతిని జర్నలిస్ట్ లు జీర్ణించుకోలేక పో తున్నట్లు పేర్కొన్నారు. ప్రసాద్ రెడ్డి ఆత్మ కు శాంతి కలగాలని దేవుని ప్రార్థిస్తూనట్లు చెప్పారు. వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. భవి ష్యత్ లో ప్ర సాద్ రెడ్డి ఆశయ సాధన కో సం యునైటె డ్ జర్నలిస్ట్ ఫోరం(యుజెఎ ఫ్ఊ కృషి చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జర్నలిస్ట్ లు నం ద కిషోర్,మల్లి,పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న మోడల్ స్కూల్ విద్యార్థులు.



**బేతంచెర్ల జులై 31( నందిపత్రిక )** స్థానిక బేతంచెర్ల ఏ.పీ. మోడల్ స్కూల్ గోరుమానకొండ విద్యార్థులు అందులకు ఆసరాగా నిలిచారు. తమ తల్లిదండ్రులు ఇచ్చే అరకొర పాకెట్ మనీలో కొంచమైనా దాచుకుని అనాధలకు, కళ్ళు లేని, ఈ సమాజాన్ని చూడలేని అందులకు సహాయం చేసి తమ మానవత్వాన్ని చాటుకోవాలనుకునే ఆశను నెరవేర్చుకున్నారు. రిచ్ ఫర్ బ్లైండ్ ఫౌండేషన్ సంస్థకు సంబంధించిన అనాథ అందులకు 11,782 రూపాయలు ఆర్థిక సహాయం చేసి తమ మంచిమనసు చాటుకున్నారు. చిన్న వయసులోనే విద్యార్థులు ఇలాంటి దాతృత్వపు అలవాట్లు అలవర్చుకోవడం గొప్ప విషయమని తెలియజేస్తూ పాఠశాల ప్రిన్సిపల్ టి . మరియ దాస్ విద్యార్థుల పట్ల హర్షం వ్యక్తం చేశారు. మదర్ థెరీసా లాంటి గొప్ప జీవితాలను ఆదర్శంగా తీసుకొని అనాధలకు, వికలాంగులకు తమ వంతు సహాయ సహకారాలు చేయడానికి యువత ఎప్పుడూ సిద్ధంగా ఉండాలని ఎక్కడ ఉన్నా తమ మానవత్వాన్ని చాటుకోవడంలో వెనకడుగు వేయకూడదని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.

## రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో నియోజకవర్గ స్థాయిలో

# పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం





### జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

**కడప బ్యూరో చీఫ్ జూలై 31 నంది పత్రిక**ప్రజా సమస్యలను సత్వరం పరిష్కారించి ప్రజల సంతృప్తి స్థాయిని పెంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నియోజక వర్గ స్థాయి ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ విశేష ఫలితాలను ఇస్తోందని జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం రాజంపేట నియోజక వర్గం, టి సుండుపల్లి మండల కేంద్రంలోని ఎంసీఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించిన నియోజక వర్గ ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ డా నిధి మీనా, రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన, నియోజక వర్గ ఇంచార్జి నాయకులు శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు, శ్రీ ఏటూరి శ్రీనివాస రాజులతో కలిసి పాల్గొని ప్రజల నుండి వినతులను స్వీకరించడంతో పాటు వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ, అధికారుల్లో జవాబుదారీతనాన్ని పెంపొందించి గ్రామస్థాయిలో ఉన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కారించి ప్రజల సంతృప్తి స్థాయిని పెంచే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం జిల్లాలో నియోజక వర్గ స్థాయి పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అందులో భాగంగానే ఈ రోజు రాజంపేట నియోజకవర్గ పరిధిలోని టి సుండుపల్లి మండల కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో ప్రజా సమస్యలు పరిష్కరించునేందుకు దోహద పడుతుందన్నారు. ఈ రోజు నిర్వహిస్తున్న నియోజక వర్గ ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమంలో నియోజక వర్గ పరిధిలోని రాజంపేట, టి సుండుపల్లి, నందలూరు, ఒంటిమిట్ట, సిద్ధవటం, వీరబల్లి మండలాలకు సంబంధించి వేరువేరుగా కౌంటర్లను ఏర్పాటు చేసి మండలాలువారీగా అర్జీలను నమోదు చేయడం జరుగుతుందన్నారు.వచ్చిన ప్రతి అర్జీ నీ సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలన చేసి పరిష్కారం దిశగా ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. వచ్చిన అర్జీల్లో సత్వరం పరిష్కారించదగిన సమస్యలను సత్వరం పరిష్కరిస్తూ, సమయం తీసుకునే సమస్యలను నిర్దిష్ట సమయంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ నియోజక వర్గ ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించూసుకోవాలని జిల్లా కలెక్టర్, ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నియోజక వర్గ ఇంచార్జి శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు, జనసేన పార్టీ నియోజక వర్గ ఇంచార్జి శ్రీ ఏటూరి శ్రీనివాస రాజు మాట్లాడుతూ, తమ నియోజక వర్గంలో, ముఖ్యంలో టి సుండుపల్లి మండలంలో నెలకొని ఉన్న త్రాగునీటి , రోడ్డు, భూ సమస్య వంటి పలు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ శ్రీ సుబ్రమణ్యం, వివిధ శాఖల జిల్లా అధికారులు, నియోజక వర్గ మరియు మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## అంకురదీక్షతో ఉద్యోగ సేవలు: పదవీ విరమణ పొందిన ఎంపీడీఓ మధుసూదనరెడ్డి, కార్యదర్శి సుంకన్న



**వెలుగోడు, జూలై 31 (నందిపత్రిక):** ఎన్నో ఒత్తిళ్లు ఎదురైనా అంకురదీక్షతో, విధి నిర్వహణ పూర్తి చేశామని ఇటీవల పదవీ విరమణ పొందిన ఎంపీడీఓ మధుసూదనరెడ్డి, రేగడగూడూరు పంచాయతీ కార్యదర్శి సుంకన్న పేర్కొన్నారు. వెలుగోడు మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం వారి పదవీ విరమణ మహోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. ఈ విభాగంలోని వివిధ మండలాలకు చెందిన ఎంపీడీఓలు, రిటైర్డ్ అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు మండల ప్రజాపరిషత్, ప్రెస్ క్లబ్, గ్రామ/వార్డు, స్వర్ణ పంచాయతీ సిబ్బంది, పెద్ద సంఖ్యలో హాజరై విరమణ పొందిన అధికారులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఉద్యోగ ప్రస్థానంలో ఎన్నో అనుభవాలు... ఎంపీడీఓ మధుసూదనరెడ్డి మాట్లాడుతూ: 1989లో శ్రీకాళహస్తిలో విడిఓగా తన ప్రస్థానం ప్రారంభమైందని ఆ తర్వాత ఆళ్లగడ్డలో ఐఓఆర్డీ గా, కడపలో ఎంపీడీఓగా పదోన్నతి పొంది నిబద్ధతతో పనిచేసినట్లు గుర్తుచేసుకున్నారు. పంచాయతీ కార్యదర్శి సుంకన్న మాట్లాడుతూ: 1987లో తెలుగుగంగ ప్రాజెక్టులో ఉద్యోగంలో చేరి, 2002లో కార్యదర్శిగా పదోన్నతి పొందినట్లు చెప్పారు. తన సర్వీస్‌లో 11 ఏళ్లు బోయరేవుల కార్యదర్శిగా, 14 ఏళ్లు వేల్పనూరు కార్యదర్శిగా పూర్తిగా వెలుగోడు మండలంలోనే సేవలు అందించామని తెలిపారు. బోయరేవుల గ్రామం సమస్యలను ఎదుర్కోవడం నేర్పితే, వేల్పనూరు గ్రామం రాజకీయ ఒత్తిళ్లను తట్టుకోవడం నేర్పించిందని ఆయన చెప్పారు. మృదుస్వభావులకు ఘన నివాళి... కార్యక్రమంలో ప్రసంగించిన వక్తలు మాట్లాడుతూ ఎంపీడీఓ, కార్యదర్శి ఇద్దరూ ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా సమిష్టిగా పనిచేస్తున్నారని కొనియాడారు. సన్నటి వర్షం కురుస్తున్నా సభా ప్రాంగణం విడిచిపెట్టకుండా జనం పాల్గొనడమే వారి పట్ల ప్రజలకున్న అభిమానానికి నిదర్శనమన్నారు. సిబ్బంది పొరపాట్లు చేసినా మృదుస్వభావంతో నచ్చజెప్పి పనిచేయించేవారని, రాజకీయ ఒడిదుడుకులను సమర్థంగా అధిగమించారని కొనియాడారు. తహసీల్దార్ శ్రీనివాసులు గౌడ్ మాట్లాడుతూ: "రెవెన్యూ, పంచాయతీ రాజ్‌ల సమన్వయంతో వెలుగోడు మండలాభివృద్ధికి విశేష కృషి చేశారు. ఉద్యోగానికి పదవీ విరమణ సహజమని, ప్రజల గుర్తింపే ఉద్యోగికి నిజమైన సార్థకత" అని నివేదిస్తూ వారి శేష జీవితం సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కొలిమిగుండ్ల, గడివేముల, శిరివెళ్ల, నంద్యాల, బండి ఆత్మకూరు మండలాల ఎంపీడీఓలు దస్తగిరి, వాసుదేవ గుప్త, హనీఫ్, సుగుణశ్రీ, గాయత్రి, టీడీపీ నాయకులు శేషిరెడ్డి, అబ్దుల్ కలాం, అమీర్ హంజా, మాజీ సర్పంచ్ జైపాల్, ఇలియాస్ ఖాన్, ఖలీల్ ఖాన్, హిదాయత్, ఫయాజ్,సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.




**కడప, బ్యూరో చీఫ్ జూలై 31 నంది పత్రిక**: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి శుక్రవారం జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావనలతో కలిసి రాజంపేట నియోజకవర్గం, టి. సుండుపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినులకు అందుతున్న విద్యా సౌకర్యాలు, వసతి, తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, బోధన, ఆహార నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడం ప్రతి అధికారి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. హాస్టల్, పాఠశాల ప్రాంగణాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని సంబంధిత అధికారులను ఆదేశించారు.విద్యార్థినుల ఆరోగ్యం, భద్రత, విద్యకు సంబంధించిన అన్ని అంశాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, లోపాలు గుర్తించిన వెంటనే వాటిని సరిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందేలా జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని కలెక్టర్ తెలిపారు. తొలుత జిల్లా కలెక్టర్ జికె రాచపల్లిలోని జడ్పి ఉన్నత పాఠశాలను సందర్శించి స్మార్ట్ కిచెన్ ఏర్పాటుకు సంబంధించి స్థల పరిశీలన చేసి వివరాలు



అడిగి తెలుసుకున్నారు. అనంతరం టి సుండుపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## వైభవంగ అమ్మవారికి చీర సారె కార్యక్రమం





**బనగానపల్లె జులై 31నందిపత్రిక** ఆషాడ మాసం పౌర్ణమి అనంతరం వచ్చిన మొదటి శుక్రవారం చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందవరం గ్రామంలో స్త్రీల సౌభాగ్యం కొరకు, లోకక్షేమం కొరకు అమ్మవారికి చీర, సారె మహోత్సవం కార్యక్రమం ఘనంగా అంగ రంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగం గా మొదట ఆలయం నందు నిత్యార్చన మొదలగు పూజలు చేసిన అనంతరం రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి బి . సి జనార్ధన్ రెడ్డి సతీమణి ఇందిరా రెడ్డి ఆలయ సహాయ కమిషనర్ శ్రీనివాస రెడ్డి ,ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పి . వి కుమార్ రెడ్డి ఆలయ చైర్మన్ పి .వి . నాగార్జున రెడ్డి , ఆలయ కమిటీ సభ్యులు గ్రామంలో గల శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి ఆలయం లో చీర సారె కు పూజలు చేసిన అనంతరం ఊరేగింపుగా మహిళాభక్తులు వారి ఇండ్ల నుంచి కూడా చీర సారె తీస్కుని అమ్మవారి ఆలయంనకు చేరుకొని అమ్మవారికి సమర్పియించడం జరిగింది.అనంతరం ఇక్కడికి వచ్చినటు వంటి భక్తులకి అన్నప్రసాద వితరణ నిర్వహించడం జరిగినది.వచ్చిన భక్తులకు సుమారుగా 4,000 మందికి అన్నప్రసాద వితరణ నిర్వహించడం జరిగినది. ఇందులో భక్తులకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈవో శ్రీనివాసరెడ్డి , కుమార్ రెడ్డి పర్యవేక్షించారు.

## గాజులదిన్నె నుండి 10ఆర్ కాలువ మర మ్మత్తులు చేసుకున్న రైతులు





**కర్నూల్ సిటీ నంది పత్రిక** గాజులదిన్నే ప్రాజెక్టు నుండి 10 ఆర్ కా లువ కరకట్ట తెగిపోవడంతో బొల్లవరం, రేమడూరు,అనగొండ,పూసులూరు గ్రా మాలకు చెందిన రైతులు శుక్రవారం పది ట్రాక్టర్ లు,రెండు జేసిబిలతో వెళ్లి మరమ్మ త్తులు చేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ 10 ఆర్ కాలువ నుండి చు ట్టు పక్కల గ్రామాలకు తాగేనీరు సరఫరా అవుతుందని,ఈ ఘటనతో రైతులు ఇ బ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వా రు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బొల్ల వరం ఎన్.రమణ రెడ్డి,ఖాజా,పి.వి.రమణ రెడ్డి,పూసులూరు కృష్ణారెడ్డి,అనుగొండ సుబ్రహ్మణ్యం,రైతులు,తదితరులు పాల్గొ న్నారు.

## కర్నూలు ఎంపీడీవో రఘునాథ్ పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న కే డి సి సి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

కర్నూలు మండలం ఎంపీడీఓ రఘునాథ్ పదవీ విరమణ సందర్భంగా నిర్వహించిన ఘన సన్మాన కార్యక్రమంలో కేడీసీసీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి , కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొని ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిజాయితీ, నిబద్ధతతో పనిచేసిన రఘునాథ్ ఆదర్శ అధికారిగా గుర్తింపు పొందారని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రజలకు మెరుగైన పాలన అందుతుందని, అలాంటి సమన్వయానికి రఘునాథ్ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆయన తన అనుభవంతో సమాజానికి సేవలందించాలని ఆకాంక్షిస్తూ, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో కూడిన దీర్ఘాయుష్షు కలగాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ సుధాకర్ రెడ్డి , రెవెన్యూ మరియు పంచాయతీ శాఖ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



## డీఎస్సీ అవకతవకలపై విచారణ జరపాలి:

### మంత్రి నారా లోకేష్ రాజీనామాకు వైఎస్సార్ డిమాండ్...

**నంద్యాల సిటీ బ్యూరో జులై 31 ( నంది పత్రిక )** డీఎస్సీ నియామకాల్లో భారీ ఎత్తున అవకతవకలు జరిగాయని, వీటిపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించడంతో పాటు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన పదవికి రాజీనామా చేయాలని్హా=జూ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మాజీ ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర సీఈసీ మెంబర్ మాజీ మార్కెట్ చైర్మన్ పి పి నాగిరెడ్డి ,వైసీపీ నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్‌లో డీఆర్డీఓ రామునాయక్‌కు పార్టీ నాయకులతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష మరియు ఇతర నాయకులు మాట్లాడుతూ... డీఎస్సీ ఫలితాల తీరు విస్మయానికి గురిచేస్తోందన్నారు. విద్యాశాఖలో పనిచేస్తున్న ఒక అవుట్ సోర్సింగ్ ఉద్యోగికి ఫస్ట్ ర్యాంక్ రావడం అనేక అనుమానాలకు తావిస్తోందని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా స్పోర్ట్స్ కోటా కింద ఏకంగా 420 మందికి ఉద్యోగాలు కట్టబెట్టడం అత్యంత అన్యాయమని, రేయింబవళ్లు కష్టపడి చదివిన నిజమైన నిరుద్యోగ అభ్యర్థుల భవిష్యత్తును ప్రభుత్వం దారుణంగా దెబ్బతీసిందని మండిపడ్డారు. కేవలం కూటమి/టీడీపీ నాయకులు, కార్యకర్తలకు ఉద్యోగాలు కట్టబెట్టడానికే ఈ నియామకాల ప్రక్రియను వాడుకున్నారని విమర్శించారు. అలాగే, ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను ప్రభుత్వం పూర్తిగా పక్కనబెట్టిందని ధ్వజమెత్తారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే నిరుద్యోగ భృతి చెల్లించాలని, విద్యార్థులకు అందాల్సిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలతో పాటు 'వసతి దీవెన' నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలను మోసం చేస్తూ పాలన సాగిస్తున్న కూటమి నాయకులు గ్రామాలు, ఇళ్ల వద్దకు వస్తే హామీల అమలుపై నిలదీయాలని ప్రజలకు, నిరుద్యోగులకు ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ కౌన్సిల్ మెంబర్స్ రామలింగారెడ్డి, సాయినాథ్ రెడ్డి, కాటసాని తిరుపాల్ రెడ్డి ,రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ శశికళ రెడ్డి, స్టేట్ జనరల్ సెక్రెటరీ ఎస్కే యూనివర్సిటీ బాషా, నంద్యాల జిల్లా పరిశీలకుడు సూర్యనారాయణ రెడ్డి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు దాల్ మిల్ అమీర్, సుమంత్ రెడ్డి, నంద్యాల జిల్లా వైసీపీ యూత్ అధ్యక్షుడు గుండం నాగేశ్వర్ రెడ్డి, వైసిపి జిల్లా స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు సురేష్, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి అనీల్ అమృతరాజ్, వైసీపీ జిల్లా మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్, వైసిపి జిల్లా యూత్ వింగ్ సెక్రెటరీ గగ్గటూరు చంద్రశేఖర్ రెడ్డి, వైసిపి నాయకులు కరుణాకర్ రెడ్డి, సాయిరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ పాలనకు చరమగీతం పాడాలి

### ఆగష్టు 6 నుంచి 15 వరకు సీపీఐ పాదయాత్రలు, 18 వ తేది కలెక్టర్ కార్యాలయం ముట్టడి జయప్రదం చేయండి సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య




**కర్నూల్ సిటీ నంది పత్రిక** 12 ఏళ్ల మోదీ పాలనలో దేశం తిరోగమనం చెందిందని, ధరలు అదుపు చేయడంలో విఫలం చెందిందని, దేశంలోని కార్మిక, కర్షక, విద్యార్థి, యువత అన్ని వర్గాల వారు ఆందోళన చెందుతున్నారని, నిరంకుశ బీజేపీ పాలనకు చరమగీతం పాడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సీఆర్ భవన్ నందు పాదయాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు జరిగింది ఈ సందర్భంగా బి గిడ్డయ్య మాట్లాడుతూ దేశంలోని ప్రజలు సంతోషంగా లేరని మోదీ పాలనపై విసుగు చెందారన్నారు. ఉద్యోగుల సమస్యలు, రైతులకు గిట్టుబాటు ధర, మహిళల రక్షణ, సార్వత్రిక విద్య–ఆరోగ్యం, కార్మికుల హక్కుల పరిరక్షణ తదితర డిమాండ్లతో సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించే 'చలో ఢిల్లీ' మహార్యాలీలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని అయన పిలుపునిచ్చారు. ఆగస్టు 6 నుంచి 15 వరకు పాదయాత్రలు, కర్నూలు జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల తీవ్రంగా నష్టపోవడం జరిగిందని కావున రైతులకు నష్టపరిహారం చెల్లించడంతోపాటు కర్నూలు జిల్లా మొత్తాన్ని కర్నూలు జిల్లాగా ప్రకటించాలని ఆగస్టు 18వ తేది కర్నూలు జిల్లా కలెక్టరేట్ ముట్టడి, మరియు రాష్ట్రవ్యాప్తంగా 17 నుంచి 28 వరకు ప్రజా సంఘాల ఆందోళనలు నిర్వహించి, అనంతరం చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. దళితులు, ఆదివాసీలు, మైనారిటీలకు న్యాయం చేయాలని, అత్యాచారాలు, వివక్షను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు ఈ డిమాండ్ల సాధన కోసం ఆంధ్రప్రదేశ్ నుండి 3000 మంది చలో ఢిల్లీకి బయలుదేరుతున్నామని సామాన్య ప్రజలు కూడా స్వచ్ఛందంగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు ఎస్ మునెప్ప, నక్కి లెనిన్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు పి రామకృష్ణరెడ్డి, కె శ్రీనివాసులు, నగర సహాయ కార్యదర్శి సి మహేష్, రైతు సంఘం కల్లూరు మండల కార్యదర్శి రాముడు, మల్లికార్జున ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు అభి, అశోక్ పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

## సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లాలో ఏర్పడిన వర్షాభావ పరిస్థితుల వల్ల కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య డిమాండ్ చేశారు .శుక్రవారం స్థానిక ఏఐటీయూసి,కార్యాలయంలో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి శేష్ కుమార్ అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశమునకు సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య ,జిల్లా సహాయ కార్యదర్శి లెనిన్ బాబులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్నోనో ప్రభావంతో రాష్ట్రంలో, జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని కూటమి ప్రభుత్వానికి రైతుల ఆవేదన కనపడడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాభావ పరిస్థితులవల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేల పరిహారం ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని వారు అన్నారు. పంటల పెట్టుబడుల కోసం అప్పులు చేసి,బ్యాంకు రుణాలను పొందినటువంటి వాటిని రైతులకు వెంటనే రుణాలని మాఫీ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని వారు చెప్పారు. ప్రభుత్వం వ్యవసాయ అధికారులతో క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి రైతులకు తగిన న్యాయం చేయాలని వారు తెలిపారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పంటలను పరిశీలించడానికి జిల్లా వ్యాప్తంగా జీపు యాత్ర కార్యక్రమం రేపటినుండి ప్రారంభమవుతుందని,ఆగస్టు 3 నుండి కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని మండల తహసీల్దార్ కార్యాలయం దగ్గర సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా ఏర్పాటు చెయ్యాలని, అదేవిధంగా ఆగస్టు 6 నుండి 14 వరకు జిల్లాలోని వేదవతి,గుండ్రేవుల ,ఆర్డీఎస్ ప్రాజెక్టులసాధనకై, పాదయాత్ర, ప్రచార యాత్ర కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలలో చైతన్యం నింపాలని, ఆగస్టు 18 నుండి కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని రైతులకు నష్టపరిహారం అందించి, విద్యార్థులకు అన్ని రకాల ఫీజులు మాఫీ చేయాలని, అంశంపై చలో కలెక్టరేట్ కార్యక్రమం జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. కోడుమూరు నియోజకవర్గంలోని సాగునీటి సమస్య, పట్టణంలోని తాగునీటి సమస్య, కర్నూలు నుండి బళ్లారి వరకు నాలుగు లైన్ల రోడ్డును ఏర్పాటు చేయాలని, వారు డిమాండ్ చేశారు . ఈ సమావేశంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రాజు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు కృష్ణ సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు దూల భాస్కర్, ఏఐటియుసి మండల అధ్యక్ష, కార్యదర్శిలు, గడ్డం నాగరాజు, చిన్న రాముడు ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాధవస్వామి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఈశ్వరయ్య ఆచారి, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, గుంటెప్ప, నాగష్, ఢిల్లీ వెంకటేశ్వర్లు,హమాలీ సంఘం నాయకులు బజారి,విశ్వనాథ్, సుంకన్న, రైతు సంఘం నాయకులు కుళాయిల రాముడు, గొల్ల రాజు, మోటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగరాజు, సాగర్, మాధవస్వామి, కాశీం, శంషు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



# రైతులను వెక్కిరిస్తున్న కేసీ కాలువ



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 31 :** ఖరీఫ్ సీజన్లో ఈపాటికి నిండుకుండలా ప్రవహిస్తూ ఉండాల్సిన కర్నూల్ కడప కాలువ ప్రస్తుతం బోసిపోయి రైతులను వెక్కిరించే విధంగా తయారయింది. కర్నూల్ కడప కాలువలో తుండు విపరీతంగా పెరగడంతో పాటు, అడుగుకు పైగా పూడిక పేరుకొని పోవడంతో, రైతులు కాలువను చూసి దిగులు చెందుతున్నారు. గత ఏడాది ఖరీఫ్ సీజన్లో సమృద్ధిగా వర్షాలు కురియడంతో, శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారిపోయింది. దీనితో గత ఏడాది ఖరీఫ్ సీజన్లో 15 రోజుల ముందు కర్నూలు కడపకు నీళ్లు రావడంతో అన్నదాతలు ఆనందంతో వరి సాగుకు పూనుకొన్నారు. సమృద్ధిగా పంటలు కూడా పండటంతో రైతులు పరమానంద భరితులయ్యారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమై 50 రోజులు పైబడుతున్నప్పటికీ సకాలంలో సమృద్ధిగా వర్షాలు కోయకపోవడంతో కాలువలు బోసిపోతున్నాయి. ఎల్లీనో ప్రభావం కారణంగా వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో రైతులు అయోమయంలో ఉండిపోతున్నారు. నంద్యాల జిల్లాలో జూలై నెలలో ప్రాథమిక అంచనా ప్రకారం సగటు వర్షపాతం 142 మిల్లీమీటర్లు కాగా 40.7 మిల్లీమీటర్లు మాత్రమే వర్షం కురిసింది. బండి ఆత్మకూరు మండలంలో జూలై నెలలో సాధారణ వర్షపాతం 176.6 మిల్లీమీటర్లు కాగా 74 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్లుగా వర్షపాతం నమోదు అయింది. అడపాదడపాగా కురుస్తున్న వర్షాలతోటి రైతులు వరి సాగుకు పూనుకుంటున్నారు. ఎల్లినో ప్రభావం కారణంగా రైతులు ఆరుపడి పంటల వైపు మొగ్గ చూపాలని వ్యవసాయ శాఖ తోపాటు శాస్త్రవేత్తలు చెబుతూ ఉన్నప్పటికీ రైతులు ఈ విషయంపై పెద్దగా శ్రద్ధ వహించడం లేదు. బండి ఆత్మకూరు మండలం పరిధిలోని రెండువేల ఎకరాల్లో రైతులు వరి సాగుకు పూనుకున్నారు.. పరమటూరు, ఈర్నపాడు, వెంగళ్రెడ్డిపేట, కడమల కాల్వ గ్రామాల్లోని రైతులు బోర్ల కింద ఇప్పటికే వరి నాట్లు వేశారు. ఏ కోడూరు పార్నపల్లి బి కోడూరు గ్రామాలలోని రైతులు దాదాపు 600 ఎకరాల్లో డ్రై షోయింగ్ విధానం ద్వారా వరిని సాగు చేసినట్లుగా తెలుస్తోంది. పై ప్రాంతాలలో సమృద్ధిగా వర్షాలు కురుస్తున్న కారణంగా శ్రీశైలం జలాశయానికి నీళ్లు వస్తున్నాయని సోషల్ మీడియాలో కథనాలు వస్తూ ఉండటంతో రైతులు ఆశల పల్లకిలో ఊరేగుతున్నారు. మరోవైపు ప్రతిరోజు ఇబ్బడి ముబ్బడిగా వర్షాలు కురుస్తుండటంతో, ఎప్పుడైనా కాల్వకు నీళ్లు రాకపోతాయని కూడా రైతులు ఎదురుచూస్తున్నారు. మరోవైపు మేఘాలు మబ్బులు కూడా రైతులను వెక్కిరిస్తూ ఉన్నాయి. ఆకాశంలో మేఘాలు నిండుకుండలా ప్రతిరోజు కనిపిస్తూ ఉండటంతో, భారీ వర్షాలు కురుస్తాయని రైతులు ఎదురుచూస్తున్నప్పటికీ, ఎల్లినో ప్రభావం కారణంగా రైతులు ఆశించిన రీతిలో వర్షాలు కురియడం లేదు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ మాత్రం అన్నదాతలను అవస్థలు పెట్టే పరిస్థితి ఉంటుందని పరిశీలకులు భావిస్తున్నారు.



## పోలీసు అధికారులకు ప్రత్యేక ధ్యాన శిక్షణ కార్యక్రమం

### సమర్థవంతమైన విధి నిర్వహణకు ధ్యానం అవసరం .

### మానసిక ప్రశాంతతతోనే మెరుగైన పోలీసింగ్...

### రిటైర్డ్ డీజీపీ ఆదిత్య ఆర్య ఐపీఎస్




**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆధ్వర్యంలో రిటైర్డ్ డీజీపీ ఆదిత్య ఆర్య ఐపీఎస్ కర్నూలు పోలీసు అధికారులకు శుక్రవారం జిల్లాపోలీసుకార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో ప్రత్యేక ధ్యాన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ డీజీపీ ఆదిత్య ఆర్య ఐపీఎస్ మాట్లాడుతూ పోలీసు విధులు అత్యంత బాధ్యతాయుతమైనవని, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, బందోబస్తు, ఎస్కార్ట్, గార్డ్ డ్యూటీలు, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. విధుల వల్ల ఏర్పడే మానసిక ఒత్తిడిని అధిగమించడానికి ధ్యానం ఎంతోఉపయోగపడుతుందని వివరించారు. డాక్టర్ అనంత మాధవ మోహన్ మాట్లాడుతూ ప్రతిరోజూ కొద్దిసేపు ధ్యానం చేయడం వల్ల మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం మెరుగుపడి, భావోద్వేగ నియంత్రణ పెంపొందుతుందని తెలిపారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా మాట్లాడుతూ పోలీసు అధికారులు, సిబ్బంది ధ్యానాన్ని దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా సమానంగా కాపాడుకోవడం ప్రతి పోలీసు సిబ్బందికి అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు వాలంటరీ టి చంద్రశేఖర్ నాయుడు పాల్గొన్నారు.

## జీపు జాతను జయప్రదం చేయండి



**అవుకు జులై 31నందిపత్రిక** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా ఈనెల ఆరవ తారీకు నుండి 15వ తారీకు వరకు జరుగు పాదయాత్రలు జీపు జాతాలు జయప్రదం చేయాలని బనగానపల్లె సీపీఐ కమిటీ పిలుపునిచ్చారు. శుక్రవారం బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలం కేంద్రంలో సిపిఐ నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి రంగ నాయుడు జిల్లా కార్యవర్గ సభ్యులు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సుంకయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే రాధాకృష్ణ సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి సిపిఐ బనగానపల్లె మండల కార్యదర్శి శివయ్య అవుకు మండల కార్యదర్శి నాగ ఆంజనేయులు సిపిఐ కొలిమిగుండ్ల మండల కార్యదర్శి సూర్యనారాయణ ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ శివ బాలకృష్ణ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రి స్వామి నాలుగు మండలాల ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేఖంగ జరుగుచున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య సమక్షంలో 20 మంది సిపిఐలో చేరిక



**కర్నూల్ సిటీ నంది పత్రిక** భారత కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య సమక్షంలో 20 మంది సిపిఐ పార్టీలో చేరారు. స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో శుక్రవారం సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య 20 యువకులకు పార్టీ కండువాలను కప్పి వారిని సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడుతూ నేడు పార్టీలోకి చేరిన వారందరు కమ్యూనిస్ట్ సిద్ధాంతాలకోసం, పోరాట వీరుల ఆశయ సాధనకోసం ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడాలి అని అన్నారు. గతంలో ప్రజాసంఘాల్లో పనిచేసిన అనుభవం ఉన్నప్పటికీ మారిన దేశ, రాష్ట్ర రాజకీయాల కారణంగా మునుపటి కంటే పదునైన చురకత్తులవలే పనిచెయ్యాలన్నారు. గ్రామాల్లో ప్రజా సంఘాలని ఏర్పాటు చేసి సిపిఐ పార్టీ అభివృద్ధికి కృషి చెయ్యాలన్నారు. సీనియర్ నాయకులతో కలిసి ఐకమత్యం తో ముందుకు సాగాలన్నారు. సమాజంలో ప్రజా సమస్యలకోసం, కార్మిక, రైతు, విద్యార్థి, యువజన, వ్యవసాయ కార్మికుల సమస్యలకోసం నిరంతరం పోరాడుతున్న ఎర్రజెండా పార్టీలో చేరడం అభినందనీయమని ఆయన అన్నారు.పులకుర్తి, ప్యాలకుర్తి, గోరంట్ల, బొదేపాడు, కోడుమూరు, వెంకటాపురం పలు గ్రామాల్లోని యువకులు చేరారు. ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నక్కి లెనిన్ బాబుతో పాటుగా సిపిఐ మండల కార్యదర్శి రాజు, పట్టణ కార్యదర్శి శేషుకుమార్, సీనియర్ నాయకులు దూల్ల భాస్కర్, జిల్లా సమితి సభ్యులు కృష్ణ, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాధవ స్వామి, ఏఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, రాముడు, ఆటోయూనియన్ జిల్లా అధ్యక్షులు మధు, చిన్న లు పాల్గొనగా శివశంకర్ గౌడ్, మహేష్, సురేంద్ర, మధు, రంగడు, మహేష్ నాయుడు, విజయ్, మోహన్, దాసు, మద్దిలేటి, రాజశేఖర్, రాజ్ కుమార్ వారి మిత్రులు సిపిఐ పార్టీలో చేరారు.

## డెంగ్యూ నివారణకు ప్రజలు అందరూ సహకరించాలిటి.

### నరసింహా రెడ్డి సబ్ - యూనిట్, ఆఫీసర్




**కలసపాడు, జులై 31 (నంది పత్రిక)**కడప జిల్లా కలసపాడు మండలం ఈ తంబళ్లపల్లి లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం టి. నరసింహా రెడ్డి పరిశీలించారు, ఈ నెల అనగా 01.07.2026 నుండి 31.07.2026,వరకు డెంగ్యూ వ్యతిరేక మాసోత్సములు నిర్వహించడం జరిగింది అని ప్రజలు అందరూ కూడా ప్రతి శుక్రవారం డ్రై డే పాటిస్తే దోమలు ఉత్పత్తి కాకుండా నివారించవచ్చు అని, మలేరియా, డెంగ్యూ, చికున్ గునియా, ఫైలేరియా, మెదడువాపు, మొదలగు దోమద్వారా వచ్చు జ్వరాలు నివారించవచ్చు అని సబ్ యూనిట్ అధికారి, టి. నరసింహా రెదడ్డి, ప్రజలకు తెలియచేసారు, ఈ కార్యక్రమం లోఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు,.

## విద్యార్థులకు నేల ఆరోగ్యంపై అవగాహన



**మహానంది, జులై 31 (నంది పత్రిక):-** భవిష్యత్ తరాలకు సారవంతమైన ఆరోగ్యకరమైన నేలను అందించటం మన అందరి బాధ్యత అని జిల్లా వనరుల కేంద్రం ఏ డిఏ సరళమ్మ,ఏవోలు చంద్రశేఖర్ రెడ్డి, హేమ సుందర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులకు నేల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం నేల ఆరోగ్యం , పోషక- ఆవశ్యకత, సమస్యాత్మక నేలలు - బాగు చేయుట, సమగ్ర సమతుల ఎరువుల యాజమాన్యం , జీవన ఎరువులు , ప్రకృతి అనుకూల వ్యవసాయ పద్ధతులు, నేల నీరు గాలి వంటి సహజ వనరులను సమతుల, మట్టి నమూనాల సేకరణ పై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్యాపిలి టీడీపీ నాయకుడు తొప్పెల శ్రీనివాసులుపై సస్పెన్షన్ ఎత్తివేత



**ప్యాపిలి, (నందిపత్రిక):** ప్యాపిలి మండలానికి చెందిన ప్రముఖ తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ తొప్పెల శ్రీనివాసులు పై గతంలో విధించిన సస్పెన్షన్ను పార్టీ అధిష్టానం ఎత్తివేసింది. ఈ మేరకు నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు, పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితా రెడ్డి ఒక అధికారిక ప్రకటన ద్వారా తెలియజేశారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధిష్టానం జారీ చేసిన ఆదేశాల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు. గతంలో చోటుచేసుకున్న పలు పరిణామాల వల్ల శ్రీనివాసులుపై సస్పెన్షన్ వేటు పడిందని, ప్రస్తుతం ఆ సస్పెన్షన్ను పూర్తిస్థాయిలో తొలగిస్తున్నట్లు వెల్లడించారు.

**కృతజ్ఞతలు తెలిపిన శ్రీనివాసులు** తనపై సస్పెన్షన్ ఎత్తివేతకు సహకరించిన డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మలకు తొప్పెల శ్రీనివాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, డోన్ నియోజకవర్గంలో పార్టీ విజయానికి నిరంతరం శ్రమిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

**మండల కార్యకర్తల హర్షం** పార్టీ అధిష్టానం తీసుకున్న ఈ నిర్ణయంతో తొప్పెల శ్రీనివాసులు తిరిగి తెదేపా కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొననున్నారు. సస్పెన్షన్ ఎత్తివేత వార్త తెలియగానే ప్యాపిలి మండల టీడీపీ శ్రేణులు, ఆయన మద్దతుదారులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## సూపర్వైజర్ విజయ లక్ష్మమ్మకు సన్మానం



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 31:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య పర్యవేక్షకులుగా పనిచేస్తున్న చీకటి విజయ లక్ష్మమ్మ పదవీ విరమణ చేసిన సందర్భంగా శుక్రవారం వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన ఒక సమావేశంలో వైద్యాధికారులు దినేష్ బాబు, హేమంత్ సమీరా, ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ, ఆరోగ్య కార్యకర్తలు ఎమ్ ఎల్ హెచ్ పీ లు, విజయ లక్ష్మమ్మను ఘనంగా సన్మానించి సత్కరించారు. 30 సంవత్సరాల పాటు ఆరో గ్య శాఖలో సుదీర్ఘం గా పనిచేసిన విజయ లక్ష్మమ్మ సేవలను వైద్య సిబ్బంది కొనియాడారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కారించాలి- ఏపీడబ్ల్యూజేఎఫ్

**బనగానపల్లె, జూలై 31నందిపత్రిక** జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ కార్యాలయం ముందు యూనియన్ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయ ఎఓ శ్రీనివాసులు కు వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కన్వీనర్ మద్దయ్య యాదవ్, అధ్యక్షులు గుండం సర్వేశ్వరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని అన్నారు. అదేవిదంగా మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, 60 సంవత్సరాలు దాటిన జర్నలిస్టులందరికీ పింఛన్ ఇవ్వాలని . జర్నలిస్టులను అసంఘటిత కార్మికులుగా గుర్తించి కార్మిక భీమాను వర్తింపజేయాలన్నారు.వర్కింగ్ జర్నలిస్ట్ సంక్షేమ నిధి ఏర్పాటు, జర్నలిస్టుల సంక్షేమ నిధి కమిటీ, జర్నలిస్టులపై దాడుల నివారణకు హైపవర్ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. మీడియా అకాడమిక్ గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ బనగానపల్లె నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు సూర్య రామ్మోహన్ రావు, ఉపాధ్యక్షులు ఆంధ్ర అక్షర రామచంద్రారెడ్డి, సూర్య నరసింహారెడ్డి, టీవీ9 జవహర్, ట్రెజరర్ అవుకు శ్రీనివాసులు, బనగానపల్లె మండల గౌరవ అధ్యక్షులు రఘురామిరెడ్డి, అధ్యక్షులు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి బాల చెన్నయ్య, ఉపాధ్యక్షులు నేను సైతం మధు, కార్యదర్శి సూర్య రాజేష్, సీనియర్ జర్నలిస్టు వెంకటేశ్వర్లు, జర్నలిస్టులు అవుకు జీవి సుబ్రహ్మణ్యం, రాజ్ న్యూస్ వేణుగోపాల్ రెడ్డి,నగేష్, సంజామల సూర్య నాగేంద్ర ,రఫీ, మనోహర్, హంస వాయిస్ రమణ గౌడ్, కుమారస్వామి,బాలయ్య, దస్తగిరి, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు నిబంధనలను కఠినతరం చేయాలి..!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

జిల్లా ఎస్పీ తోకలిసి జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ (డీఆర్ఎస్సీ) సమావేశంలో సమీక్ష కడప బ్యూరో చీఫ్, జూలై 31 నంది పత్రిక : జిల్లాలో రహదారి ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రమాదాలకు దారితీసే కారణాలను గుర్తించి వెంటనే శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్, కమిటీ చైర్మన్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ హాజరయ్యారు. జిల్లా రహదారి భద్రత కమిటీ (డీఆర్ఎస్సీ) సమావేశంలో అజెండాలోని రవాణా, పోలీసు, జాతీయ రహదారుల సంస్థ, ఆర్అండ్బీ, మున్సిపల్, వైద్య తదితర శాఖల అధికారులతో కలిసి రహదారి భద్రత, ప్రమాదాల నివారణ చర్యలు, జీరో ఫ్యాటాలిటీ జిల్లా కార్యక్రమం, జాతీయ రహదారులపై ఆక్రమణల తొలగింపు, పాఠశాలల పరిసరాల్లో భద్రతా చర్యలపై ఆయా శాఖల అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో 2025-26 సంవత్సర (జూలై 26 వరకు) కాలంలో రోడ్డు ప్రమాదాల గణాంకాలను కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 2026లో ఇప్పటివరకు మొత్తం 480 ప్రమాదాలు సంభవించగా, 241 మంది ప్రాణాలు కోల్పోయారని సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల మధ్య అత్యధిక ప్రమాదాలు నమోదవుతున్న నేపథ్యంలో ఆ సమయంలో ప్రత్యేక నిఘా, ట్రాఫిక్ అమలు చర్యలు మరింత కట్టుదిట్టం చేయాలని సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం, అతివేగం, హిట్ అండ్ రన్ ఘటనలు, పాదచారుల ప్రమాదాలు వంటి కారణాలతో ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని సమీక్షలో వెల్లడైంది. హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగంపై విస్తృత అవగాహన కల్పించడంతో పాటు ట్రాఫిక్ నిబంధనల అమలులో ఎలాంటి రాజీ ఉండరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. జీరో ఫాటాలిటీ జిల్లా కార్యక్రమం పురోగతిపై సమీక్షిస్తూ, పోలీసు, రవాణా, రోడ్లు-భవనాలు, ఎన్హెచ్ఏఐ తదితర శాఖలు సమన్వయంతో ప్రమాద ప్రాంతాల్లో తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తక్కువ వ్యయంతో అధిక ఫలితాలు ఇచ్చే చర్యలను వెంటనే అమలు చేయడంతో పాటు దీర్ఘకాలిక మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేయాలని సూచించారు. జాతీయ రహదారులపై ఆక్రమణల తొలగింపు, ప్రమాదకర ప్రాంతాల్లో భద్రతా చర్యల అమలుపై కూడా కలెక్టర్ సమీక్షించారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా జాతీయ రహదారులపై ఆక్రమణలను పూర్తిగా తొలగించి, రహదారి భద్రతా ఆడిట్లను వేగవంతం చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. జిల్లాలో గుర్తించిన 92 ప్రమాదకర ప్రాంతాల్లో అవసరమైన హెచ్చరిక బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, సోలార్ బ్లింకర్లు, ఇతర భద్రతా మౌలిక వసతుల ఏర్పాటును నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పనుల పురోగతిపై శాఖల వారీగా ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ వంటి తీవ్రమైన ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అవసరమైన చోట డ్రైవింగ్ లైసెన్సుల సస్పెన్షన్‌తో పాటు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జూలై నెలలో నిబంధనలు అతిక్రమించిన 26 మంది డ్రైవింగ్ లైసెన్సులను ఆరు నెలల పాటు సస్పెండ్ చేసినట్లు సమావేశంలో వెల్లడించారు. పాఠశాలల పరిసర ప్రాంతాల్లో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. విద్యాశాఖ, పోలీసు, రవాణా, ఇంజినీరింగ్ శాఖలు సంయుక్తంగా ప్రతి పాఠశాల పరిసరాల్లో అవసరమైన ట్రాఫిక్ నియంత్రణ, హెచ్చరిక బోర్డులు, భద్రతా



మౌలిక వసతులు కల్పించి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ.. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ సూచించారు. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ, సాయంత్రం వేళల్లో ప్రత్యేక నిఘా, ట్రాఫిక్ నిబంధనల కఠిన అమలు, మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే ప్రమాద ప్రాంతాల్లో పోలీసు, రవాణా, రోడ్లు-భవనాల శాఖలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి, హెచ్చరిక బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, సోలార్ బ్లింకర్లు, ఇతర భద్రతా మౌలిక వసతులను అత్యవసరంగా ఏర్పాటు చేయాలని, ప్రజల్లో రహదారి భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ వీర్రాజు, కేఎంసి కమిషనర్ భవానీ ప్రసాద్, డిఎంహెచ్ఓ డా. యుగంధర్, డిసిహెచ్ఎస్ డా. హిమదేవి, డిపివో రామచంద్ర, ఆర్ అండ్ బి శాఖ ఎస్.ఈ. చంద్రశేఖర్, ఆర్టీసీ ఆర్ఎం రమేష్, కమిటీ సభ్యులైన విద్యుత్ శాఖల ఎస్.ఈ.లు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులు, ట్రాఫిక్, పోలీసు, రవాణా శాఖ అధికారులు, రోడ్ సేఫ్టీ డి.ఎస్.పి, ఐరాడ్ జిల్లా కోఆర్డినేటర్, రోడ్డు భద్రత ఎన్.జి.ఓ.ల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# స్కీం వర్కర్లకు రూ.26,000 కనీస వేతనం అమలు చేయాలి

## సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా

## భారీగా పోలీసులు మహరింపు

## స్కీం వర్కర్లకు నెలకు రూ.26,000



**నంద్యాల ప్రతినిధి. జూలై 31 . (నంది పత్రిక ):**కనీస వేతనం, ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్, సమగ్ర సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ, ఆశా, ఇందిరా క్రాంతి పథకం వీవోఏలు, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు నూనెపల్లి ఓవర్ బ్రిడ్జ్ నుండి భారీ ర్యాలీగా జిల్లా కలెక్టరేట్‌కు చేరుకుని ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు పెద్ద ఎత్తున పోలీసు యంత్రాంగాన్ని మొహరించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏపీ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం నిర్మలమ్మ అధ్యక్షత వహించగా ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి.రమణకుమారి సిఐటియు జిల్లా అధ్యక్షులు వి ఏసురత్నం అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి సేబారాణి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి నాగమణి విఓఏ సంఘం రాష్ట్ర కోశాధికారి ఏ తిరుపతయ్య, మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ జిల్లా నాయకులు ఈశ్వరమ్మ లు ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఏ రాజశేఖర్ లు మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న స్కీం వర్కర్లకు ఆయా పథకాలు వర్తింప చేయకపోవడం అన్యాయం స్కీం వర్కర్లను ఇప్పటికీ కార్మికులుగా గుర్తించకపోవడం అన్యాయమన్నారు. ప్రభుత్వం వారి సేవలను వినియోగించుకుంటున్నప్పటికీ కనీస వేతనం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. గత ప్రభుత్వం స్కీం వర్కర్ల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మా కూటమి ప్రభుత్వ అధికారంలోకి వస్తే స్కీం వర్కర్లందర్నీ కార్మికులకు గుర్తిస్తామని వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలైనా పట్టిపట్టనట్టు వ్యవహరిస్తుంది ఇంతటితో ఆగక కొంతమంది కార్మికులను ఉద్యోగం నుండి తొలగించి తమ కనుకూలమైన అనునాయులను ఉద్యోగం లెక్కించుకోవడం కోసం ప్రయత్నిస్తూ మరోవైపు కార్మికులను చీలిక తీసుకువచ్చి డిమాండ్లను వెనక్కు నెట్టే పద్ధతుల్లో ప్రయత్నిస్తుందని ఆందోళన చేస్తున్నటువంటి కార్మికుల యొక్క ఫొటోస్ వీడియోస్ ను రికార్డ్ చేసి ఆందోళనకారుల యొక్క వ్యక్తిగత వివరాలను సేకరిస్తూ భయాందోళనకు గురి చేసే పద్ధతులు వ్యవహరిస్తున్నది. గత ప్రభుత్వం నియంతృత్వ పోకడలనే ఈ ప్రభుత్వం కూడా కొనసాగిస్తుందని గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా అదే గదే ఉంటుందని ఇక భవిష్యత్తులో ఎప్పుడు చంద్రబాబు పార్టీ అధికారంలోకి రాదని హెచ్చరించారు పొద్దున లేస్తే అమరావతి అభివృద్ధి డేటా సెంటర్ గూగుల్ సెంటర్ గురించి మాట్లాడడం పారిస్సాగ్రతలకు అభివృద్ధి కోసం పనులు చేయడం తప్పితే ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలందరికీ ప్రత్యక్షంగా పరోక్షంగా సేవలు అందిస్తున్నటువంటి కార్మికుల పట్ల ఇంత నిర్లక్ష్యం సరైనది కాదని ఇక స్కీం వర్కర్ల యొక్క సహనాన్ని పరీక్షించవద్దని కోరారు. అంగన్‌వాడీ ఉద్యోగులు చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు సేవలు అందిస్తూ ఐసీడీఎస్‌ను విజయవంతంగా అమలు చేస్తున్నప్పటికీ వేతనాలు పెంచకపోవడం, పెన్షన్, పీఎఫ్, ఈఎస్ఐ సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించకపోవడం, హెల్పర్ల ప్రమోషన్లలో అన్యాయం, నవచేతన యాప్ ద్వారా పనిభారం పెంచడం, పెండింగ్ టీఏ బిల్లులు చెల్లించకపోవడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆశా, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు 20 ఏళ్లుగా మాతాశిశు సంరక్షణ, ప్రజారోగ్య సేవల్లో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ కనీస వేతనం లేకుండా, పర్మినెంట్ హోదా లేకుండా, అన్ని రకాల సెలవులు లేకుండా పనిచేయాల్సి వస్తోందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి, రూ.26,000 కనీస వేతనం, పర్మినెంట్ ఉద్యోగం, అన్ని రకాల చెల్లింపు సెలవులు, పనిభారం తగ్గింపు, ఖాళీ పోస్టుల భర్తీ, జనాభాకు అనుగుణంగా ఆశాల సంఖ్య పెంపు, ఏఎన్ఎంజీఎన్ఎం శిక్షణ పొందిన ఆశాలకు ప్రాధాన్యత, టీఏడీఏ, గ్రాట్యుటీ, ఇన్సూరెన్స్, అవసరమైన పని పరికరాలు కల్పించాలని కోరారు. ఇందిరా క్రాంతి పథకం (×ఖూ) వీవోఏలు మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతం కోసం నిరంతరం పనిచేస్తున్నప్పటికీ కనీస వేతనం, ఉద్యోగ భద్రత లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి రూ.26,000 కనీస వేతనం చెల్లించాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, ప్రమోషన్ అవకాశాలు కల్పించాలని, స్త్రీనిధి ఇన్సెంటివ్‌లు, వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని, పనిభారం తగ్గించాలని, సిమ్ కార్డులు, రీచార్జ్ సౌకర్యం కల్పించాలని, 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వీవోఏలకు నిలిపివేసిన వేతనాలు చెల్లించాలని, రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ అమలు చేయాలని, అక్రమ తొలగింపులు, రాజకీయ వేధింపులు, ఆన్‌లైన్ టార్గెట్ల పేరుతో జరుగుతున్న వేధింపులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులు పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నప్పటికీ అతి తక్కువ గౌరవ వేతనంతో జీవనం సాగిస్తున్నారని, వారికి కూడా రూ.26,000 కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్, ప్రమాద బీమా, చెల్లింపు సెలవులు, వంటగ్యాస్, వంట సామగ్రి, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే ఎం డి గౌస్, టి మద్దులు, పి శివరాం జిల్లా కార్యదర్శి లు పి వెంకట లింగం, వి బాల వెంకట్, దర్శనం లక్ష్మణ్,రామ్ నాయక్ సిఐటియు జిల్లా నాయకులు డి రత్నమయ్య కే భాస్కర్ శంకరయ్య డి నిర్మలమ్మ టి సునీత నాగరాణి హరిత వివిధ మండలాల నాయకులు మాట్లాడుతూ శాఖల్లో వెట్టిచాకిరి చేయిస్తూ రోజు రోజుకి పని భారం పెంచుతుంది అంటే కార్మికుల డిమాండ్లు కోరికల గురించి ఈ ప్రభుత్వానికి ఏమాత్రం పట్టడం లేదనిపిస్తుంది పని భారం తగ్గించాలి వేతనాలు పెంచాలని ఒకవైపు మాట్లాడుతుంటే పని భారాన్ని పెంచుతూ హేళన చేస్తున్నట్టుగా ప్రభుత్వ తీరు ఉందని వాపోయారు స్కీం వర్కర్ల అందరూ ప్రజలందరి ఆరోగ్యము సంక్షేమము గురించి పనిచేయాలని ప్రభుత్వం చెబుతోంది కానీ స్కీము వర్కర్లు ఆరోగ్యంగా లేకుండా ఇతరుల ఆరోగ్యం సంక్షేమం గురించి ఏం మాట్లాడతారు స్కీం వర్కర్ లో కూడా సంక్షేమము ఆరోగ్యం కావాలి అంటే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అందరికీ కనీస వేతనం 26,000 ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిది ప్రొఫెసర్ డాక్టర్ ఆక్రాయుడ చెప్పిన ప్రకారం ఒక కుటుంబంలో నలుగురు సభ్యులు ఉంటే వారి కనీస వేతనం 26 వేల రూపాయలు ఉండాలి ఒకవైపు రెగ్యులర్ ఉద్యోగులు లక్షల రూపాయలు జీతాలు ఇస్తూ ఆ రెగ్యులర్ ఉద్యోగుల యొక్క బేసిక్ సమానమైనటువంటి పని చేస్తున్నటువంటి కార్మికులకు ఎందుకు కనీస వేతనం ఇవ్వడానికి చేతులు రావట్లేదు ప్రభుత్వం ఇలానే ముందుగా వ్యవహరిస్తే గత పాలకులను మిమ్మల్ని ఒకే వర్గంగా గుర్తించాల్సి వస్తుందని హెచ్చరించారు ఇక ప్రభుత్వం ఈ పది రోజుల్లో స్పందించకపోతే ముఖ్యమంత్రి వద్దకే స్కీం వర్కర్లందరూ చలోగా రావాల్సి వస్తుందని ఆ సందర్భంగా ఏర్పడే సమస్యలన్నిటికీ కూటమి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. అనంతరం జిల్లా అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సరస్వతమ్మ రేణుక శివమ్మ,ప్రమీలమ్మ, శంకరయ్య వివిధ స్కీం వర్కర్ల సంఘాల నాయకులు వరాలమ్మ,నజరునిసా , నాగలక్ష్మి వెంకటలక్ష్మి వందలాది మంది స్కీం వర్కర్లు పాల్గొన్నారు.

# “రూ.65 కోట్లతో 45 వేల మంది నంద్యాల విద్యార్థులకు ‘తల్లికి వందనం’

## నంద్యాల విద్యార్థుల భవిష్యత్తుకు చంద్రన్న ప్రభుత్వ భరోసాలి“ ఎన్ .ఎం.డి.ఫిరోజ్

**నంద్యాల సిటీ బ్యూరో జులై 31 ( నంది పత్రిక )**

నంద్యాల పట్టణంలోని 33, 41వ వార్డులతో పాటు నంద్యాల మండలంలోని కానాల గ్రామంలో “ఇంటింటికి తెలుగుదేశం” కార్యక్రమాన్ని టిడిపి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, సాధ్యమైన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారు ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ, “ఇంటింటికి తెలుగుదేశం” కార్యక్రమం ద్వారా ప్రజలను నేరుగా కలుసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను సమర్థవంతంగా అమలు చేస్తోందని అన్నారు “తల్లికి వందనం” పథకం ద్వారా పేద కుటుంబాల్లో విద్యకు మరింత భరోసా ఏర్పడిందని, కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉన్నా అర్హత మేరకు ఆర్థిక సహాయం అందించడం కూటమి ప్రభుత్వ గొప్ప విజయమని పేర్కొన్నారు. గతంలో నంద్యాల ప్రజలు ఎదుర్కొన్న అనేక సమస్యలు ప్రస్తుతం ఒక్కొక్కటిగా పరిష్కారమవుతున్నాయని, ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిపై ప్రతి కుటుంబంలో నమ్మకం పెరుగుతోందని అన్నారు. నంద్యాల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న రాష్ట్ర మంత్రి ఫరూక్ కు ప్రజలు అందిస్తున్న మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ అడ్వకేట్ రామ చంద్రరావు , మార్కెట్ యార్డు చైర్మెన్ గుంటుపల్లి హరిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు బోయ రామకృష్ణ,క్లస్టర్ ఇంచార్జ్ గోవిందా నాయుడు,టీడీపీ నాయకులు జోసెఫ్, కృపాకర్పి పిట్టల హనీఫ్,పిట్టల మాదర్ సా, దివాకర్, జార్జ్, శరత్, తిరుపాల్, మద్దిలేట్టి, ఖాజా, మున్నా, బేగ్ టిడిపి నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మహానంది క్షేత్రంలో రెండో రోజు ఘనంగా వరుణ యాగం



**మహానంది జూలై 31 (నంది పత్రిక):-** ఎల్‌నినో ప్రభావాన్ని అధిగమించాలని, వర్షాలు సకాలంలో కురవాలని మహానంది క్షేత్రంలో వరుణ యాగాన్ని ప్రారంభించారు. 3 రోజులపాటు నిర్వహించే యాగంలో భాగంగా 2వ రోజు శుక్రవారం ఆలయ ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పూజలు చేశారు. ఆలయ వేద పండితులు,అర్చకులు పర్జన్య కలశార్చనలు, మహాన్యాస రుద్రాభిషేకం, రుద్రహోమం, వరుణానువాక హోమాలు నిర్వహించారు. సాయంత్రం రుద్రగుండం కోనేరులో వరుణ పూజ,పర్జన్య సూక్త జపాలు జరిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సాగు భూమిలో బోరు వేసే రైతులు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి .



**రుద్రవరం ప్రతినిధి జులై 31 (నంది పత్రిక):** సాగు భూములలో బోర్లు వేసే రైతులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని తహాశీల్దార్ నాగవీణ తెలిపారు. స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వలన సాధారణ వర్షపాతం కంటే తక్కువగా వర్షపాతం నమోదయ్యే అవకాశం నెలకొంటుందని దీంతో భూగర్భ జలాలు తగ్గిపోయే పరిస్థితి ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. రైతులు ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా బోర్లు వేయడం ద్వారా సాగునీటి కొరకు రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చే అవకాశం నెలకొంటుంది అన్నారు. త్రాగునీటి వసతులు ఉన్న ప్రాంతాలలో 500 అడుగుల దూరంలో బోరు వేసుకోవాలని అలాగే సాధారణంగా బోరుకు బోరుకు మధ్య 250 అడుగులు దూరం ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులలో అనుమతుల్లేకుండా ఇష్టానుసారంగా రైతులు బోర్లు వేసినట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులలో ప్రభుత్వ ఆదేశాలను అధికారుల సూచనల మేరకు రైతులు ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని తహాశీల్దార్ సూచించారు.

# ప్రింట్ ,మీడియా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తాసిల్దార్ నాగ వీణ కు వినతి పత్రం.



**రుద్రవరం ప్రతినిధి జులై 31 (నంది పత్రిక):** ప్రింట్ మీడియాఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రుద్రవరం తాసిల్దార్ నాగ వీణ కు జర్నలిస్టులు శుక్రవారంవినతి పత్రం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర యూనియన్ పిలుపుమేరకు రుద్రవరం మండలం ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ ప్రభుత్వము స్పందించి ఇంటి స్థలాలు, బీమా పథకం , పెన్షన్, ఏసీ బస్సుల్లో ప్రయాణం, అవార్డులు, తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు జిసి నాగయ్య, గంటా జాన్, బైరి మోహన్, లక్కమల్ల మద్దిలేటి, పలుకూరి ఇమాన్యుయల్, యాట ఆంజనేయులు, షేక్ షాషావలి , చిన్న నరసింహ,కాటం కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# మెట్లపై నుంచి పడి వ్యక్తి మృతి.



**రుద్రవరం ప్రతినిధి జులై 31 (నంది పత్రిక):** మండలంలోని చిత్రేని పల్లె గ్రామానికి చెందిన నాగరాజు (32) అనే వ్యక్తి మెట్లపై నుంచి పడి మృతి చెందినట్లు ఎస్సై జయప్ప తెలిపారు. ఆయన వివరాల మేరకు నాగరాజు ఇంటిపై ఉన్న గదిలోకి మెట్లు ఎక్కి వెళ్తుండగా ప్రమాదవశాత్తు కింద పడి తీవ్రంగా గాయపడ్డారన్నారు. ఇది గమనించి వెంటనే కుటుంబ సభ్యులు అతన్ని వెంటనే చికిత్స నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా అక్కడ కోలుకోలేక మృతి చెందాడన్నారు. మృతునికి భార్య విలేఖ, కుమార్తె ఉన్నారన్నారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# ఆగస్ట్ 15 వరకు ఫసల్ భీమా గడువు పెంపుతో రైతన్నలకు ఊరట.



**బేతంచెర్ల జులై 31( నందిపత్రిక ).** ఆగస్టు 15 వరకు ఫసల్ బీమా గడువు పొడిగింపురైతులకు ఊరటనిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రధాన్ మంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై) కింద పంటల బీమా నమోదు గడువును ఆగస్టు 15 వరకు పొడిగించింది. ఎల్ నినో ప్రభావంతో ఖరీఫ్ సీజన్‌లో ఇంకా పలుచోట్ల వర్షాలు ఆలస్యంగా కురవడం, సాగు పనులు కొనసాగుతున్న నేపథ్యంలో రైతుల అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. గడువు పొడిగింపుతో ఇప్పటివరకు బీమా నమోదు చేసుకోని రైతులు తమ పంటలకు బీమా రక్షణ పొందే అవకాశం కలిగింది. రైతులు సమీప బ్యాంకులు, వ్యవసాయ శాఖ కార్యాలయాలు, కామన్ సర్వీస్ సెంటర్లు (సీఎస్‌సీలు) అధికారిక పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవచ్చు నని బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు, అధిక వర్షాలు, కరువు, తుఫాన్లు తదితర కారణాలతో పంట నష్టపోయిన సందర్భాల్లో అర్హత గల రైతులకు పరిహారం అందించేందుకు ఫసల్ బీమా పథకం ఉపయోగపడుతుందని అధికారులు పేర్కొన్నారు. గడువు ముగిసేలోపు రైతులు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరుతున్నారు.

## జమ్ముకశ్మీర్‌లో వలస కార్మికులపై ఉగ్రవాదుల దాడి.. ఒకరు బలి

జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి ఘాతుకానికి ఒడిగట్టారు. వలస కార్మికులే లక్ష్యంగా జరిపిన కాల్పుల్లో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. దక్షిణ కశ్మీర్‌లోని కుల్గాం జిల్లా కెల్లం గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం, ఒక ఇటుక బట్టీలో పనిచేస్తున్న ఇద్దరు వలస కార్మికులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ దాడిలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన దీపక్ అనే కార్మికుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, ఉత్తరప్రదేశ్‌కు చెందిన భూపేందర్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# 'వన్ మంత్ - ఫోర్ విజిట్'తో ప్రజా సమస్యల పరిష్కారానికి వేగం



## ప్రతి అర్జీకి నాణ్యమైన పరిష్కారం చూపాలి - జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను గడువులోగా పరిష్కరించండి సున్నిపెంటలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికకు విశేష స్పందన

**నంద్యాల జిల్లా, శ్రీశైలం జూలై 31:-(నంది పత్రిక)** ప్రజల నుంచి అందిన ప్రతి వినతిని సానుకూల దృక్పథంతో పరిశీలించి, క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి నిర్ణీత గడువులోగా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. 'వన్ మంత్ - ఫోర్ విజిట్' కార్యక్రమంలో భాగంగా శ్రీశైలం నియోజకవర్గంలోని సున్నిపెంట రెడ్డివారి కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్‌లు, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డితో కలిసి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. అందిన ప్రతి అర్జీని స్వయంగా పరిశీలిస్తూ సంబంధిత శాఖల అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడం, వారి సమస్యలను నేరుగా తెలుసుకొని వేగవంతంగా పరిష్కరించడమే 'వన్ మంత్ - ఫోర్ విజిట్' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఇప్పటికే శ్రీశైలం నియోజకవర్గంలో ఆత్మకూరు, మహానంది, వెలుగోడు మండలాలలో 900కు పైగా అర్జీలు స్వీకరించామని, వాటిలో అత్యధికంగా రెవెన్యూ, సంక్షేమం తదితర శాఖలకు సంబంధించిన సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి అర్జీపై అధికారులు బాధ్యతాయుతంగా స్పందించాలని, అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్య వాస్తవ పరిస్థితిని తెలుసుకున్న అనంతరమే నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. సమస్య పరిష్కారమైన వెంటనే సంబంధిత ఉత్తర్వులు లేదా చర్యల ప్రతిని అర్జీదారునికి అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో స్వీకరించిన అన్ని వినతులను కలెక్టరేట్ బృందం డిజిటలైజ్ చేసి వెంటనే సంబంధిత శాఖలకు పంపించి నిరంతర పర్యవేక్షణ చేపడుతుందని తెలిపారు. సున్నిపెంట ప్రాంతంలో అధికంగా ఇళ్ల స్థలాలు, గృహాలు, పెన్షన్లు, విద్యుత్, తాగునీరు, రోడ్లు, డ్రెయినేజీ, ప్రాథమిక వసతులకు సంబంధించిన సమస్యలు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఇళ్ల స్థలాల కోసం వచ్చిన దరఖాస్తులను అర్హతల మేరకు పరిశీలించి, స్థలం మాత్రమే కోరిన వారి వివరాలను వేరుగా నమోదు చేయాలని, ఇల్లు మరియు స్థలం రెండూ అవసరమైన వారి ప్రతిపాదనలను ఆర్డీఓకు పంపించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సున్నిపెంటలో కొన్ని ప్రాంతాల్లో మూడు నుంచి నాలుగు ఇళ్లకు ఒకే విద్యుత్ మీటర్ ఉండటం వల్ల పేద కుటుంబాలు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు కోల్పోతున్నాయని వచ్చిన ఫిర్యాదులను ప్రస్తావిస్తూ, గతంలో కేటాయించిన గృహాల జాబితాను పరిశీలించి ప్రతి ఇంటికి ప్రత్యేక విద్యుత్ మీటర్, విద్యుత్ కనెక్షన్ కల్పించేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెస్ట్రన్ కాలనీతో పాటు ఇతర కాలనీల్లో వీధి దీపాలు, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల కొరత ఉందని ప్రజలు తెలియజేశారని, సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అడవి మృగాల సంచారం దృష్ట్యా వీధి దీపాల ఏర్పాటు అత్యవసరమని పేర్కొంటూ, విద్యుత్ శాఖ, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో అంచనాలు సిద్ధం చేసి పనులు చేపట్టాలని ఆదేశించారు. సున్నిపెంట తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం రూ.15 కోట్ల వరకు నిధులు మంజూరు చేసిందని, టెండర్ల ప్రక్రియను వేగవంతం చేసి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. భవిష్యత్తులో తాగునీటి సమస్య తలెత్తకుండా పైప్‌లైన్లు, మోటార్లు, ప్రత్యామ్నాయ నీటి వనరులను సమగ్ర ప్రణాళికతో అభివృద్ధి చేయాలని ఆదేశించారు. రోడ్లు ఉన్న ప్రాంతాల్లో డ్రెయినేజీ సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రత్యామ్నాయ కార్యాచరణ రూపొందించి డ్రెయినేజీ నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న ఉద్యోగ మేళాల ద్వారా ఇప్పటికే అనేక మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించామని, త్వరలో సున్నిపెంట ప్రాంత యువతకు ఉపయోగపడేలా మరో భారీ ఉద్యోగ మేళా నిర్వహించి సుమారు 500 మందికి ఉపాధి అవకాశాలు కల్పించేలా కార్యాచరణ రూపొందించాలని స్కిల్ డెవలప్మెంట్ అధికారిని ఆదేశించారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజా సమస్యలను



మండల స్థాయిలోనే స్వీకరించి నెల రోజుల్లో పరిష్కరించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో జిల్లా కేంద్రానికే పరిమితమైన ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాలను ఇప్పుడు ప్రజలకు మరింత చేరువ చేసేందుకు మండల స్థాయికి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. సున్నిపెంట ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే సుమారు రూ.14 కోట్లతో సిమెంట్ రోడ్ల పనులు పూర్తయ్యాయని, సీఎస్ఆర్ నిధులతో రూ.95 లక్షల వ్యయంతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం గతంలో రూ.6 కోట్లు, ప్రస్తుతం జల్ జీవన్ మిషన్ కింద మరో రూ.9.11 కోట్లు మంజూరు కావడంతో మొత్తం రూ.15 కోట్లకు పైగా నిధులు కేటాయించబడినట్లు వెల్లడించారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో రోడ్లు, మౌలిక వసతుల అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా వినతులు**

1) శ్రీశైలం మండలం సున్నిపెంటకు చెందిన బండె సారమ్మ తనకు ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఒంటరి మహిళ పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. 2) శ్రీశైలం మండలం సున్నిపెంటలోని శ్రీశైలం కాలనీ నివాసితులు తమ కాలనీలో గత అనేక సంవత్సరాలుగా తీవ్ర తాగునీటి సమస్య నెలకొని ఉందని, దీంతో సొంత ఖర్చుతో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని తెప్పించుకోవాల్సి వస్తోందని, దీనివల్ల ఆర్థిక భారం పెరగడంతో పాటు నీటి కొరత కారణంగా చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అందువల్ల కాలనీకి శాశ్వత పరిష్కారంగా రెగ్యులర్ పైప్‌లైన్ కనెక్షన్ ఏర్పాటు చేసి తాగునీటి సరఫరా కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. 3) శ్రీశైలం మండలం సున్నిపెంట బండ్లబజార్‌కు చెందిన పి. శివప్రసాద్ తమ కాలనీలో విద్యుత్ స్తంభాలు లేకపోవడం వల్ల రాత్రి వేళల్లో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, అలాగే అడవి మృగాల సంచారం కారణంగా ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. కావున కాలనీలో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

# అరాచకానికి కేరాఫ్ అడ్రస్ గా మారిన వైసిపి గొడ్డలి పార్టీ.

### మహిళల పట్ల అగౌరవంగా నడుచుకుంటే విడిచి పెట్టే ప్రసక్తే లేదు.

### ఏపీ స్టేట్ కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప.



**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాను రాను వైసీపీ గొడ్డలి పార్టీ నాయకులు అరాచకాలుకు అడ్రస్ గా మారినారు, పది రోజుల కింద జరిగిన ఒక యాక్సిడెంట్ లో వైసిపి మాజీ మంత్రి శిరిడి అప్పలరాజు కుమారుడు బైకుతో ఒక సామాన్య గొర్రెల కాపరదారుడు దానయ్య యాదవుని బైక్ తో గుద్ది చంపినాడు, ఈ కేసులో తమకుమారుడు బదులుగా వేరే యువకుడి పేరు చేర్చి ఎఫ్ ఐ ఆర్ బుక్ చేసినారు, కేసు మార్చడంలో వైసిపి గొడ్డలి పార్టీ నాయకులకు అలవాటుగా మారిపోయింది, ఇది మంచి పద్ధతి కాదు అంతేకాకుండా వైసిపి గొడ్డలి పార్టీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి చనిపోయిన గొర్రెల కాపరి కుటుంబాన్నీ పరామర్శకుండా తప్పుడు కేసుల్లో అరెస్ట్ అయిన అప్పలరాజును కార్యకర్తలతో పరామర్శించడానికి జైలుకు వెళ్ళినారు అక్కడ ఉన్న పోలీస్ అధికారులు ప్రొటెక్షన్ ఇస్తుండగా ఒక లేడీ ఎస్పైని దూసుకుంటూ పోవడం సోషల్ మీడియాలో వైరల్ అయింది, మీ నాయకుడికి ఆడవాళ్ళ మీద కొంచమైన కనికరం లేదు మహిళల పట్ల గౌరవం ఉండుంటే తల్లిని చెల్లిని మెడ పెట్టి బయటికి పంపించే వారే కాదు, మహిళలన్న మహిళ అధికారులు అన్న ఈ గొడ్డలి పార్టీ నాయకులకు పడదు అందుకే ఇలా ప్రవర్తిస్తున్నారు, కానీ ఇక్కడ ఉండేది సిబిఎన్ మహిళల పట్ల అగౌరవంగా నడుచుకుంటే చట్టపరంగా శిక్ష విధించడంలో వెనక్కి జరిగే ప్రసక్తే లేదు ఈ వైసీపీ గుడ్డలు పార్టీ నాయకుడు రాష్ట్ర అభివృద్ధి కోసం సంక్షేమం కోసం ప్రజలకు మేలుకోరే విషయంలో బయటికి రాడు తమ పార్టీ నాయకులు మర్డర్ చేస్తే వాళ్లని పరామర్శించడానికి మాత్రం బెంగళూరు ప్యాలెస్ నుంచి బయటికి వచ్చి అరాచకంగా ప్రవర్తించడం వాళ్ల వృత్తిగా చేసుకున్నారు, ఎవరితో అన్న పెట్టుకోవచ్చు కానీ రైతులతో ప్రజలతో ఎప్పుడు తప్పుగా అహంకారంతో నడుచుకుంటే మాత్రం ప్రజలకు ఎలా తొక్కలా బాగా తెలుసు 151 సీట్ నుంచి 11 సీటు దాకా వచ్చినారంటే మీ అహంకారం ఏంటో మీ అరాచకాలు ఏంటో ప్రజలకు బాగా తెలుసు రాబోయే కాలంలో గుర్తింపు లేకుండా పోతారు అని వైసిపి గుడ్డలు పార్టీ నాయకులకు హెచ్చరించారు.

# ఇంటింటా తెలుగుదేశం.

### పట్టణంలోని ఏడో వార్డులో ఇంటింటా ప్రచార కార్యక్రమం.

### కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు.



**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** ముఖ్యమంత్ర నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఆదోని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 45 రోజుల "ఇంటింటా తెలుగుదేశం" కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆదోని పట్టణంలోని 7వ వార్డులోని కునిమహల్ ప్రాంతంలో ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో ఆత్మీయంగా మమేకమై వారి సమస్యలు, సూచనలు తెలుసుకున్నారు. అలాగే కూటమి ప్రభుత్వం గత రెండు సంవత్సరాల్లో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రతి కుటుంబానికి "ఇంటింటా తెలుగుదేశం" కరపత్రాలను అందజేస్తూ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి ప్రతి ఇంటికి చేరేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రంగన్న, జిందే శంకర్, పట్టణ అధ్యక్షులు తిమ్మప్ప ఈ కార్యక్రమంలో పాల్గొన్న వార్డు నాయకులు సదుల్లా, జాఫర్, రియాజ్, చాంద్ భాషా, అసిఫ్, ఎస్ చాంద్, మహ్మద్ అలీ, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, వార్డు ఇన్‌చార్జులు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కారించాలి.ఏపీడబ్ల్యూజేఎఫ్.




**బేతంచెర్ల జులై 31( నందిపత్రిక )** జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు వేణుగోపాల్,నాగమధు, వెంకటేశ్వరగౌడ్,మద్దిలేటి,మదన్ భూపాల్ నాయుడు,సుబ్బయ్య,దస్తగిరి డిమాండ్ చేశారు. శుక్రవారం బేతంచెర్ల పట్టణంలోనిమండల తహశీల్దార్ కార్యాలయం ముందు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ తహశీల్దార్ వినతిపత్రాన్ని అందచేశారు. వారు మాట్లాడుతూ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు,పక్కాగృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టాన్ని ఏర్పాటు చేయాలన్నారు.మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, 60 సంవత్సరాలు దాటిన జర్నలిస్టులందరికీ పింఛన్ ఇవ్వాలన్నారు.జర్నలిస్టులను అసంఘటిత కార్మికులుగా గుర్తించి, కార్మిక భీమాను వర్తింపజేయాలన్నారు.వర్కింగ్ జర్నలిస్ట్ సంక్షేమ నిధి ఏర్పాటు, జర్నలిస్టుల సంక్షేమ నిధి కమిటీ, జర్నలిస్టులపై దాడుల నివారణకు హైపవర్ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. మీడియా అకాడమిక్ గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

### ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో తాహసిల్దారుకు జర్నలిస్టుల వినతిపత్రం

**ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 31 నంది పత్రిక** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆళ్లగడ్డ తాలూకా అధ్యక్షులు కరణం శ్రీనివాసరావు, రాష్ట్ర సభ్యులు ముల్లా నిజాముద్దీన్, కోశాధికారి నాగరాజు అన్నారు. జర్నలిస్టుల డిమాండ్స్ డే ను పురస్కరించుకొని ఆళ్లగడ్డ ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం జర్నలిస్టులు తాహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తాసిల్దార్ జ్యోతి రత్న కుమారికి వినతిపత్రం సమర్పించారు. ఈ నిరసన కార్యక్రమానికి ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి సిహెచ్ బ్రహ్మం, ఆంధ్ర ప్రదేశ్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓబులం ప్రసాద్ లు పాల్గొని మద్దతు తెలిపారు. అనంతరం జర్నలిస్టు సంఘాల నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులు అందరికీ ఇంటి స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేయాలన్నారు. 60 సంవత్సరాలు దాటిన జర్నలిస్టులందరికీ పెన్షన్ ఇవ్వాలన్నారు. జర్నలిస్టులను అసంఘటిత కార్మికులుగా గుర్తించి కార్మిక బీమాను వర్తింపజేయాలన్నారు. జర్నలిస్టులపై దాడుల నివారణకు హై పవర్ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. గతంలో మాదిరిగా రైల్వే ఆ పాసులను కూడా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఇస్మాయిల్ బేగ్, మహమ్మద్ హుస్సేన్, అక్షింతల శ్రీనివాసులు, టీవీఎస్ వి ప్రసాద్, డిడి భాష, ఏబీఎన్ సురేష్, వల్లంకొండు సాయి సుదర్శన్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



# రైల్వే మౌలిక సదుపాయాలు మరియు రైలు సర్వీసుల మెరుగుదలచేయాలి



**నంద్యాల ప్రతినిధి. జూలై 31 . (నంది పత్రిక ):**నంద్యాల జిల్లా మరియు పరిసర ప్రాంతాల ప్రజల తరపున సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లాలో నెలకొన్న రైల్వే సమస్యలపై నూతనంగా వచ్చిన విశాఖపట్నం డివిజన్ పరిధి జనరల్ మేనేజర్ సందీప్ మాదుర్ కి డిమాండ్లు కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది.వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్. సహాయ కార్యదర్శి లక్ష్మీదేవి.ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు డి శ్రీనివాసులు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్.మహిళా సమైక్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ ఉన్నారు.పై నాయకులు మాట్లాడుతూ కొత్త రైల్వే లైన్: నంద్యాల మరియు శ్రీశైలం మధ్య కొత్త రైల్వే లైన్ నిర్మాణం చేపట్టాలి.జనరల్ కోచ్‌లు: ఈ ప్రాంతం గుండా వెళ్లే అన్ని మెయిల్ మరియు ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఇరువైపులా కనీసం 3 జనరల్ (అన్‌రిజర్వ్‌డ్) కోచ్‌లు (3+3 అమరిక) ఉండేలా చూడాలి.స్లీపర్ కోచ్‌లు: ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అన్ని మెయిల్ మరియు ఎక్స్‌ప్రెస్ రైళ్లలో కనీసం 10 స్లీపర్ కోచ్‌లను ఏర్పాటు చేయాలి.ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ (గుంతకల్ విజయవాడ): గుంతకల్ మరియు విజయవాడ మధ్య పగటిపూట నడిచే ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించాలి.ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ (నంద్యాల చర్లపల్లి): నంద్యాల మరియు చర్లపల్లి (హైదరాబాద్) మధ్య పగటిపూట నడిచే ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించాలి.ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ (విశాఖపట్నం గుంతకల్): విశాఖపట్నం మరియు గుంతకల్ మధ్య పగటిపూట నడిచే ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌ను ప్రవేశపెట్టాలి.డే ప్యాసింజర్ (దోనకొండ తిరుపతి): దోనకొండ మరియు తిరుపతి మధ్య రెండు వైపులా పగటిపూట నడిచే ప్యాసింజర్ రైలును ప్రారంభించాలి.డే ప్యాసింజర్ (కనిగిరి విజయవాడ): కనిగిరి మరియు విజయవాడ మధ్య పగటిపూట నడిచే ప్యాసింజర్ రైలును ప్రవేశపెట్టాలి.స్టేషన్ మౌలిక సదుపాయాలు: ప్రయాణికుల రద్దీని తగ్గించడానికి డోన్ రైల్వే స్టేషన్‌లో రెండవ ప్రవేశ మార్గాన్ని (సెకండ్ యాక్సెస్ గేట్) నిర్మించాలి.కొత్త డైలీ ఎక్స్‌ప్రెస్: విజయవాడ మరియు ముంబై మధ్య రోజువారీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును ప్రారంభించాలి.రూట్ పొడిగింపు (ఔరంగాబాద్ ఎక్స్‌ప్రెస్): ప్రస్తుతం నడుస్తున్న గుంటూరు ఔరంగాబాద్ ఎక్స్‌ప్రెస్‌ను నాగేశ్వర్/నాగర్‌సోల్ వరకు పొడిగించాలి.రూట్ పొడిగింపు (డోన్ ఎక్స్‌ప్రెస్): గుంటూరు డోన్ ఎక్స్‌ప్రెస్‌ను నర్సాపూర్ మరియు ధర్మవరం మధ్య నడిచేలా పొడిగించాలి.పైన పేర్కొన్న ప్రతిపాదనలు నంద్యాల, డోన్ మరియు పరిసర ప్రాంతాల ప్రయాణికులకు రవాణా ఇబ్బందులను తగ్గించి, కనెక్టివిటీని పెంచడం ద్వారా ఆర్థిక వృద్ధికి ఎంతో దోహదపడతాయి.కావున, మీరు ఈ ప్రతిపాదనలను పరిశీలించి, వీలైనంత త్వరగా అవసరమైన పరిపాలనా మరియు కార్యాచరణ చర్యలు తీసుకోవాలని కోరారు.

# పేద వారందరికీ టిడిపి అండగా ఉంటుందన్న కస్టర్ 10 ఇంచార్జ్ రవీంద్ర నాయక్.

**బేతంచెర్ల జులై 31 ( నందిపత్రిక ).** ప్రతి పేదవాడికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని కస్టర్ 10 ఇంచార్జి ఎన్ రవీంద్ర నాయక్ శుక్రవారం నాడు తెలిపారు .గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి పేదవాడికి టిడిపి పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. డోర్ టు డోర్ కార్యక్రమంలో బేతంచెర్ల మండలం సీతారామపురం గ్రామంలో పాల్గొని ఆయన ప్రసంగించడం ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి తెలుగు వెంకట రాముడు, మాధవ్,వెంకటేశ్వర్లు, యశ్వంత్ టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# "ప్రజల కోసం మీ పార్థసారథి" .

### కార్యక్రమంలో ప్రజా సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే డా. పి.వి. పార్థసారథి వాల్మీకి.



**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** "ప్రజల కోసం మీ పార్థసారథి" కార్యక్రమంలో భాగంగా ఆదోని శాసనసభ్యులు డా. పి.వి. పార్థసారథి వాల్మీకి ఈరోజు ఉదయం ఆదోని పట్టణంలోని కుమ్మరిగేరి, మేతర్ మసీద్ ఏరియా, 10వ వార్డు సచివాలయం పరిధిలో ఇంటింటికి పర్యటించి ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, పైప్‌లైన్ సమస్యలు, పారిశుధ్య లోపాలు, ఆరోగ్య సంబంధిత ఇబ్బందులు, రహదారులు, వీధి దీపాలు, ఇతర మౌలిక సదుపాయాలపై స్థానికులతో మాట్లాడి వారి వినతులను స్వీకరించారు.ప్రజలు తెలియజేసిన ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రాధాన్యత ఆధారంగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే డా. పి.వి. పార్థసారథి వాల్మీకి హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజల వద్దకే పాలనడ సమస్యలకు శాశ్వత పరిష్కారమే మా లక్ష్యం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, బీజేపీ వార్డు ఇన్‌చార్జ్ అంజయ్ కుమార్, టీడీపీ నాయకులు రామాంజి, దస్తగిరి, జనసేన నాయకులు శ్రీకాంత్, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ అధికారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# నంద్యాలలో ఘనంగా 'మన ట్రెంజ్ మచ్చ' నూతన వస్త్ర షోరూమ్ ప్రారంభం




### ముఖ్య అతిథిగా విచ్చేసి షోరూమ్ ను ప్రారంభించిన రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల సిటీ బ్యూరో జూలై 31 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన ప్రముఖ పురుషుల వస్త్ర ప్రపంచం మన ట్రెంజ్ మచ్చ షోరూమ్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరై శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేయడం ద్వారా వారు ఈ నూతన షోరూమ్‌ను ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ వైభవోపేతమైన ప్రారంభోత్సవ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ విచ్చేసి యాజమాన్యానికి తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల పట్టణ ప్రజలకు, ముఖ్యంగా మారుతున్న కాలానికి అనుగుణంగా యువతకు సరికొత్త అంతర్జాతీయ ట్రెండ్స్ మరియు అత్యుత్తమ నాణ్యత కలిగిన పురుషుల వస్త్రాలను ఒకే చోట అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా లేటెస్ట్ కలెక్షన్స్‌తో ఈ షోరూమ్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. స్థానికంగా వ్యాపారాల విస్తరణ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ఈ సంస్థ భవిష్యత్తులో మరింతగా రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. షోరూమ్ నిర్వాహకులు రాహుల్ మాట్లాడుతూ తమ మన ట్రెంజ్ మచ్చ షోరూమ్‌లో పురుషుల కొరకు ఆకర్షణీయమైన డిజైన్లలో బ్రాండెడ్ షర్టులు, జీన్స్, ట్రౌజర్స్, కుర్తాలు మరియు



వివిధ రకాల ఫ్యాన్సీ, పార్టీ వేర్ దుస్తులు అత్యంత అందుబాటు ధరలకే అందిస్తున్నట్లు తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా కస్టమర్ల కోసం ప్రత్యేక డిస్కౌంట్లు మరియు ఆకర్షణీయమైన ఆఫర్లు ఉన్నాయని తెలిపారు . తమ పిలుపును అందుకొని విచ్చేసి షోరూమ్‌ను ప్రారంభించిన గౌరవ మంత్రి ఫరూక్ గారికి, యువ నాయకులు ఫిరోజ్ గారికి ఇతర ముఖ్య నాయకులకు, ప్రముఖులకు యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ ఘనమైన ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపార ప్రముఖులు, పట్టణ ప్రజలు మరియు షోరూమ్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుంది

### ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ





**ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 31 నంది పత్రిక** ప్రజల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ వ్యక్తిగత, గ్రామీణ సమస్యలను ఎమ్మెల్యే కు వివరించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ విని సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు.


# 'వన్ మంత్ - ఫోర్ విజిట్'తో ప్రజా సమస్యల పరిష్కారానికి వేగం

### ప్రతి అర్జీకి నాణ్యమైన పరిష్కారం చూపాలి - జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

### క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను గడువులోగా పరిష్కరించండి

### సున్నిపెంటలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికకు విశేష స్పందన

**నంద్యాల బ్యూరో/శ్రీశైలం జూలై 31(నంది పత్రిక):-** ప్రజల నుంచి అందిన ప్రతి వినతిని సానుకూల దృక్పథంతో పరిశీలించి, క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి నిర్ణీత గడువులోగా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. 'వన్ మంత్ - ఫోర్ విజిట్' కార్యక్రమంలో భాగంగా శ్రీశైలం నియోజకవర్గంలోని సున్నిపెంట రెడ్డివారి కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్‌లు, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డితో కలిసి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. అందిన ప్రతి అర్జీని స్వయంగా పరిశీలిస్తూ సంబంధిత శాఖల అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడం, వారి సమస్యలను నేరుగా తెలుసుకొని వేగవంతంగా పరిష్కరించడమే 'వన్ మంత్ - ఫోర్ విజిట్' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఇప్పటికే శ్రీశైలం నియోజకవర్గంలో ఆత్మకూరు, మహానంది, వెలుగోడు మండలాలలో 900కు పైగా అర్జీలు స్వీకరించామని, వాటిలో అత్యధికంగా రెవెన్యూ, సంక్షేమం తదితర శాఖలకు సంబంధించిన సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి అర్జీపై అధికారులు బాధ్యతాయుతంగా స్పందించాలని, అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్య వాస్తవ పరిస్థితిని తెలుసుకున్న అనంతరమే నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. సమస్య పరిష్కారమైన వెంటనే సంబంధిత ఉత్తర్వులు లేదా చర్యల ప్రతిని అర్జీదారునికి అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో స్వీకరించిన అన్ని వినతులను కలెక్టరేట్ బృందం డిజిటలైజ్ చేసి వెంటనే సంబంధిత శాఖలకు పంపించి నిరంతర పర్యవేక్షణ చేపడుతుందని తెలిపారు. సున్నిపెంట ప్రాంతంలో అధికంగా ఇళ్ల స్థలాలు, గృహాలు, పెన్షన్లు, విద్యుత్, తాగునీరు, రోడ్లు, డ్రెయినేజీ, ప్రాథమిక వసతులకు సంబంధించిన సమస్యలు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఇళ్ల స్థలాల కోసం వచ్చిన దరఖాస్తులను అర్హతల మేరకు పరిశీలించి, స్థలం మాత్రమే కోరిన వారి వివరాలను వేరుగా నమోదు చేయాలని, ఇల్లు మరియు స్థలం రెండూ అవసరమైన వారి ప్రతిపాదనలను ఆర్డీఓకు పంపించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సున్నిపెంటలో కొన్ని ప్రాంతాల్లో మూడు నుంచి నాలుగు ఇళ్లకు ఒకే విద్యుత్ మీటర్ ఉండటం వల్ల పేద కుటుంబాలు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు కోల్పోతున్నాయని వచ్చిన ఫిర్యాదులను ప్రస్తావిస్తూ, గతంలో కేటాయించిన గృహాల జాబితాను పరిశీలించి ప్రతి ఇంటికి ప్రత్యేక విద్యుత్ మీటర్, విద్యుత్ కనెక్షన్ కల్పించేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెస్టన్ కాలనీతో పాటు ఇతర కాలనీల్లో వీధి దీపాలు, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల కొరత ఉందని ప్రజలు తెలియజేశారని, సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అడవి మృగాల సంచారం దృష్ట్యా వీధి దీపాల ఏర్పాటు అత్యవసరమని పేర్కొంటూ, విద్యుత్ శాఖ, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో అంచనాలు సిద్ధం చేసి పనులు చేపట్టాలని ఆదేశించారు. సున్నిపెంట తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం రూ.15 కోట్ల వరకు నిధులు మంజూరు చేసిందని, టెండర్ల ప్రక్రియను వేగవంతం చేసి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. భవిష్యత్తులో తాగునీటి సమస్య తలెత్తకుండా పైప్‌లైన్లు, మోటార్లు, ప్రత్యామ్నాయ నీటి వనరులను సమగ్ర ప్రణాళికతో అభివృద్ధి చేయాలని ఆదేశించారు. రోడ్లు ఉన్న ప్రాంతాల్లో డ్రెయినేజీ సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రత్యామ్నాయ కార్యాచరణ రూపొందించి డ్రెయినేజీ నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న ఉద్యోగ మేళాల ద్వారా ఇప్పటికే అనేక మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించామని, త్వరలో సున్నిపెంట ప్రాంత యువతకు ఉపయోగపడేలా మరో భారీ ఉద్యోగ మేళా నిర్వహించి సుమారు 500 మందికి ఉపాధి అవకాశాలు కల్పించేలా కార్యాచరణ రూపొందించాలని స్కిల్ డెవలప్మెంట్ అధికారిని ఆదేశించారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజా సమస్యలను మండల స్థాయిలోనే స్వీకరించి నెల రోజుల్లో పరిష్కరించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో జిల్లా కేంద్రానికే పరిమితమైన ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాలను ఇప్పుడు ప్రజలకు మరింత చేరువ



చేసేందుకు మండల స్థాయికి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. సున్నిపెంట ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే సుమారు రూ.14 కోట్లతో సిమెంట్ రోడ్ల పనులు పూర్తయ్యాయని, సీఎస్ఆర్ నిధులతో రూ.95 లక్షల వ్యయంతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం గతంలో రూ.6 కోట్లు, ప్రస్తుతం జల్ జీవన్ మిషన్ కింద మరో రూ.9.11 కోట్లు మంజూరు కావడంతో మొత్తం రూ.15 కోట్లకు పైగా నిధులు కేటాయించబడినట్లు వెల్లడించారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో రోడ్లు, మౌలిక వసతుల అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా వినతులు**

1) శ్రీశైలం మండలం సున్నిపెంటకు చెందిన బండె సారమ్మ తనకు ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఒంటరి మహిళ పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. 2) శ్రీశైలం మండలం సున్నిపెంటలోని శ్రీశైలం కాలనీ నివాసితులు తమ కాలనీలో గత అనేక సంవత్సరాలుగా తీవ్ర తాగునీటి సమస్య నెలకొని ఉందని, దీంతో సొంత ఖర్చుతో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని తెప్పించుకోవాల్సి వస్తోందని, దీనివల్ల ఆర్థిక భారం పెరగడంతో పాటు నీటి కొరత కారణంగా చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అందువల్ల కాలనీకి శాశ్వత పరిష్కారంగా రెగ్యులర్ పైప్‌లైన్ కనెక్షన్ ఏర్పాటు చేసి తాగునీటి సరఫరా కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. 3) శ్రీశైలం మండలం సున్నిపెంట బండ్లబజార్‌కు చెందిన పి. శివప్రసాద్ తమ కాలనీలో విద్యుత్ స్తంభాలు లేకపోవడం వల్ల రాత్రి వేళల్లో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే అడవి మృగాల సంచారం కారణంగా ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. కావున కాలనీలో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

## చింతకుంటలో అన్నదమ్ముల ఘర్షణ.. తమ్ముడు మృతి

### టీవీఎస్ స్కూటర్ కర్ర స్వాధీనం

### నిందితుడు అరెస్ట్ - పట్టణ సిఐ నాగరాజారావు



**ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 31 నంది పత్రిక,** ఆళ్లగడ్డ పట్టణ పరిధిలోని చింతకుంట గ్రామంలో శుక్రవారం అన్నదమ్ముల మధ్య జరిగిన ఘర్షణ విషాదానికి దారితీసింది. గురువారం రాత్రి మద్యం మత్తులో కుటుంబ సభ్యులతో గొడవపడిన మధుశేఖర్ (36) అనంతరం అన్న మద్దిలేటితో వాగ్వాదానికి దిగగా, ఆవేశానికి లోనైన అన్న మద్దిలేటి కట్టెతో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన మధుశేఖర్‌ను ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. హత్య చేసిన నిందితుడు మద్దిలేటిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 24 గంటల్లో ముద్దాయిని అరెస్టు చేసిన పట్టణ పోలీసులు: తమ్ముడిని చంపిన కేసులో అన్నను పట్టణ పోలీసులు 24 గంటల్లో అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించి సీఐ నాగరాజారావు మాట్లాడుతూ మృతుడు దారం మధుశేఖర్ భార్య, భర్తతో గొడవపడి అతనితో కాపురం చేయకుండా పుట్టింటికివెళ్లి తిరిగి రానందున అతను మద్యానికి బానిస అయ్యాడన్నారు. తల్లిదండ్రులను డబ్బుల కొరకు ప్రతిరోజు వేధించడం జరిగేదని సిఐ తెలిపారు. గురువారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో మృతుడు మద్యం సేవించి తల్లిదండ్రులను డబ్బుల కొరకు వేధించారు. వారు నిరాకరించడంతో దీనికి అంతటి కారణం తన అన్న బాల మద్దిలేటి అని అతని ఇంటి వద్దకు వెళ్లి గొడవ పెట్టుకోవడం జరిగిందన్నారు. నిందితుడు బాల మద్దిలేటి కోపంతో తన తమ్ముడు మధు శేఖర్ తలపై కర్రతో కొట్టాడు. రక్తస్రావం అవుతున్న తమ్ముడిని తల్లిదండ్రుల దగ్గరికి తన స్కూటర్ మీద వదిలిపెట్టి నిందితుడు పారిపోవడం జరిగింది. తల్లిదండ్రులు మధు శేఖర్ ను హాస్పిటల్ కి తీసుకెళ్లగా డాక్టర్లు చూసి అప్పటికే చనిపోయారని చెప్పడం జరిగింది. కేసు నమోదు చేసుకొని నిందితుడు బాల మద్దిలేటి ని అదుపులోకి తీసుకొని కోర్టుకు హాజరుపరచనున్నట్లు సీఐ తెలిపారు. నిందితుని వద్ద నుంచి టీవీఎస్ ఎక్సెల్ స్కూటర్, దాడికి ఉపయోగించిన కట్టెను స్వాధీనం చేసుకున్నామని సీఐ నాగరాజారావు తెలిపారు. పట్టణ ఎస్సైలు బి చిన్న పీరయ్య, గౌడ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ మద్దులేటి లక్ష్మీ నరసింహ దేవాస్థానం నందు వైభవోపేతంగా తిరుచ్చిఉత్సవం



**బేతంచెర్ల జులై 31 ( నంది పత్రిక ).** శ్రీ మద్దులేటి నరసింహస్వామి దేవస్థానంలో ప్రతి శుక్రవారం నిర్వహించే పవిత్ర తిరుచి ఉత్సవం ఈరోజు భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఉత్సవంలో శ్రీ మద్దిలేటి నరసింహస్వామి దేవస్థానం ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు మరియు శ్రీ ఖాద్రి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి శ్రీనివాస్ రెడ్డి కలిసి పాల్గొని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తిరుచి ఉత్సవంలో భక్తి శ్రద్ధలతో సేవలందించారు. అనంతరం అధికారులు స్వామివారిని దర్శించుకుని, రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సస్యశ్యామలం కలగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా నిర్వహించిన తిరుచి ఉత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని విశేష భక్తితో సేవలో పాల్గొన్నారు. గోవింద నామస్మరణలు, వేదమంత్రోచ్చారణల మధ్య ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం నిర్వహించే తిరుచి ఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారి అనుగ్రహాన్ని పొందాలని కోరారు.

# ఓటరు జాబితా ముసాయిదా ప్రచురణ

### ఆగస్టు 30లోపు అభ్యంతరాల స్వీకరణ

### 60 నూతన పోలింగ్ కేంద్రాలకు బీఎల్‌వోల నియామకం

### కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఈఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు

**కర్నూల్ సిటీ నంది పత్రిక** భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా శుక్రవారం ఓటరు జాబితా ముసాయిదాను ప్రచురించినట్లు కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో), నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు, అభ్యర్థనలు ఉంటే ఆగస్టు 30లోపు సంబంధిత బీఎల్‌వోలను సంప్రదించాలని సూచించారు. శుక్రవారం స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సంస్థ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్వో మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేషన్ దశను విజయవంతంగా పూర్తి చేయడంలో సహకరించిన ఓటర్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్‌వోలు, స్వచ్ఛందంగా సేవలందించేందుకు ముందుకు వచ్చిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఓటరు జాబితా ముసాయిదాను శుక్రవారం ప్రచురించామని, ఓటర్లు భారత ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌లో తమ ఈపిక్ నంబర్ ద్వారా ఓటు వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. 18 ఏళ్లు నిండినప్పటికీ ఇప్పటివరకు ఓటరుగా నమోదు కాని వారు ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన వారు లేదా ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటరుగా నమోదైన వారి పేర్ల తొలగింపునకు ఫారం-7 సమర్పించాలని సూచించారు. చిరునామా మార్పు, పేరులో తప్పులు సవరణ, కుటుంబసభ్యులు అందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా పోలింగ్ కేంద్రంలో మార్పు వంటి సవరణల కోసం ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

కొత్తగా ఏర్పాటు చేసిన 60 పోలింగ్ కేంద్రాలకు బీఎల్‌వోలను నియమించినట్లు ఈఆర్వో తెలిపారు. దీంతో కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రస్తుతం మొత్తం 318 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని పేర్కొన్నారు. ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా ప్రజలు తమ వివరాలను పరిశీలించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఈఆర్వోలు, అదనపు కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, తహశీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.



## రీ సర్వే తో భూ సమస్యల పరిష్కారం




**కొత్తపల్లి – నంది పత్రిక :** రీ సర్వే తో భూ సమస్యలు పరిష్కారమవుతాయని డివిజనల్ ఇన్స్పెక్టర్ అబ్దుల్ వహిద్, డిప్యూటీ తహసిల్దార్ అరుణ అన్నారు శుక్రవారం మండలంలోని కొక్కెరంచ గ్రామంలో రి సర్వే గ్రామసభను మాజీ కన్వీనర్ నారపు రెడ్డి , మండల సర్వే దామోదర్ టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రీ సర్వే ముఖ్య ఉద్దేశ్యం గురించి భూమి కొలతల సమయం లో మీ హద్దులు తప్పక చూపించి తప్పులు లేకుండా నమోదు చేసుకోవాలన్నారు. మా సిబ్బంది కొలత వేయుటకు ముందు నోటీసు ద్వారా సమాచారో మేరకు ప్రతి రైతు హాజరు అయ్యి భూ సమస్యలు పరిష్కరించుకోవడం లో భాగస్వాములు అయ్యి కొక్కెరంచ గ్రామము నందు రెసర్వే పూర్తి చేయుటకు సంహరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి వేణుగోపాల్ గ్రామ సర్వేయర్, నాగంపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.



# డోర్ టు డోర్ కార్యక్రమాన్ని చేపట్టిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ నియోజకవర్గాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా చేసి చూపిస్తాం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**




**ఉయ్యాలవాడ జూలై 31 నంది పత్రిక** ఆళ్లగడ్డ నియోజకవర్గాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా చేసి చూపిస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్పష్టం చేశారు. గడపగడపకు తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే శుక్రవారం కాకరవాడ గ్రామంలో పర్యటించారు. గ్రామానికి చేరుకున్న వెంటనే గ్రామస్తులు గ్రామ నాయకులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 15 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన సిసి రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం గ్రామంలో గడపగడపకు తిరిగి పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఉయ్యాలవాడ మండలంలో పంచాయతీరాజ్ శాఖ తరపున రెండు విడుతలుగా రు. 4.45 కోట్ల రూపాయలు అభివృద్ధి పనుల కోసం హెచ్చించామన్నారు. త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు 20 లక్షల రూపాయలు, కల్వర్టు నిర్మాణానికి 45 లక్షల రూపాయలు, శుద్ధ మల్ల గ్రామ రహదారి నిర్మాణం కోసం రు. కోటి, ఆర్ జంబుల దిన్నె నుండి పెద్దమ్మ నూరు వరకు రెండు కోట్ల రూపాయలతో రహదారి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం గ్రామాల్లో రహదారులు మౌలిక సదుపాయాల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం వహించింది అన్నారు. వారికి దాచుకోవడం దోచుకోవడం తప్ప మరేది తెలియదన్న విమర్శించారు. సాధారణ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. ఎమ్మెల్యే వెంట తెదేపా మండల కన్వీనర్ బోరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి చిట్టెపు రాజగోపాల్ రెడ్డి, కూడాల నారాయణరెడ్డి, కర్రెపు రమేష్ రెడ్డి, కాకరవాడ గ్రామ నాయకులు భాషా, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుండిపెంటలో నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షొరాణ్, ఐపీఎస్ గారి పర్యటన

**ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి అధికారులకు కీలక సూచనలు బీసీ వెల్ఫేర్ హాస్టల్, పాఠశాల, కళాశాలల సందర్శన**




**శ్రీశైలం జూలై 31 (నంది పత్రిక)** నంద్యాల జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సునీల్ షొరాణ్, ఐపిఎస్ గారు శుక్రవారం సుండిపెంటలోని వివిధ ప్రాంతాలలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. పోలీస్ స్టేషన్ సచివాలయం 2 బిల్డింగ్ కు మారుతున్న సందర్భంగా అక్కడి పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని చట్ట పరిధిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై పోలీసుల స్పందన తదితర అంశాలపై ఆరా తీశారు. అనంతరం, వారాంతపు దినాలలో సుండిపెంటలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా సుండిపెంటలోని ప్రధాన కూడళ్లు, రాజ బస్టాండ్, అక్కమ్మ సెంటర్, పూర్ణానంద స్వామి ఆశ్రమం, పండ్ల బజార్, స్టోర్ శంకర్ మరియు ఎన్టీఆర్ సర్కిల్, లింగాల ఘాట్ రోడ్, డ్యాం పాయింట్ తదితర ప్రాంతాలను సందర్శించి ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల రాకపోకలు సజావుగా సాగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ట్రాఫిక్ నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం స్థానిక ప్రజలతో ఎస్పీ మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీసుల సేవలను మరింత ప్రజలకు చేరువ చేయడంతో పాటు నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఏవైనా అనుమానాస్పద సంఘటనలు లేదా నేరాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేసి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తదుపరి సుండిపెంటలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్‌ను సందర్శించి అక్కడ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం స్థానిక పాఠశాల మరియు కళాశాలను సందర్శించి విద్యార్థులు క్రమశిక్షణతో విద్యాభ్యాసం కొనసాగించడంతో పాటు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించడం, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండడం, మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు.

# నరసాపురం పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ**



**నరసాపురం బ్యూరో చీఫ్ జూలై 31 నంది పత్రిక** నరసాపురం పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా, మున్సిపాలిటీ ప్రజారోగ్య సిబ్బందికి ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించిన జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ. శుక్రవారం నరసాపురం మున్సిపాలిటీ కార్యాలయం సమావేశ మందిరంలో నరసాపురం మున్సిపాలిటీ పరిధిలో ఘన వ్యర్థాల నిర్వహణను మరింత సమర్థవంతంగా అమలు చేయడం, పరిశుభ్రమైన పట్టణాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రజారోగ్య సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఒక ప్రత్యేక అవగాహన సమావేశాన్ని నరసాపురం మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి, పశ్చిమ గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ సిబ్బందికి పలు ముఖ్యమైన సూచనలు చేశారు. ఘన వ్యర్థాల నిర్వహణలో భాగంగా ప్రతి ఒక్కరూ ఇళ్ల వద్దే తడి, పొడి చెత్తను విధిగా వేరుచేయాలని, శాస్త్రీయ పద్ధతిలో నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ చేపట్టాలని అధికారులు స్పష్టం చేశారు. అలాగే వీధుల్లో చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, సేకరించిన వ్యర్థాలను నిర్దేశిత ప్రాసెసింగ్ కేంద్రాలకు తరలించాలని, ప్లాస్టిక్ వ్యర్థాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని వివరించారు. స్వచ్ఛమైన పట్టణ నిర్మాణంలో ప్రతి ప్రజారోగ్య కార్మికుడి బాధ్యత ఎంతో కీలకమని, ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ప్రతిరోజూ సమయపాలనతో సేవలు అందిస్తూ పట్టణ పరిశుభ్రతలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఆర్ వెంకటరామిరెడ్డి , శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, స్వచ్ఛ వార్డు శానిటరీ సెక్రటరీలు, మేస్త్రీలు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై ముఖ్యమంత్రి సానుకూలం

**జల వనరుల శాఖ మంత్రి రామానాయుడు**

**'జర్నలిస్ట్ డే' సందర్భంగా వినతిపత్రం అందజేసిన ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు**

**కాకినాడ, బ్యూరో చీఫ్ జూలై 31 నంది పత్రిక** రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టిలో ఉన్నాయని, సానుకూలంగా ఉన్న ఆయన వాటిని త్వరలోనే పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. కాకినాడ జిల్లా పర్యటనలో ఉన్న ఆయనను శుక్రవారం అన్నవరంలోని వన్ రెస్టారెంట్ లో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) జిల్లా నాయకులు కలిసి జర్నలిస్ట్ డే సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. అంతకుముందు కాకినాడలోని కలక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ను కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వాతాడ నవీన్ రాజ్ ముమ్మిడి లక్ష్మణ్, ఏపీబీజేఏ నాయకులు ఎండి అధికార్ తదితరులు మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్, జర్నలిస్టులకు కార్మిక భీమా సదుపాయం, వర్కింగ్ జర్నలిస్ట్ సంక్షేమ నిధి ఏర్పాటు, జర్నలిస్టుల సంక్షేమ నిధి కమిటీ, జర్నలిస్టులపై దాడుల నివారణకు హైపవర్ కమిటీతోపాటు జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటు, సి ఆర్ మీడియా అకాడమీ గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు, కొత్త జిల్లాలు ఏర్పడిన నేపథ్యంలో తదనుగుణంగా జిల్లాల్లో సమాచార శాఖను బలోపేతం చేసి జర్నలిస్టులకు అవసరమైన సదుపాయాల కల్పన, జర్నలిస్టుల స్థితిగతుల అధ్యయనం కోసం మీడియా కమిషన్ ఏర్పాటు, ప్రభుత్వ సారధ్యంలో నడుస్తున్న ఆంధ్రప్రదేశ్ మాసపత్రిక పునరుద్ధరణ తదితర సమస్యలను పరిష్కరించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పుర్రె త్రినాధ్, సత్య, ప్రగడ రామకృష్ణ, బాబురావు, ప్రవీణ్, బి.లోవరాజు,జి.చిరంజీవి, మాధవ్, దుర్గా శ్రీనివాస్, వై. వెంకట్రావ్, తాతాజీ, తదితరులు పాల్గొన్నారు. జర్నలిస్టు డే సందర్భంగా జిల్లావ్యాప్తంగా పలు నియోజకవర్గ కేంద్రాలు మండలాల్లో జర్నలిస్టుల సమస్యలపై ఫెడరేషన్ నాయకులు సభ్యులు వినతి పత్రాలను అందజేశారు పిఠాపురంలో జిల్లా కలెక్టర్ హరిందిర ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ప్రత్తిపాడు లో ఎమ్మెల్యే సత్య ప్రభకు ఫెడరేషన్ సభ్యులు సమస్యలతో కూడిన వింత పత్రాన్ని అందజేశారు. తుని, జగ్గంపేట, పెద్దాపురం, కరప, కాకినాడ రూరల్, తదితర ప్రాంతాలలో తహసిల్దార్లు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులకు ఫెడరేషన్ నాయకత్వం వినతి పత్రాలను అందజేసి సమస్యలను వివరించారు. జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో జర్నలిస్టులు ' జర్నలిస్టు డే' కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేశారు



# ఇనుమ దొంగతనం కేసులో 9 మందికి రిమాండ్

**- ఎస్ ఐ జయశేఖర్**

**కొత్తపల్లి – నంది పత్రిక :** ఈనెల 26 వతేదిన జాతీయ రహదారి 167 కే నిర్మాణ పనుల్లో భారీగా ఇనుము దొంగతనం జరిగింది. ఈ దొంగతనంను పోలీసులు చేధించారు.ఇందులో 9 మందిని అరెస్టు చేసి ఆత్మకూరు కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ వారికి రిమాండ్ విధించినట్లు ఎస్ఐ జయశేఖర్ శుక్రవారం రాత్రి వెల్లడించారు. ఈ దొంగతనం కేసులో ఎదురుపాడు గ్రామానికి చెందిన పులిచర్ల లింగన్న, గందివేముల శేఖర్, కాట్రాజు ఆకాశ్, పింజరి షాహిద్, దాసరి పోతురాజు, పులిచర్ల లింగస్వామి, బోయ మోహన్, చాకలి శేషన్నలు ఉండగా శివపురం గ్రామానికి చెందిన మిరపల లింగస్వామి ఉన్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

# ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా అయితా శేఖర్




**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 31 :** నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం లోకి బండి ఆత్మకూరుకు చెందిన ఆర్యవైశ్యులకు స్థానం కల్పించారు. నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్ గుప్తా, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ చైర్మన్ కండి శ్యామ్ సుందర్ లాల్, జిల్లా ఆర్యవైశ్య సంఘం పొలిటికల్ చైర్మన్ బల్లాని వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎంపిక జరిగింది. జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులుగా బండి ఆత్మకూరు కు చెందిన అయితా శేఖర్, ఉప కార్యదర్శిగా భూమా మురళీకృష్ణుడు లను ఎన్నుకున్నారు. సభ్యులుగా గుండా పుల్లయ్య, బచ్చ సునీల్ కుమార్ ను, బండి ఆత్మకూరు మండలం నుండి జిల్లా సంఘంలోకి ఆహ్వానించారు. జిల్లా అధ్యక్షులు సీనయ్య ఆదేశాల మేరకు వీరందరినీ జిల్లా సంఘంలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బల్లాని రమేష్ గుంతకందాల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఆర్యవైశ్య సంఘంలో బండి ఆత్మకూరు మండల ఆర్యవైశ్యులకు స్థానం కల్పించినందులకు బండి ఆత్మకూరు ఆర్యవైశ్యులు జిల్లా సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# డెంగ్యూతో మహిళా మృతి



**జూపాడుబంగ్లా, జులై: 31: (నంది పత్రిక)** మండల పరిధిలోని తరిగోపాల గ్రామంలో లీలావతి (55 ) డెంగ్యూ వ్యాధితో మృతి చెందింది. మూడు రోజుల నుండి తీవ్ర జ్వరము, శరీర నొప్పులతో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్పించి చికిత్స అందించారు. అయితే ఆరోగ్య పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ కోలుకోలేక శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

# సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య.

**16వ వార్డులో రెండేళ్ల నమ్మకము, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమం పై ఇంటింటా ప్రచారం.**



**నందికొట్కూరు జులై 31( నంది పత్రిక )** ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా వార్డు నందు 15 లక్షలతో నూతనంగా నిర్మించబోయే సిసి రోడ్డు నిర్మాణ పనులకు కమిషనర్ వెంకటరామిరెడ్డి తో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం ఇంటింటికి వెళ్లి రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో చేసిన అభివృద్ధి, ప్రజల సంక్షేమ కోసం అమలు చేసిన కార్యక్రమాలపై ఆయన కరపత్ర రూపంలో ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తూ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంతో సీఎం చంద్రబాబు నాయుడు పాలన పట్ల ఇంటింటి ప్రచారంలో మంచి స్పందన లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత : పట్టణంలోని ఐదు మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి కింద మంజూరైన నగదు చెక్కులను ఎమ్మెల్యే గిత్త జయసూర్య స్వయాన వారి స్వగృహమునకు చేరుకొని షేక్ సోఫియా బి 67,000, మొగలి ఖాజామొద్దీన్ బేగ్ 64625, చాకలి రాధమ్మ, షేక్ అరీఫా 545444, కురువ సుబ్బమ్మ 40878 రూపాయల లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ముర్తుజావలి, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ఎండి జమీల్,వార్డ్ ఇన్చార్జ్లు శ్రీకాంత్ గౌడ్, ఈ ఎం సురేంద్ర, పట్టణ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, టిడిపి నాయకులు జాకీర్ హుస్సేన్, లాయర్ జాకీర్ హుస్సేన్, షకీల్ అహ్మద్,నిమ్మకాయల మోహన్,చిన్న రాజు, రజిని కుమార్ రెడ్డి, ఆర్ట్ శ్రీనివాసులు, వేణు, మద్దిలేటి,భరత్ రెడ్డి,డాక్టర్ వనజ, ప్రాత కోట రమేష్, బ్రహ్మయ్య ఆచారి, కళాకర్, నిమ్మకాయల రాజు, కాటేపోగు నాగ సురేష్, సన్నీ( రాజ్ కుమార్ ) గిరి,గని, మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు ఒక్కరోజు 73 ఫిర్యాదులు స్వీకరణ



**ప్రజల నుండి స్వీకరించిన ప్రతి అర్జీకి అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాలి నిబంధనలకు లోబడి సమస్యలను వేగంగా పరిష్కరించాలి**

**జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ**

**భీమవరం బ్యూరో చీఫ్ జూలై 31 నంది పత్రిక** నరసాపురం మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నరసాపురం నియోజకవర్గ స్థాయి మొదట విడత ఒక నెల ఒక నియోజకవర్గం-నాలుగు పర్యటనలు కార్యక్రమంలో భాగంగా జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) ప్రత్యేక కార్యక్రమము జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తో పాటు స్థానిక శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, ఆర్డీవో దాసిరాజు సంయుక్తంగా పాల్గొని, ప్రజల నుండి స్వయంగా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్ప శ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమానికి పాల్గొన్న అధికారులందరూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. ఈ ఒక్క రోజు 73 అర్జీలను స్వీకరించడం జరిగిందని వాటిలో లో చిన్న చిన్న సమస్యలను వారం రోజుల్లో పరిష్కరించాలని సూచించారు. డ్రైనేజీ ఇరిగేషన్ ఆక్రమణలు వంటి సమస్యలను పరిష్కారమునకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యలను పారదర్శకంగా పరిష్కరించి ప్రజలకు మరింత చెరువు కావాలని అన్నారు. పరిష్కారం కాని సమస్యలపై అర్జీదారుల కు సరైన కారణాలను వివరించాలని అన్నారు. ఇప్పటివరకు 6,975 స్వీకరించగా 5,733 సమస్యలను పరిష్కరించడం జరిగిందని అన్నారు. ప్రతి అర్జీకి అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని నిబంధనకు లోబడి సమస్యలను వేగంగా పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ అధికారులును ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ప్రజల సమస్యలపై అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు.ప్రత్యేక ప్రజా ఫిర్యాదులు పరిష్కార వేదికలో అందిన ప్రతి అర్జీకి అధికారులు నాణ్యమైన పరిష్కారం చూపాలని అన్నారు. నియోజకవర్గంలో ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మరో మూడు పర్యాయములు నిర్వహించటం జరుగుతుందని ప్రజలు తమ వ్యక్తిగత సమస్యలతో పాటు గ్రామ సమస్యలు అర్జీలు సమర్పిస్తే అధికారులు అధికారులు వాటికి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.

**నేడు స్వీకరించిన ఫిర్యాదుల్లో కొన్ని ఇలా ఉన్నాయి** నరసాపురం మున్సిపాలిటీ 9వ వార్డు నుండి ఇంటి స్థలం ఇప్పించాలని తిరుమణి కనకదుర్గ కోరారు.నరసాపురం మెయిన్ కెనాల్ వేములదీవి పంట కాలువల లోకి డ్రైనేజీ నీరు కలవకుండా చర్యలు తీసుకోవాలని నరసాపురం నుండి పి. పూర్ణ, జల్లి రామ్మోహన్ కోరారు.నరసాపురం రుస్తుంబాధ,నత్త లావా మురుగు కాలవలు ఆక్రమణలకు గురి అయ్యి సుమారు 650 ఎకరాలు పంట భూమి మునకకు గురై ,నాట్లు వేయడానికి రైతులు ఇబ్బంది పడుతున్నారని వెంటనే ఆక్రమణలు తొలగించి కాలువలు ఆధునీకరణ చేయాలని మండలంలో ఎర్రం శెట్టి వారి పాలెం నుండి కునపరెడ్డి వీర వెంకట విజయ రామారావు కోరారు. 40 సంవత్సరములు క్రితం వేసిన పైపులైన్లు పాడైపోయి త్రాగునీరు కలుషితమైపోతుందని వెంటనే చర్యలు తీసుకుని కొత్త పైపులైన్లు వేసి డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని నరసాపురం మండలం కొప్పర్రు గ్రామానికి చెందిన పి.సత్యనారాయణ, పి వెంకటేశ్వరరావు గ్రామస్తులు కోరారు.

లినరసాపురం మండలం ఎల్ బి చర్ల గ్రామం నుండి 39 సంవత్సరముల గుత్తుల రాజేశ్వరి మానసిక వికలాంగురాలైన తనకు పింఛన్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి జి ఆర్ ఎస్ జిల్లా ప్రత్యేక అధికారి వై దోసిరెడ్డి, నియోజకవర్గం ప్రత్యేక అధికారి పి. వీరభద్రరావు, మున్సిపల్ కమిషనర్ ఆర్ రామిరెడ్డి, నరసాపురం తహసిల్దార్ నాగార్జున, వివిధ శాఖల జిల్లా ,డివిజన్, మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ,



# శ్రీశైలందేవస్థానానికి కంప్యూటర్లు విరాళం




**శ్రీశైలం జూలై 31 (నంది పత్రిక)**దేవస్థానానికి (31.07.2026) రాత్రి జాగర్లమూడి చంద్రశేఖర్, జ్యోత్స్నదంపతులు, హైదరాబాద్ వారు 9 కంప్యూటర్లు మరియు 5 ప్రింటర్లను సమర్పించారు. వీటి విలువ రూ. 10,26,231లు ఉంటుందని దాతలు తెలిపారు. ఈ మేరకు విరాళాల కేంద్రంలో వీటిని కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేయడం జరిగింది.

# ఎటువంటి పరిస్థితిని ఎదుర్కోవడానికైనా జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంది



**ప్రజలు అప్రమత్తంగా ధైర్యంగా ఉండాలి.**
**ముంపునపు గురయ్యే దిగువ ప్రాంత, పరివాహక ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలి.**
**ప్రజలు ఎవ్వరు నదిలోకి వెళ్లవద్దు-ఈతకు వెళ్లడం, చేపలు పట్టడం, విహార యాత్రలు వంటివి చెయ్యవద్దు.**
**గోదావరి నది పరివాహక, లోతట్టు గ్రామప్రజలు అప్రమత్తంగా ఉండాలి.**
**ఎటువంటి ఆస్థి, ప్రాణ నష్టం జరగకుండా పక్కాచర్యలు చేపట్టాలి - అధికారులు సమీక్ష సమావేశంలో**
**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...**

ఏలూరు, బ్యూరో చీఫ్ జూలై 31 నంది పత్రిక : వేలేరుపాడు మండలం వేలేరుపాడు తహశీల్దారు సమావేశ మందిరంలో శుక్రవారం వరద ఉధృతి ఎక్కువగా ఉన్నందున వేలేరుపాడు, కుక్కునూరు మండలాలు వరద ప్రభావిత, లోతట్టు ప్రాంతాలు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.వివిధ శాఖలు అధికారులతో సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్.శ్రావణ్ రెడ్డి పాల్గొన్నారు. ఫీల్డు విజిట్ అనంతరం జిల్లా కలెక్టరు రెండవసారి అధికారులతో సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ వరద ఉధృతి ఎక్కువగా ఉన్నందున వేలేరుపాడు, కుక్కునూరు మండలాలు వరదప్రభావిత, లోతట్టు ప్రాంతాలు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు యుద్ధ ప్రాదిపతిన తరలించాలని ఆదేశించారు. అదే క్రమంలో పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించామని అన్నారు. గత వరద పరిస్థితులను అధ్యయనం చేసి, ప్రస్తుత ఉన్న పరిస్థితులను పక్కా చర్యలు చేపట్టాలని అన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులందరూ అప్రమత్తతో ఉండి, ఎటువంటి ఆస్థి, ప్రాణనష్టం జరగకుండా పక్కాచర్యలు తీసుకోవాలన్నారు. పెదవాగుకు వరద ఉధృతిపై ప్రజలను అప్రమత్తం చేయాలని, నదికి అనుకుని ఉన్న ప్రజలు తమ నివాసాలను ఖాళీ చేయించి, సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. నదిలోకి ఎవరూ ఈతకు వెళ్లడం, చేపలు పట్టడం, విహారయాత్రలు వంటివి చెయ్యకుండా ఆయా గ్రామాలలో అధికారులు టామ్ టామ్ ద్వారా తెలియ జేయాలన్నారు. ముంపు ప్రమాదం ఉన్న ప్రాంతాలలో బోట్లు, గజఈతగాళ్లను సిద్ధం చేయాలన్నారు. ఆగస్టు 15వ తేదీ లోగా ప్రసవించే గర్భిణీలు, ఐరిస్క్ గర్భిణీస్త్రీలు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిని, చిన్నపిల్లలు, వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. గ్రామస్థాయిలో రెవిన్యూ, పంచాయతీ, వైద్యఆరోగ్య శాఖ, అగ్నిమాపక సిబ్బంది, తదితర శాఖలు అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అన్నారు. రెండు మండలాలకు 12 బోట్లు కావాలని, ఇప్పటికే నాలుగు బోట్లు సిద్ధంగా ఉన్నాయని రేపటికి 8 బోట్లు సిద్ధంచెయ్యాలని అధికారులకు ఆదేశించామని అన్నారు. ప్రతి హాబిటేషన్లో ప్రత్యేక అధికారి, అన్ని మందులతో పాటు పాము కాటు విరుగుడు మందుతో వైద్య శిబిరాలు సిద్ధంచెయ్యాలని వైద్యఆరోగ్యశాఖ అధికారికి ఆదేశించామని తెలిపారు. 750 టార్పాయిన్లు లోతట్టు ప్రాంతాలకు పంపిణీ చేశామని, ఇంకా అవసర మైన వారిని గుర్తించి వారికి కూడా టార్పాయిన్లు అందించాలని అన్నారు. ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు ఎట్టిపరిస్థితుల్లోనూ వరదప్రభావిత ప్రాంతాలకు చేరుకోవాలని ఆయా శాఖ అధికారిని జిల్లా కలెక్టరు ఫోన్లో ఆదేశించారు. వేలేరుపాడు మండలానికి 7, కుక్కునూరు మండలానికి 5 భారీ జనరేటర్లను సిద్ధం చేశామన్నారు. అంగన్వాడి, ప్రాథమిక, ఉన్నత పాఠశాలాలు, వసతిగృహాలకు ఏటువంటి ఆటంకాలు కలపకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని, ఆయా ఉపాధ్యాయులు, వార్డెన్లు స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పాఠశాలలో, వసతిగృహాల్లో 1000 లీటర్లు సామర్థ్యం కలిగిన సింథటిక్ ట్యాంకులు ఉదయానికి అందేలా చూసి, మంచినీటిని నిల్వలు పెట్టుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మండలంలో కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేసి, 24 గంటలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పశువులు, మూగ జీవాలు సురక్షిత ప్రాంతాలకు తరలించి, దాణా, మంచినీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. వాహనాలు, 108, 104, అగ్నిమాపకదళ వాహనాలు, లైఫ్ జాకెట్లు, గజఈతగాళ్లు, వరద విపత్తునివారణ ఆధునిక యంత్రాలు, పరికరాలు సిద్ధం చేసుకోవాలన్నారు. అధికారులు సూచనలను, సలహాలను పాటించాలని, పుకార్లు, వదంతులు నమ్మవద్దని ప్రజలకు జిల్లా కలెక్టరు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో జెడ్పీ సిఇవో పి.జగదాంబ, ఆర్డీవో యం.వి. రమణ, ఐటిడిఏ పీవో కె.రాములు నాయక్, జిల్లా పంచాయతీ అధికారి జి.వి.కె.మల్లిఖార్జునరావు, జిల్లా వైద్యఆరోగ్యశాఖఅధికారి డా.యుశోభ, డిసిహెచ్ డా.సి.హెచ్. బేబి కమల, విద్యుత్తు శాఖ యస్ఇ యం.అంబేద్కర్, వ్యవసాయ శాఖ జెడి యస్.కె.హబీభ్ భాషా, జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకట లక్ష్మమ్మ, మత్స్యశాఖ డిడి ఆర్.వి. యస్.వి. ప్రసాదు,ఐసిడిఎస్ పిడి పి.శారద, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి యన్. జితేంద్రబాబు, డీఆర్డీఏ పిడి టి.వి.విజయలక్ష్మి, సంబంధిత జిల్లా, డివిజన్, మండల అధికారులు పాల్గొన్నారు.



## ప్రధాని బందోబస్తు, భద్రత ఏర్పాట్ల పర్యవేక్షణ

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా,



విజయనగరం బ్యూరో చీఫ్ జూలై 31 నంది పత్రిక ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆగష్టు 1న భోగాపురంలో నూతనంగా నిర్మించిన అల్లూరి సీతారామరాజు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టును జాతికి అంకితం చేసేందుకు వస్తున్న నేపథ్యంలో బందోబస్తు, భద్రత ఏర్పాట్లను రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, జూలై 31న పర్యవేక్షించారు. రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఎయిర్ పోర్ట్ ఆవరణంలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్, టెర్మినల్ బిల్డింగ్, ప్రధాని సభ నిర్వహించే ప్రాంతం, థింసా నృత్యం నిర్వహించే ప్రాంతాలను సందర్శించి, భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రధాని పర్యటనకు దాదాపు 3 వేల సీసీ కెమెరాలను వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసి, వాటిని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ లోని ఎల్.ఈ.డి.స్క్రీన్స్ కు అనుసంధానం చేసినట్లుగా ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ డీజీపీకి తెలిపారు. సీసీ కెమెరాల ఆధారంగా క్రౌడ్ మేనేజ్మెంట్, ట్రాఫిక్ మేనేజ్మెంట్, పార్కింగ్ ప్రాంతాలను, ప్రధాని సభ జరిగే ప్రాంతాలను ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షించనున్నట్లుగా అధికారులు డీజీపీకి వివరించారు.అనంతరం, టెర్మినల్ బిల్డింగ్, లోపలి ప్రాంతాలను సందర్శించి, ప్రధాని సభ జరిగే ప్రాంతాలు, థింసా నృత్యం జరిగే ప్రాంతాలకు వెళ్ళే మార్గాలను పరిశీలించారు. జిల్లా పోలీసుశాఖ చేపట్టిన భద్రత ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా వివరించారు. బందోబస్తు, భద్రత, ట్రాఫిక్ విధులను పర్యవేక్షించే సీనియర్ పోలీసు అధికారులు తమ క్రింద పని చేసే అధికారులు, సిబ్బందితో సమన్వయంతో పని చేయాలని అధికారులను రాష్ట్ర డీజీపీ ఆదేశించారు.ప్రజలను క్షుణ్ణంగా తనిఖీలు చేసిన తరువాతనే మీటింగ్ స్థలంలోనికి అనుమతించాలన్నారు. సభ ముగిసిన తరువాత ప్రజలు సురక్షితంగా తిరిగి తమ ఇండ్లకు చేరుకునేలా పోలీసు అధికారులు, సిబ్బంది ట్రాఫిక్ రెగ్యులేషన్ చేపట్టాలన్నారు. జాతీయ రహదారి మీదుగా ఎయిర్పోర్ట్ వైపు వాహనాలు వెళ్ళే మార్గంలో వాహనదారులకు సులువుగా అర్థమయ్యే విధంగా పెద్ద సైజులో సైనేజ్లను ఏర్పాటు చేసి, వాహనాలను నిర్దేశించిన పార్కింగ్ స్థలాలకు చేర్చాలని అధికారులకు రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ సూచించారు. రాష్ట్ర డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా వెంట శాంతిభద్రతల అదనపు డీజీ ఎన్.మధుసూదన రెడ్డి, గ్రేహౌండ్స్ మరియు ఆక్టోపస్ ఐజి కి.శ్రీకాంత్, ఈగల్ ఐజి ఆకె రవికృష్ణ, విశాఖపట్నం రేంజ్ ఐజి గోపినాథ్ జట్టీ, జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ మరియు ఇతర పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది ఉన్నారు.

## భూమి కలిగిన ప్రతి రైతుకు పొరపాట్లు లేని పట్టాదారు పాస్ పుస్తకంలో అందజేయాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ




నరసాపురం బ్యూరో చీఫ్ జూలై 31 నంది పత్రికనరసాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఉన్న 8 మండలాల్లో మూడు, నాలుగు, ఐదు, రీ సర్వే పనుల పురోగతిపై జిల్లా జాయింట్ కలెక్టర్ సంబంధిత రెవెన్యూ అధికారులతో శుక్రవారం సీతారాంపురం స్వర్ణాంధ్ర కళాశాలలో సమీక్షించారు. ఈ సందర్భంగా నరసాపురం, మొగల్తూరు, పాలకొల్లు, యలమంచిలి, పోడూరు,ఆచంట, పెనుగొండ, పెనుమంట్ర మండలాల లోనీ రీ సర్వే పనుల పురోగతి పై మండల సర్వేలు, డిప్యూటీ తాహసిల్దారులు, వీఆర్వోలు, విలేజ్ సర్వేలతో సమీక్షించారు.2027 జనవరి నెల 31లోగా పొరపాట్లు లేని పట్టాదారు పాస్ పుస్తకాలు జిల్లాలోని భూమి కలిగిన ప్రతి రైతుకి అందజేయాలని ఆదేశించారు. రీ సర్వేలో రైతులందరికీ 9(2) నోటీసులు సకాలంలో అందజేయాలని ఆదేశించారు. సంబంధిత రైతులతో పరిచర్యలు పెంచుకోవాలన్నారు. డిసెంబర్ లోగా ఐదో విడత ఫేస్ పూర్తి చేయాలని సూచించారు. రీ సర్వేపై ప్రత్యేక దృష్టి సారించాలని రైతులందరితో మమేకమైతేనే పూర్తి న్యాయం చేయగలమని . ఆయా గ్రామాల రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సర్వే అధికారి కె. జాషువా రెవెన్యూ డివిజనల్ అధికారి, దాసిరాజు, , డిప్యూటీ తహసీల్దార్లు, సర్వే అధికారులు, వీఆర్వోలు, గ్రామ సర్వేలు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్‌ను సాగనివ్వని ... లాఠీఛార్జ్, పెల్లెట్ గన్స్ !

పార్లమెంట్ సజావుగా సాగడం లేదు. వారం దాటినా కార్యక్రమాలు చేపట్టలేక పోయారు. కేవలం పేపర్ లీక్ బిల్లు మాత్రం ఆమోదం పొందింది. ఇక అనేకానేక సమస్యలు ఉన్నా వాటిపై చర్చ సాగుతుందన్న నమ్మకం లేదు. ఎందుకంటే గతంలోనూ ఇలాగే సాగింది. గత పార్లమెంట్ రికార్డును పరిశీలిస్తే ఇదే కనిపిస్తుంది. విపక్షాలు కేవలం ఆందోళనలతో పార్లమెంట్‌ను స్తంభింప చేస్తున్నారు. పార్లమెంట్‌లో లాఠీఛార్జ్÷-పై చర్చకు పట్టుబట్టడం ద్వారా తమ మొండి వైఖరిని కనబరుస్తున్నారు. పార్లమెంట్ బయటా ప్లకార్డులతో ప్రదర్శనలు చేస్తున్నారు. విద్యార్థులపై లాఠీఛార్జ్, పెల్లెట్ గన్స్ వాడడంపై నిలదీస్తున్నారు. అమిత్ షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తుండడంతో సభ సాగడం లేదు. ఇలా ఉభయసభలు రోజూ వాయిదా పడుతూనే ఉన్నాయి. జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల ఆందోళనలపై పోలీసులు జరిపిన లాఠీఛార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే బలప్రయోగానికి దిగడంపై ప్రతిపక్ష పార్టీలు హక్కుల సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. అయితే జంతర్ మంతర్ ఘటనలో పలుఉవరు పోలీసులు కూడా తీవ్రంగా గాయపడ్డారు. కొందరి తలలు పగిలాయి. ఎందరో రక్తమోడారు. దీనిపై ఎవ్వరూ మాట్లాడడం లేదని ఆయా కుటుంబాలు వాపోతున్నాయి. ఇదంతా ఒక ఎత్తయితే పోలీసులు రెండురకాల ఒత్తిళ్లను ఎదుర్కొంటుంటారు. ఆందోళనలను అణచివేయడంతో పాటు, తమతను తాము కాపాడుకుంటూ, పై అధికారులను కాపాడాలి. ఈ సందర్భంగా వారు విధిలేని సమయంలో లాఠీఛార్జ్‌కు పాల్పడాల్సి వస్తుంది. ఇకపోతే అనేక సందర్భాల్లో అతిగా కూడా వ్యవహరించిన సంఘటనలు ఉన్నాయి. భారతీయ నాగరిక్ సురక్ష సంహిత ప్రకారం ఎలాంటి గుంపునైనా చెదరగొట్టడానికి నోటీసులు ఇచ్చిన తర్వాతే బలప్రయోగం చేయాలి. మానవ హక్కుల కమిషన్ నిబంధనల ప్రకారం కౌన్సెలింగ్, హెచ్చరికల తర్వాతే అత్యల్ప బలాన్ని ఉపయోగించాలి. రాజ్యాంగం పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కులను క్షేత్రస్థాయిలో పోలీసులు పూర్తిగా కాలరాస్తున్నారు. అరెస్టు సమయంలో పాటించాల్సిన చట్టబద్ధమైన పక్రియలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయి. అరెస్టు నిబంధనలు ఎల్లప్పుడూ పాటిస్తున్నామని కేవలం 41 శాతం మంది పోలీసులు మాత్రమే అంగీకరిస్తున్నారు. అరెస్టు చేసిన వ్యక్తులకు కారణాలు చెప్పడం, వైద్య పరీక్షలు నిర్వహించడం వంటివి సరిగ్గా జరగడం లేదు. నిందితులు తమ న్యాయవాదిని సంప్రదించే హక్కును శాశ్వతంగా రద్దు చేయాలని 20 శాతం మంది పోలీసులు వాదిస్తున్నారు. లాఠీఛార్జీలు, హింసాత్మక సంఘటనల్లో గాయపడిన పౌరుల లెక్కల విషయంలో అధికారిక గణాంకాలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయి. మానవ హక్కుల ఉల్లంఘనలు, కస్టడీ మరణాల వివరాల సేకరణలో మన డేటా వ్యవస్థ విఫల మవుతోంది. పోలీస్ వ్యవస్థలో సమూల సంస్కరణలు తేకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. పౌరుల హక్కుల రక్షణతో పాటు చట్ట పాలన సక్రమంగా సాగేలా చూడటమే ప్రజాస్వా మ్యానికి శ్రీరామరక్ష. ఒత్తిళ్లకు తలొగ్గి అక్రమ మార్గాలను ఎంచుకోవడం పోలీసు వ్యవస్థకే తీవ్ర నష్టం కలిగిస్తుంది. పోలీసులు చట్టానికి లోబడి పనిచేసేలా ఉన్నతాధికారులు, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. శిక్షణ సమయంలో మానవ హక్కుల పట్ల అవగాహన పెంచడం ద్వారానే పౌర హక్కుల పరిరక్షణ సాధ్యమవుతుంది. కానీ స్టేటస్ ఆఫ్ పోలీసింగ్ ఇన్ ఇండియా 2025 సర్వేలో వెల్లడైన నిజాలు అందరినీ దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయి. 17 రాష్ట్రాల్లోని 8,276 మంది పోలీసుల అభిప్రాయాలను సేకరించగా విస్తుపోయే విషయాలు బయటపడ్డాయి. పోలీసు శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో ఎక్కువ మంది తమ చర్యలపై ఎలాంటి విచారణ ఉండకూడదని భావిస్తున్నారు. ఈ సర్వేలో వెల్లడైన గణాంకాలు దేశంలో పోలీసుల అధికార దుర్వినియోగానికి అద్దం పడుతున్నాయి. సర్వేలో పాల్గొన్న వారిలో 70 శాతానికి పైగా పోలీసులు బాధ్యతల నిర్వహణలో బలప్రయోగం చేసినా తమపై ఎలాంటి శిక్ష పడకూడదని స్పష్టం చేస్తున్నారు. కోర్టు విచారణ లేకుండానే అనుమానితులను అరెస్టు చేసి డిటైన్ చేసే అధికారం పోలీసులకు ఉండాలని 69 శాతం మంది కోరుకుంటున్నారు. ప్రజల్లో భయం పుట్టించడానికి కఠిన పద్ధతులు ఉపయోగించడం అత్యంత అవసరమని 55 శాతం మంది పోలీసులు అభిప్రాయపడ్డారు. నిరసనకారులపై లాఠీఛార్జీలు, టియర్ గ్యాస్ ప్రయోగాలు చూస్తున్నప్పుడు ప్రతీ ఒక్కరి మనసులో మెదిలే ప్రశ్న ఇది. నేరస్థుల పట్ల కఠినంగా వ్యవహరించడానికి సమాజం నుంచి వస్తున్న ఒత్తిడే కారణమని పోలీసులు చెబుతున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ పేరుతో అమాయకులు సైతం పోలీసుల ఆగడాలకు బలవుతున్నారు. నిందితులపై తీవ్రంగా విరుచుకుపడటానికి ప్రజల ఒత్తిడే ప్రధాన కారణమని మూడింట రెండు వంతుల మంది పోలీసులు చెబుతున్నారు. . నేరాల నియంత్రణకు అసాంఘిక శక్తుల ముందస్తు అరెస్టులు చాలా ఉపయోగపడతాయని 48 శాతం మంది స్పష్టం చేశారు. నిర్బంధాల కోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేయాలని 43 శాతం మంది కోరుతున్నారు. 2024 రైతు ఆందోళనలు, మణిపూర్ నిరసనల్లో పదుల సంఖ్యలో విద్యార్థులు గాయపడినా ఎన్సిఆర్బి రికార్డుల్లో కేవలం ఇద్దరేనని చూపించారు. ఈ క్రమంలో ఆందోళనల సమయంలో పోలీసుల తీరును విమర్శించే వారు, వాటిని ఎలా కంట్రోల్ చేయాలో చెప్పాల్సి ఉంది. పోలీసులకు సరైన దిశానిర్దేశం చేయాలి.

## అమెరికా మార్కెట్ చరిత్రలో మైక్రోసాఫ్ట్ రికార్డు 450 బిలియన్ డాలర్లు పెరిగిన మార్కెట్ విలువ

అమెరికా మార్కెట్ చరిత్రలోనే మునుపెన్నడూ లేని ఒక అద్భుతమైన రికార్డు నమోదైంది. టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఏకంగా ఒక్క రోజులోనే తన మార్కెట్ విలువకు దాదాపు 450 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.39 లక్షల కోట్లు పెంచుకుని సరికొత్త చరిత్ర సృష్టించింది. వాల్ స్ట్రీట్ ట్రేడింగ్ చరిత్రలో ఏ ఒక్క నమోదిత కంపెనీ కూడా ఒక్క రోజు ఈ స్థాయిలో మార్కెట్ విలువను పెంచుకోలేదు. ఈ సంచలన ర్యాలీతో మైక్రోసాఫ్ట్.. ప్రముఖ ఏఐ చిప్‌మేకర్ 'ఎన్విడియా' ను వెనక్కి నెట్టి ప్రపంచంలోనే అత్యంత విలువైన పబ్లిక్ లిస్టెడ్ కంపెనీగా మళ్లీ తన స్థానాన్ని కైవసం చేసుకుంది. త్రైమాసిక ఆర్థిక ఫలితాల వెల్లడి తర్వాత మైక్రోసాఫ్ట్ షేర్లు ఒక్కసారిగా 9 శాతం పెరిగాయి. ఫలితంగా ఒక్క రోజులోనే పొందిన ఈ అదనపు మార్కెట్ విలువ, దక్షిణాఫ్రికా, వియత్నాం, టర్కీ వంటి దేశాల మొత్తం స్టాక్ మార్కెట్ విలువల కంటే చాలా పెద్దది కావడం విశేషం. ఈ చరిత్రాత్మక ర్యాలీ వెనుక ఉన్న ప్రధాన కారణం మైక్రోసాఫ్ట్‌కు చెందిన 'అజూర్' క్లౌడ్ బిజినెస్. విశ్లేషకులు ఊహించిన దానికంటే అజూర్ క్లౌడ్ ఆదాయం మెరుగైన వృద్ధిని కనబరిచింది. గత కొద్ది కాలంగా మైక్రోసాఫ్ట్ ఏఐ మౌలిక వసతులు, డేటా సెంటర్లు, చిప్‌లపై బిలియన్ల కొద్దీ డాలర్లను గుమ్మరిస్తోంది. ఈ భారీ పెట్టుబడులు నిజంగానే లాభాలను తెచ్చిపెడతాయా అనే సందేహాలకు ఈ ఆర్థిక ఫలితాలు స్పష్టమైన సానుకూల సమాధానాన్ని ఇచ్చాయి. రాబోయే త్రైమాసికంలో కూడా ఏఐ-ఆధారిత క్లౌడ్ సేవల డిమాండ్ బలంగా ఉంటుందని కంపెనీ వేసిన అంచనాలు నిజమయ్యాయి. గత కొన్ని నెలలుగా.. టెక్ కంపెనీలు ఏఐ కోసం చేస్తున్న ఖర్చులను తగ్గించుకుంటాయేమోనని ఇన్వెస్టర్లలో ఆందోళన నెలకొంది. అయితే మైక్రోసాఫ్ట్ సాధించిన ఈ విజయం ఆ అనుమానాలను పటాపంచలు చేసింది. కార్పొరేట్ ప్రపంచం ఏఐ సేవలకు భారీగా ఆర్డర్లు ఇస్తోందని, ఆ డిమాండ్‌ను అందుకోగల క్లౌడ్ సంస్థలకు ఇది బంగారు అవకాశమని నిరూపితమైంది. మైక్రోసాఫ్ట్ సాధించిన ఈ రికార్డు వృద్ధి.. ఎన్విడియా, అమెజాన్, ఆల్ఫాబెట్ (గూగుల్) వంటి ఇతర ఏఐ ఆధారిత దిగ్గజాలపై కూడా మార్కెట్ విశ్వాసాన్ని రెట్టింపు చేసింది.

## ప్రధాని మోడీ వీడియో మార్ఫింగ్

భారత ప్రభుత్వం, ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజం 'మెటా' మధ్య కొనసాగుతున్న వివాదం మరింత ముదిరింది. కేంద్ర మంత్రిత్వ శాఖ గురువారం మెటాకు మరోసారి నోటీసులు జారీ చేయగా, తాజాగా హైదరాబాద్ పోలీసులు కూడా రంగంలోకి దిగారు. మెటా ఇండియా హెడ్ అరుణ్ శ్రీనివాస్‌తో పాటు పలువురు సోషల్ మీడియా యూజర్లపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోడీకి సంబంధించిన ఓ వీడియోను ఎఐ సాంకేతికతతో మార్ఫింగ్ చేసి, సోషల్ మీడియాలో వ్యాప్తి చేసినట్లు ఆరోపణలు రావడంతో ఈ చర్యలు తీసుకున్నారు.సీజేపీ నిరసన సమయంలో ప్రధాని మోడీ షేర్ చేసిన వీడియోను కొందరు ఎఐ సహాయంతో ఎడిట్ చేసి, తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ప్రచారం చేశారని పోలీసులు తెలిపారు. మెటా యాజమాన్యంలోని ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో ఈ మార్ఫింగ్ వీడియోలు వైరల్ అయినట్లు విచారణలో తేలింది. ఈ విజువల్స్ ప్రజలను తీవ్రంగా తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని, నూతన భారతీయ న్యాయ సంహిత , ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయని దర్యాప్తు సంస్థలు వెల్లడించాయి. ఈ డీప్‌ఫేక్ వీడియోలను ఎవరు సృష్టించారు? సోషల్ మీడియాలో ఇవి అంత విస్తృతంగా ఎలా వ్యాపించాయి? ఎ÷-లాట్‌ఫామ్స్ వద్ద ఉన్న భద్రతా చర్యలు వీటిని అడ్డుకోవడంలో సరిపోలేదా?

## విదేశీ విద్యార్థులపై ఫీజుల పిడుగు

అంతర్జాతీయ విద్యార్థుల నుంచి ట్రంప్ సర్కారు లక్ష డాలర్ల ఫీజు వసూల్ చేసే ప్రణాళిక వేసింది. అమెరికా వర్సిటీల్లో విద్యాభ్యాస్యం పూర్తి చేసిన తర్వాత అక్కడే పని చేయాలను కుంటున్న స్టూడెంట్స్ నుంచి లక్ష డాలర్లు వసూల్ చేసే ఆలోచనలో ట్రంప్ సర్కారు ఉన్నట్లు తెలుస్తోంది. వాల్ స్ట్రీట్ జర్నల్ దీనిపై కథనాన్ని రాసింది. హెచ్1-బీ వీసాదారుల నుంచి లక్ష డాలర్ల ఫీజు వసూల్ చేయాలన్న ప్రతిపాదనను అమెరికా కోర్టు కొట్టివేయడంతో.. ట్రంప్ సర్కారు కొత్త మార్గాన్ని అన్వేషిస్తున్నది. విద్యార్థులకు ఇచ్చే ఎఫ్-1 వీసాలకు ఎక్స్‌టెన్షన్‌గా భావించే ఆప్టికల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ వీసాలపై అధిక ఫీజును వసూల్ చేయాలని ఆ దేశ హోంశాఖ భావిస్తున్నట్లు ద వాల్ స్ట్రీట్ జర్నల్ తన కథనంలో వెల్లడించింది. ఓపీటీ ప్రోగ్రామ్ ప్రకారం విదేశీ విద్యార్థులు తాము విద్యను పూర్తి చేసుకున్న ప్రాంతంలో సుమారు మూడేళ్ల వరకు పనిచేసే అవకాశం .

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com